అనుదినం... జనస్వరం

నవతెలంగాణ


సోమవారం 29-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 148 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు వెల : 6.50



ప్రజాస్వామ్య దేవాలయం

పార్లమెంట్ కొత్త భవనాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ



దేశ నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధాని మోడీ ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రధాని ఆవిష్కరించారు. లోక్‌సభలోకి ప్రవేశించగానే ఎంపీలు, పలు రాష్ట్రాల సీఎంలు, ఇతర ప్రజాప్రతినిధులు స్టాండింగ్ ఒవేషన్ ఇస్తూ.. చప్పట్ల మధ్య మోడీకి ఆహ్వానం పలికారు. తమిళనాడు ఆధీనమ్‌ల మఠాధిపతులు పాల్గొన్నారు. సెంగోల్‌ను లోక్‌సభ స్పీకర్ ఆసనం సమీపంలో ప్రతిష్ఠించడానికి ముందు, ఆ రాజదండాన్ని చేతిలో ధరించి, ఆధీనమ్‌ల ఆశీర్వాదాలను మోడీ స్వీకరించారు. వారు ఆయనపై అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. ఆ రాజదండానికి మోడీ సాష్టాంగ నమస్కారం చేశారు. కొత్త పార్లమెంట్‌ను ప్రధాని మోడీ జాతికి అంకితం చేశారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం సర్వమత ప్రార్థనలు జరిగాయి.



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం తొలి ప్రసంగం చేశారు. ప్రతి దేశ అభివృద్ధి ప్రస్థానంలోనూ కొన్ని సమయాలు వస్తూ ఉంటాయని, అవి అమరత్వం పొంది శాశ్వతంగా నిలిచిపోతాయని, అటువంటి రోజే మే 28 అని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఈ సువర్ణ ఘడియల సందర్భంగా భారతీయులందరినీ అభినందిస్తున్నానని తెలిపారు. ఈ అమృత మహోత్సవంలో భారతీయులు తమ ప్రజాస్వామ్యానికి ఈ నూతన పార్లమెంట్ భవనాన్ని బహూకరించుకున్నారని అన్నారు.

ఈ నూతన పార్లమెంట్ కేవలం ఓ భవనం కాదన్నారు. ఇది కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిబింబమని తెలిపారు. పాత, కొత్తల మేళవింపుతో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. నవ భారతం కొత్త పంథాలో దూసుకెళుతుందన్నారు. దేశం అభివృద్ధి చెందడమంటే, ప్రపంచ అభివృద్ధికి దోహదపడటమని తెలిపారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రజాస్వామ్య దేవాలయమని పేర్కొన్నారు. ప్రపంచమంతా దేశంవైపు ఆసక్తిగా చూస్తోందన్నారు. కొత్త పార్లమెంట్ భవనం దేశ గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. ప్రపంచానికి దేశం దృఢ సంకల్పంతో సందేశాన్ని ఇస్తోందన్నారు.

ఎంపీల సంఖ్య పెరుగుదలకనుగుణంగా పార్లమెంట్

రానున్న కాలంలో ఎంపీల సంఖ్య పెరుగుతుందని ప్రధాని మోడీ చెప్పారు. పాత పార్లమెంట్ భవనంలో అనేక ఇబ్బందులు ఉండేవని, సభ్యులు కూర్చోవడానికే కాకుండా, సాంకేతిక సమస్యలు కూడా ఉండేవని చెప్పారు. రాబోయే కాలంలో ఎంపీల సంఖ్య పెరుగుతుందని, అందుకు తగినట్టుగానే నూతన పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని చెప్పారు. కొత్త భవనంలో ఆధునిక వసతులు ఉన్నాయని చెప్పారు. నూతన పార్లమెంట్ భవనం సాధికారత, రగిలే స్వప్నాలకు కేంద్రంగా నిలవాలని, జ్వలించే స్వప్నాలు సాకారమయ్యేలా చేసే చోటుగా విలసిల్లాలని మోడీ ఆకాంక్షించారు.

నవ భారతం బానిసత్వపు మనస్తత్వాన్ని విడిచిపెట్టింది

స్వాతంత్య్రం సిద్ధించిన అమృతకాలం అనంతమైన కలలను, అసంఖ్యాకమైన ...5లో

రూ.75 నాణాన్ని ఆవిష్కరించిన మోడీ

కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా రూ.75 నాణెంతో పాటు స్టాంపును ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్ విడుదల చేశారు. ఈ నాణానికి ఒకవైపు అశోక స్తంభంలోని సింహ తలాటం, దానికి దిగువన 'సత్యమేవ జయతే' అక్షరాలు ఉంటాయి. ఎడమ వైపున దేవనాగరి లిపిలో 'భారత్' అని, కుడివైపున 'ఇండియా' అని ఆంగ్లంలో రాసి ఉంటుంది. అలాగే దిగువన నాణెం విలువ అయిన 75 ముద్రించి ఉంటుంది. నాణానికి మరోవైపు పార్లమెంట్ భవన సముదాయం ముద్రించి ఉంటుంది. దీనికి పైన.. సంసద్ సంకుల్ అని దేవనాగరి లిపిలో.. దిగువన పార్లమెంటు కాంప్లెక్స్.. అని ఆంగ్లంలో రాసి ఉంటుంది.

భారత నిబద్ధతకు సజీవ ఉదాహరణ : రాష్ట్రపతి



కొత్త పార్లమెంటు భవనం తన ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుకోవడంలో భారత నిబద్ధతకు సజీవ ఉదాహరణ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రధాని మోడీ చేత కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడాన్ని ఆమె స్వాగతించారు. ఈ మేరకు రాష్ట్రపతి పంపిన రాతపూర్వక సందేశాన్ని పార్లమెంటు ...2లో

వెళ్లకపోవడమే మంచిదైంది

- అక్కడి పరిస్థితులు బాధ కలిగించాయి : శరద్‌పవార్



పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవ పరిస్థితులపై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. "ఉదయం కార్యక్రమాన్ని చూశాను. అక్కడికి (ప్రారంభోత్సవ కార్యక్రమానికి) వెళ్లకపోవడమే మంచిదైంది. అక్కడ జరిగిందంతా చూసిన తర్వాత నాకు బాధ కలిగింది. మనం దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళ్తున్నామా? ఈ కార్యక్రమం పరిమిత వ్యక్తుల కోసమేనా?" అని శరద్ పవార్ ప్రశ్నించారు.



నాడు



నేడు

దమనకాండ

రెజ్లర్లపై ఖాకీ జులుం

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ పై చర్య తీసుకోవాలని 36 రోజుల నుంచి పలురూపాల్లో ఆందోళన చేస్తున్నా...ప్రధాని మోడీ మాత్రం ఇంతవరకూ నోరు మెదపలేదు. ఆ ఆడబిడ్డలకు భరోసా ఇవ్వలేదు. పైగా పార్లమెంట్ ప్రారంభోత్సవంలో నిందితుడు బ్రిజ్ భూషణ్ ప్రత్యక్షమవ్వగా..పార్లమెంట్ వెలుపల బాధిత రెజ్లర్లపై మోడీప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఓవైపు ప్రజాస్వామ్యం అంటూ ప్రధాని ప్రవచిస్తుండగానే.. మరో వైపు ఆడబిడ్డల శాంతియుత నిరసనలపై బీజేపీ సర్కార్ అప్రజాస్వామికంగా అణచివేతకు పాల్పడింది.ఈ బరితెగింపుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

- జాతీయ జెండాలను లాగిపడేసి అవమానపర్చిన పోలీసులు
- ఘర్షణ...తోపులాట ..శిబిరం తొలగింపు
- సరిహద్దు వద్ద తికాయత్ సహా పలువురు రైతుల అరెస్ట్
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు : వినేశ్ పోగట్
- పతకాలు తేవడమే నేరమా? : సాక్షి మాలిక్
- ఏం నేరం చేశాం? : బజరంగ్ పునియా



న్యూఢిల్లీ : మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జంతర్‌మంతర్ నుంచి నూతన పార్లమెంట్ భవనం వద్దకు ప్రదర్శనగా వెళుతున్న వేలాది మంది మహిళలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. వారిని ఈడ్చుకుంటూ లాక్కెళ్లి బస్సుల్లో ఎత్తి పడేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. రెజ్లర్ల శిబిరాన్ని నామరూపాలు లేకుండా తొలగించారు. పోలీసుల దౌర్జన్యకాండపై రెజ్లర్లు మండిపడ్డారు. న్యాయం కోసం పోరాడుతున్న తమకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు.ఈ దమనకాండను పలువురు నేతలు ప్రజాస్వామ్యవాదులు ఖండించారు.

వేలాదిమంది మహిళలు మద్దతుగా తరలిరాగా న్యాయం కోసం డిమాండ్ చేస్తూ రెజ్లర్లు ముందుకు సాగారు.

పార్లమెంట్ భవనం వైపు సాగుతున్న నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ, తోపులాట జరిగాయి. ఒక దశలో రెజ్లర్లు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, భద్రతా వలయాన్ని ఛేదించుకొని ముందుకు వెళుతున్న ఒలింపిక్ పతక విజేతలు బజరంగ్ పునియా, సాక్షి మాలిక్, ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత వినేష్ పోగట్, ...5లో

తెరపైకి సర్కారు వైఖరి : ఏచూరి



రెజ్లర్లపై పోలీసు చర్యను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తప్పుబట్టారు. రెజ్లర్లను పోలీసులు తరలిస్తున్న ఒక వీడియోను తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఆయన పోస్టు చేశారు. ఒకవైపు మోడీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుండగా.. కొన్ని మీటర్ల దూరంలో అతని(మోడీ) ప్రభుత్వ నిజమైన, వికారమైన వైఖరి తెరపైకి ...5లో

ప్రజల గొంతు నొక్కేస్తున్న 'అహంకార రాజు': రాహుల్



ఢిల్లీలోని జంతర్‌మం తర్ వద్ద నిరసన చేస్తున్న భారత రెజ్లర్లపై పోలీసు చర్య గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిం చారు. రెజ్లర్లపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోను రాహుల్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. " పట్టాభిషేకం ముగిసింది. 'అహంకార రాజు' వీధుల్లో ప్రజల గొంతును నలిపివేస్తున్నాడు" అని రాహుల్ హిందీలో ...5లో

చల్లారని మణిపూర్

తాజా అల్లర్లలో మరో నలుగురి మృతి

- 40 మంది ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్ : సీఎం



ఇంఫాల్ : బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో హింసాకాండ నేటికీ కొనసాగుతోంది. ఆదివారం వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘర్షణల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం ఉదయం సుగ్ను ప్రాంతంలో స్థానికులపై గుర్తు తెలియని సాయుధ దుండగులు కాల్పులు జరపడంతో ముగ్గురు మరణించారు. ఫాయెంగ్ ప్రాంతంలో మరొకరు మృతి చెందారు. అనేక ప్రాంతాల్లో సాయుధ దుండగులకు, భద్రతా సిబ్బందికి మధ్య కాల్పులు జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఇంఫాల్ చేరుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ...2లో

తెలంగాణలో బీజేపీ దుకాణం బంద్

కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువు : మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-లింగంపేట్

తెలంగాణలో త్వరలో బీజేపీ దుకాణం బంద్ అయితదని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 40-50 స్థానాల్లో అభ్యర్థులు కరువయ్యారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 వేల పింఛన్ బంద్ అయితదన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి హరీశ్‌రావు హాజరయ్యారు. మండల కేంద్రంలోని శెట్పల్లి చౌరస్తా నుంచి వందలాది మంది బైక్ ర్యాలీతో మంత్రికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా ఆగిపోతాయని అన్నారు. హస్తం అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని, పగటిపూట మూడు గంటలు.. రాత్రి నాలుగు గంటలు కరెంటు వస్తుందని, రాష్ట్రంలో మళ్లీ పైరవీకారులు, అవినీతి అధికారులు వస్తారని అన్నారు. మళ్లీ రైతులు ఎరువు బస్తాలకు క్యూలైన్లు కట్టే రోజులు వస్తాయని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. డబుల్ ఇంజన్ అని చెప్పుకునే బీజేపీ.. పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని పూణే, నాగపూర్, సోలాపూర్ ప్రజలకు వారానికోసారి తాగునీరు అందిస్తోందని ఆరోపించారు. మహారాష్ట్రలో తెలంగాణ తరహా ...2లో

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోంది

పార్లమెంటు నూతన భవన ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవకపోవడం అవమానకరం

- ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నూతన పార్లమెంట్ భవన ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవకపోవడం అవమానకరమైన విషయమని, ఎందుకు పిలవలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ సమావేశానికి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడారు. పార్లమెంట్ భవన్ ప్రారంభంలో కూడా ప్రతిపక్షాలకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని, 19 పార్టీలు బాయ్ కాట్ చేసినా సరే అత్యంత దుర్మార్గంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భవనాన్ని ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం, దాన్ని వెనక నుంచి నడిపిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ఈ దేశాన్ని మత రాజ్యంగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నాయని, అందుకే రాజ్యాంగాన్ని కూడా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పాత రాచరిక వ్యవస్థను తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో వారి విధానాలు ఉన్నాయన్నారు. అందుకే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతతత్వ విధానాలను వెనక్కి కొట్టేందుకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కర్నాటకలో లాగా దేశం నుంచి కూడా బీజేపీని తరిమేసే సమయం ఆసన్నమైందని, మతోన్మాద రాజకీయాలు ఇక మీదట సాగవని స్పష్టంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన పోరాటాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూన్, జూలై నెలల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు ...5లో

కాటన్ మిల్లులు కనుమరుగు

మూసివేత బాటలో పరిశ్రమలు

- ఉమ్మడి జిల్లాలో 8 మిల్లులు అమ్మకానికి..
- రోడ్డున పడుతున్న వేలాది మంది కార్మికులు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కరువు
- కేంద్ర ప్రభుత్వ సాయం అందక ఇబ్బందుల్లో యాజమాన్యాలు
- జిల్లాలో కుంటుపడిన పారిశ్రామిక అభివృద్ధి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పాతాళానికి పడి పోతున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానమైన కాటన్ పరిశ్రమలు వరుసగా మూత పడుతున్నా.. ప్రభుత్వానికిగానీ, అధికారులకుగానీ చీమకుట్టినట్టు అయినా లేదు. వేలాది మంది కార్మికులు ఉపాధి ...5లో

పావలా వడ్డీ అవకాశం కల్పించాలి



రైతులతో అనుబంధంగా ఉండే కాటన్ మిల్లులను ప్రభుత్వం ఆదుకోవాలి. ముఖ్యంగా కార్పొరేట్ కంపెనీల మాదిరిగా యాజమాన్యాలకు సబ్సిడీలు అందజే యాలి. విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం ద్వారా కాటన్ మిల్లులను నిలబెట్టాలి. గ్రామపంచాయతీ టాక్స్‌తో పాటు ప్రభుత్వ పన్నులను నిలిపేయాలి.

- రవికుమార్

కాటన్ మిల్ యజమాని ఇంద్రకల్

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ప్రపంచ గమనం

అమెరికా దివాళాపై చర్చ .. వెల్లడైన ఆయుధాల ధరల గోల్మాల్!




అమెరికా అప్పు స్థాయిని పెంచటానికి చర్చలు జరుగుతున్న తరుణంలో దివాళా తీయటానికి చివరి తేదీగా అంచనావేసిన జూన్ 1కి బదులుగా జూన్ 5 కి మారిందని అధ్యక్ష భవనానికి, అమెరికా కాంగ్రెస్ కి రాసిన లేఖలో ఫైనాన్స్ సెక్రటరీ, జానెట్ యెల్లెన్ పేర్కొంది. ఈ చర్చలలో ప్రధానంగా సమాజిక సంక్షేమం కోసం వెచ్చిస్తున్న వ్యయంలో కోతలు విధించాలనే విషయం చోటుచేసుకుంటోంది. దివాళాకు చివరి తేదీ మారటంతో అధ్యక్షుడు జో బైడెన్ కు, ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీ లకు మధ్య ఒప్పందం చేసుకోవటానికి మరింత సమయం దొరికినట్లైంది.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకి వ్యతిరేకంగా, చైనాతో అమెరికా చేయనున్న యుద్ధం కోసం కావలసిన నిధుల సమీకరణకు కార్మిక వర్గాన్ని ఎలా పిండాలనే విషయం ఈ ఒప్పందంలో ప్రధాన భాగం కానుంది. రక్షణ వ్యయాన్ని మినహాయించి విచక్షణతో చేసే వ్యయాన్ని ఘనీభవింపజేయాలనే రిపబ్లికన్ల డిమాండ్ ను బైడెన్, డెమొక్రాట్లు ఇప్పటికే అంగీకరించారని మీడియాలో వస్తున్న వార్తలు సూచిస్తున్నాయి. బైడెన్ ప్రతిపాదించిన 1ట్రిల్లియన్ డాలర్ల రక్షణ బడ్జెట్ యథాతథంగా ఉంటుంది. ఇది అంతకు ముందటి సంవత్సరంకంటే 3శాతం ఎక్కువ. అయితే ఆరోగ్య నిధి, పేదలకు ఉచితంగా అందించే ఆహారం(ఫుడ్ స్టాంప్స్), సంక్షేమం, విద్య, గృహ వసతి, ఉద్యోగ శిక్షణ, ప్రజా రవాణా, పర్యావరణలపైన చేస్తున్న వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తారు.

మరోవైపు కార్పొరేట్ కంపెనీలపైన, సంపన్నులపైన పన్నులను పెంచటం జరగకూడదనే అభిప్రాయానికి వాళ్ళు వచ్చారు. ఫైనాన్స్ పెట్టుబడిదారులు, మిలిటరీ-ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ ప్రభుత్వ నిధుల వరదలో మునిగితేలుతుంటే "విత్త బాధ్యత(ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ)" పేరుతో ప్రజల సంక్షేమం కోసం చేసే వ్యయం అడుగంటుతోంది. గత ఆదివారం సిబిఎస్ టీవి "60 నిముషాలు" అనే కార్యక్రమంలో అమెరికా రక్షణ శాఖ, ఆర్థిక కార్యకలాపాల కేంద్రమైన వాల్ స్ట్రీట్ ఎలా నేరపూరితంగా అమెరికా సమాజాన్ని దోచుకుంటున్నాయో కళ్ళకు కట్టింది. రక్షణ శాఖలో ధరలు, కాంట్రాక్టులు నిర్ణయించే డిపార్ట్మెంటుకు మాజీ డైరెక్టర్ అయిన షాయ్ అస్సద్ తో ఈ 60 నిముషాల కార్యక్రమం జరిగింది. బుష్, ఒబామా, ట్రంప్ పాలనలలో పనిచేయటానికి ముందు నావల్ అకాడెమీ గ్రాడ్యుయేట్ అయిన అస్సద్ ప్రపంచంలోనే అతిపెద్ద మిలిటరీ కాంట్రాక్ట్ కంపెనీ రేథియాన్ లో 22సంవత్సరాలు పనిచేశాడు. అమెరికా రక్షణ శాఖ ప్రతిదానికీ చాలా ఎక్కువగా చెల్లిస్తుంటుందని ఆయన ఈ కార్యక్రమానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. ఉదాహరణకు హై ఓల్టేజ్ విద్యుత్ నియంత్రణకు వాడే ఆయిల్ స్విచ్చులను తీసుకుంటే రెండు స్విచ్చులను కేబుల్ తోసహా నాసా 328డాలర్లకు కొంటుంటే పెంటగాన్ కేబుల్ లేకుండా 10వేల డాలర్లను చెల్లిస్తుంది. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు సరఫరా చేస్తున్న ఆయుధాలలో ఒకటైన స్టింగర్ మిసైల్ ధర 1991లో 25వేల డాలర్లు ఉండేది. కేవలం రేథియాన్ సరఫరా చేస్తున్న ఈ మిసైల్ నేటి ధర 4లక్షల డాలర్లు.

అమెరికా రక్షణ శాఖ(పెంటగాన్)లో పనిచేస్తున్నకాలంలో అస్సద్ టీం చెల్లింపులకు సంబంధించిన నివేదికలను తయారు చేసేది. ఒకసారి ట్రాన్స్ డిగ్మ్ అనే కంపెనీకి అంతకుముందు 28మిలియన్ డాలర్ల కు అమ్మిన విడిభాగాలకు 119మిలియన్ డాలర్లు చెల్లించటం జరిగింది. ఇరాక్ యుద్ధ కాలంలో ఇదే ట్రాన్స్ డిగ్మ్ కంపెనీ అపాచే హెలికాప్టర్ వాల్వ్ ధరను 737డాలర్ల నుంచి 1830డాలర్లకు పెంచింది. ఇదే కంపెనీ అదే వాల్వ్ ను 2018 నుంచి దాదాపు 12వేల డాలర్లకు అమ్ముతోంది.రక్షణ శాఖకు సరఫరా చేసే కంపెనీలు ఇలా విచ్చలవిడిగా ధరలను పెంచటం 1993 తరువాత బాగా పెరిగింది. ఎందుకంటే 51 మిలిటరీ కంపెనీలను 5కంపెనీలుగా రూపొందేలా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. దానితో మిలిటరీ కంపెనీల గుత్తాధిపత్యం పెరిగింది. అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖకు రకరకాల ఆయుధాలను సరఫరాచేసే కంపెనీలైన లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, రేథియాన్, జనరల్ డైనమిక్స్, నార్త్రోప్ గ్రమ్మన్ లకు 100లాది బిలియన్ డాలర్లను అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ చెల్లిస్తోంది. ఈ కంపెనీలు తమ సిఇఓలకు, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్లకు 100ల మిలియన్ డాలర్లను జీత,భత్యాల రూపంలో చెల్లిస్తున్నాయి. అంతేకాదు ఇరాక్ యుద్ధకాలం నుంచి ఈ ఆయుధాలను ఉత్పత్తిచేసే కంపెనీలు తమ కోసం పైరవీ(దీన్నే అమెరికాలో లాబీయింగ్ అంటారు) చేయటానికి 700మందిని నియమించారు. అంటే శాసన సభ్యుల సంఖ్య కంటే పైరవీకార్ల సంఖ్యే ఎక్కువన్నమాట. ఈ పైరవీల కోసం మిలిటరీ కంపెనీలు 2.5బిలియన్ డాలర్లను వ్యయం చేస్తున్నాయని బ్రౌన్ యూనివర్శిటీ అధ్యయనంలో తేలింది.మరోవైపు ఏ శాసన సభ్యులైతే ఈ కంపెనీలకు అనేక బిలియన్ల విలువైన కాంట్రాక్టులను ఇస్తున్నారో వాళ్ళే ఈ కంపెనీల షేర్లను కొంటున్నారు. వీళ్ళు కొనే షేర్లు ఈ కాంట్రాక్టులవల్ల పెరుగుతాయని వీళ్ళకు ముందుగానే తెలుసు గనుకనే వీళ్ళు సదరు కంపెనీల షేర్లు కొని లాభపడుతున్నారు. గత మూడేళ్ళలో ఏఏ శాసన సభ్యుడు ఏఏ కంపెనీల షేర్లు ఎంతకు కొని ఎంతకు అమ్మారో క్యాపిటల్ ట్రేడ్స్.కామ్ సవివరంగా అధ్యయనం చేసింది. అసలు జవాబుదారీతనం లేనేలేని అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖలో ధరలను విపరీతంగా పెంచే అవినీతిపైన విచారణ జరుపుతామని రెండు ప్రధాన పార్టీలకు చెందిన కొందరు సెనేటర్లు ప్రకటించారు.ఈ విచారణ అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి, లాయిడ్ ఆస్టిన్ కు ఒక లేఖను రాయటం రూపంలో ఉంది. ఈ లేఖలో సీబీఎస్ 60 నిముషాల కార్యక్రమంలో వెల్లడైన విషయాలను ఏ శాఖలో అవినీతి జరుగుతుందో ఆ శాఖాధిపతినే విచారించి తమకు నివేదించమని సదరు సెనేటర్లు కోరటం కొసమెరుపు.



ఉపాధి సమస్యలు, లౌకిక భారత్ కోసం దేశవ్యాప్త జాతాలు

మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు

విలేకరుల సమావేశంలో డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి భట్టాచార్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి సమస్యల పరిష్కారానికి, లౌకిక భారత్ కోసం దేశవ్యాప్త జాతాలు నిర్వహించనున్నామని డీవైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య అన్నారు. మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) కేంద్ర కమిటి సమావేశాలు రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఈ సమావేశాలకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి కేంద్ర కమిటి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండోరోజైన ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డీవైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ని అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్లు ఏప్రిల్ 17 నుంచి నిరసనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. బ్రిజ్‌భూషణ్‌తోపాటు మరో ఎంపీ సందీప్‌సింగ్‌పై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరవధికంగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ రోజు బ్లాక్ డే అని అన్నారు.నూతన పార్లమెంట్ భవనాన్ని మూఢత్వాన్ని పెంపొందించేవిధంగా మోడీ ప్రారంభించారని విమర్శించారు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అయితే ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకొచ్చిందన్నారు.

కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రయివేటుపరం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందన్నారు. 2014లో అధికారంలోకి రాగానే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ కుండా యువతను మోసం చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న మోడీ ప్రభుతాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అందరికి ఉపాధి కల్పించాలని, లౌకిక భారతదేశం కోసం దేశవ్యాప్తంగా ఆగస్టులో జాతాలను చేపట్టి యువతను జాగతం చేస్తామన్నారు. డీవైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు రహీం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత యువతను పూర్తిగా విస్మరించిందని అన్నారు. దేశ రక్షణ వ్యవస్థ ప్రమాదంలో పడేవిధంగా అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువతని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ఢిల్లీ జంతర్ మంతర్‌లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై ప్రభుత్వం, పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తూ దాడులు చేసి, అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శివర్గ సభ్యులు జెక్ థామస్, సంజీవ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, కేంద్ర కమిటి సభ్యులు ఇర్ఫాన్‌గుల్, అనిల్, హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి జావెద్ పాల్గొన్నారు.

త్రిపురలో బీజేపీ ప్రభుత్వ దాడులకు వ్యతిరేకంగా నేడు, రేపు నిరసనలు

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి. సాగర్
- ఇందిరా పార్క్ వద్ద ధర్నా



నవతెలంగాణ - అడిక్ మెట్

త్రిపురలో బీజేపీ ప్రభుత్వ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి. సాగర్ పిలుపునిచ్చారు. త్రిపురలో రైతు సంఘం కార్యకర్తలు, సభ్యులు, ప్రజలపై బీజేపీ దుండగులు సాగిస్తున్న ఆటవిక హింసాకాండ పట్ల రైతు సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం హైదరాబాద్‌లోని దోమలగుడ నుంచి ఇందిరా పార్క్ వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. త్రిపురలో ఎన్నికల అనంతరం బీజేపీ సాగిస్తున్న ఆటవిక హింసాకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ హింసను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. బీజేపీ చేసిన దాడుల్లో ఇప్పటివరకు ఐదుగురు మరణించారని, 630 మంది గాయపడ్డారని తెలిపారు. 85 ఇండ్లు దగ్ధం కాగా 65 పాక్షికంగా దగ్ధమయ్యాయని, 96 దుకాణాలు దగ్ధమయ్యాయని చెప్పారు. ఇక 1,647 ఇండ్లను ధ్వంసం చేసి దోచుకున్నారని, 1,000 ఎకరాలకు పైగా ఉన్న 211 రబ్బరు తోటలు దగ్ధమయ్యాయని తెలిపారు. దాదాపు 500 ఎకరాల్లోని 286 కూరగాయల తోటలు ధ్వంసం, 60 చేపల చెరువులు విషపూరితమయ్యాయని, 15 మేకలు, 10 ఆవులు, 50 బాతులు, కోళ్ళు కాలి బూడిదయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్రిపురలో శాంతిని నెలకొల్పేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. అలాగే ఈ హింసకు బాధ్యులైన వారందరిని అరెస్టు చేసి, ప్రజల జీవితాలకు, వారి జీవనోపాధులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని త్రిపుర చీఫ్ సెక్రటరీని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ.. త్రిపురలో ఈ తరహా నిరంకుశవాదం, అప్రజాస్వామికవాదం, అమానవీయ ప్రవర్తనాశైలిని ఏ మాత్రమూ సహించలేమన్నారు. అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందడం, పైగా తన ఓటు బ్యాంక్ క్షీణించడం వంటి కారణాలు బీజేపీ నేతలను తీవ్ర నిరాశపరిచాయని, ఆ నిరాశా నిస్పృహలతోనే వారు ఈ ఆటవిక దాడులకు తెగబడ్డారని తెలిపారు. ఈ దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 29, 30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, బొంతల చంద్రా రెడ్డి, పి జంగారెడ్డి, బుర్రి శ్రీరాములు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, శెట్టి వెంకన్న, బస్సు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, కందాల ప్రమీల, కున్‌రెడ్డి నాగిరెడ్డి, మాటూరు బాలరాజు గౌడ్, ఈసంపల్లి బాబు, ఎం. శ్రీనివాసులు, వాసుదేవరెడ్డి, అంజిలయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, రాజయ్య అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

భారీగా తరలిరానున్న ఐకేపీ వీఓఏలు

- రూ.3,900 వేతనంతో బతికేదెలా అంటూ ప్రశ్నిస్తున్న వైనం
- 42 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని సర్కారు
- అణచివేతకే సర్కారు మొగ్గు..సడలని ధైర్యంతో వీఓఏలు ముందుకు
- వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరితో వీఓఏల పోరాటం తీవ్రరూపం దాల్చుతున్నది. ఇన్ని రోజులు మండల, జిల్లా కేంద్రాలకే పరిమితమైన వారి పోరాటం పట్నం చేరుకుంటున్నది. రూ.3,900 వేతనంతో ఎలా బతకాలని ప్రశ్నిస్తూ 42 రోజులుగా ఐకేపీ వీఓఏలు చేస్తున్న పోరాటం పట్ల ఎప్పట్లాగే రాష్ట్ర సర్కారు సమ్మెల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ తీరునే ప్రదర్శిస్తున్నది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు రోజురోజుకీ మద్దతు పెరుగుతున్నా సర్కారులో మాత్రం చలనం కరువైంది. బంతి గోడకేసి ఎంత గట్టిగా కొడితే అంతే తీవ్రతతో వెనక్కి వచ్చినట్టుగానే..రాష్ట్ర సర్కారు అణిచివేత, తీవ్ర నిర్బంధం, బెదిరింపులతో విసిగివేసారిన వీఓఏలు తమ పోరాట ఉధృతిని మరింత పెంచుతున్నారు. అందులో భాగంగానే వారు సోమవారం నాడు చలో ఇందిరాపార్కు వద్ద మహాధర్నాకు పిలుపునిచ్చారు. వేలాది మంది వీఓఏలు ఈ ధర్నాకు తరలివచ్చే ఏర్పాట్లను చేసుకున్నారు. అయితే, రాష్ట్ర సర్కారు ఎప్పట్లాగే వీఓఏలను హైదరాబాద్‌కు రాకుండా సామదానదండోపాయాలను ప్రదర్శిస్తున్నది. సర్కారు ఎన్ని కుట్రలు పన్నినా మహాధర్నాను విజయవంతం చేసి తమ పోరాటాన్ని రాష్ట్ర ప్రజలందరిలోకీ తెలిసేలా చేసేందుకు వీఓలు కంకణబద్ధులై కదులుతున్నారు.

సమ్మెలోకి ఎందుకెళ్లారు?

రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో గ్రామ స్థాయిలో 17,606 మంది వీఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారు. ఊర్లల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు బ్యాంకుల ద్వారా తీసుకున్న లోన్లను సక్రమంగా చెల్లించడంలో వీరిదే కీలకపాత్ర. ఎవరైతే లోన్లు సరిగా కట్టరో వారి దగ్గరకెళ్లి అర్థమయ్యే రీతిలో వివరించి కట్టేలా చేస్తున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తూ ఎస్‌హెచ్‌జి లైవ్ మీటింగ్ పెట్టి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. సంక్షేమపథకాలు ప్రజలకు అందడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. సర్వేలలో వీరిని రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటున్నది. ఇంత కష్టపడుతున్నప్పటికీ వీఓఏలకు సెర్ప్ నుంచి రూ.3,900 గౌరవ వేతనమే దక్కుతున్నది. ఎంతోమంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన రాష్ట్ర సర్కారుకు 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న వీరు కనిపించకపోవడం బాధాకరం. అంత తక్కువ వేతనంతో బతకడం కష్టమవుతున్న నేపథ్యంలో తమను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వీఓఏలు డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. అదే సమయంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలనూ రాష్ట్ర సర్కారు దృష్టి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని పలుమార్లు వేడుకున్నారు. అనేక పోరాటాలు చేశారు. అయితే, రాష్ట్ర సర్కారు మాత్రం వీరి విషయంలో సానుకూలంగా స్పందించలేదు. ఈ నేపథ్యంలోనే ఐకేపీ వీఓఏలు సమ్మెలోకి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు, అణచివేత చర్యలు, బెదిరింపులకు పాల్పడినా వీఓఏలు 42 రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఏప్రిల్ 17 నుంచి నిరవధిక సమ్మెతో పాటు భిక్షాటనలు, రోడ్లు ఊడ్చటాలు, రిలే దీక్షలు, నిరసనలు, వంటావార్పు, జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తూనే ఉన్నారు. కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా ముందస్తు అరెస్టులు, లాఠీ ఛార్జీలు చేయడం, మహిళలను మగ పోలీసులు పిడి గుద్దులు గుద్దడం లాంటి అమానుష చర్యలకు రాష్ట్ర సర్కారు పాల్పడింది.

గొంతెమ్మ కోరికలేం కాదు..పరిష్కరించాల్సిందే
ఎస్వీ.రమ, తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) గౌరవాధ్యక్షులు



'19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న వీఓఏలు తమను పర్మినెంట్ చేయాలని అడగటం నేరమా? రూ.3,900తో బతకలేం జీతం పెంచాలనటం తప్పా? అరకొర వేతనాలతో బతుకులీడుస్తున్న తమ కుటుంబాలకు ఆరోగ్య బీమా, సాధారణ బీమా సౌకర్యాలు అడగకూడదా? చిన్న సంస్థలో పనిచేస్తుంటే గుర్తింపుగా ఐడీ కార్డులిస్తున్న రోజులివి. 19 ఏండ్ల నుంచి పనిచేసేటోళ్లకు సెర్ప్ ఐడీ కార్డు ఇవ్వదా? అందరికీ నేరుగా ఖాతాల్లోనే వేతనాలు వేసినట్టుగానే తమకూ జీతాలు చెల్లించాలని అడగటం అన్యాయమా? రోజుకో కొత్త పని చేయిస్తూ వేధించడం సరిగాదు..

తమకంటూ ఓ జాబ్ చార్టు ఇవ్వండి అని అడగటం కూడా తప్పా? ప్రమోషన్లు అడగటం, ఆన్‌లైన్ పనులు తమతో చేయించొద్దనటం న్యాయం కాదా? వీఓఏలు గొంతెమ్మకోరికలేం కోరట్లేదు. వారి డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవే. వాటిని పరిష్కరించాల్సిందే. లేకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.'

చల్లారని మణిపూర్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. మణిపూర్‌లో మెజారిటీ కమ్యూనిటీ మీటీలకు ఎస్టీ హోదా ఇవ్వాలన్న నిర్ణయంపై గిరిజనులకు, మీటీలకు మధ్య ఘర్షణలు ఈ నెల 3 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రభుత్వ లెక్కల ప్రకారమే హింసాకాండలో 70 మందికి పైగా మరణించగా, 200 మంది వరకూ గాయపడ్డారు. సుమారు నాలుగు వేలకుపైగా ఇండ్లు పూర్తిగానూ, పాక్షికంగానూ దగ్ధమయ్యాయి. వాస్తవానికి హింసా కాండ తీవ్రత మరింత అధికంగా ఉంది. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి కర్ఫ్యూను అమలు చేస్తున్నారు. మొబైల్ ఇంటర్నెట్‌ను నిషేధించారు.

40 మంది ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేశాం : బీరేన్ సింగ్

మణిపూర్‌లో 40 మంది ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్‌లో హతమార్చామని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆదివారం సాయంత్రం ప్రకటించారు. 'ఉగ్రవాదులు ఎం-16, ఎకె-47 అసాల్ట్ రైఫిల్స్, స్నిపర్ గన్లతో పౌరులపై విరుచుకుపడుతున్నారు. గ్రామాల్లో ఇళ్లను తగలబెడుతున్నారు. వీరిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. సైన్యం, ఇతర భద్రతా దళాల సిబ్బంది సహాయంతో వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాం. ఇప్పటి వరకూ జరిగిన ఎన్‌కౌంటర్లలో 40 మంది ఉగ్రవాదులను కాల్చివేశాం' అని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 34 వేల మంది కేంద్ర బలగాలు మోహరించి ఉన్నాయని చెప్పారు.

నేడు అమిత్ షా రాక

మణిపూర్‌లో పరిస్థితిని సమీక్షించడానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం రాష్ట్రానికి చేరుకోనున్నారు. రాష్ట్ర అధికారులు, ఆర్మీ అధికారులతో చర్చలు జరపనున్నారు. ఘర్షణలు జరుగుతున్న సామాజిక వర్గాల మధ్య చర్చలు ప్రోత్సహించడానికి కేంద్ర మంత్రి చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మణిపూర్‌లో అల్లర్లు ప్రారంభమైన నెల రోజుల తరువాత కేంద్ర హోం మంత్రి రాష్ట్రానికి రావడాన్ని పలువురు విమర్శిస్తున్నారు.

గుజరాత్‌లో 157 పాఠశాలలలో 'జీరో' ఫలితాలు



అహ్మదాబాద్ : ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. రాష్ట్రంలో జరిగిన పదో తరగతి పరీక్షలలో 64.62 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే 157 పాఠశాలలలో ఒక్క విద్యార్థి పాస్ కాలేదు. 1084 పాఠశాలలలో 30 శాతం కంటే తక్కువగానే విద్యార్థులు గట్టెక్కారు. 1,65,690 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయగా వారిలో కేవలం 27,446 మంది మాత్రమే పాసయ్యారు. ఉత్తీర్ణతా శాతంలో సూరత్ ప్రథమ స్థానంలో నిలవగా దాహోద్ చివరి స్థానంలో నిలిచింది.

ప్రచార చిత్రమే : కేరళ స్టోరీపై కమల్



అబుదాబీ : కేరళ స్టోరీ ప్రచార చిత్రమేనని ప్రముఖ సినీ నటుడు కమల్ హసన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి వాటికి తాను వ్యతిరేకినని ఆయన చెప్పారు. సినీ అవార్డు స్వీకరించేందుకు అబుదాబీ వచ్చిన కమల్ విలేకరులతో మాట్లాడుతూ వాస్తవంగా జరిగిన సంఘటన ఆధారంగా సినిమా తీశారంటే సరిపోదని అన్నారు.తాను చిన్న చిత్రాలకు అభిమానినని, చిన్న పిల్లలు ఎలా అయితే పెద్ద వారిగా ఎదుగుతారో తాను కూడా అలాగే చిన్న చిత్రాలలో నటించి ఈ స్థాయికి చేరానని తెలిపారు.అవార్డుల కంటే ప్రేక్షకాదరణ ముఖ్యమని కమల్ చెప్పారు.

హిందూత్వపై అధ్యయన కేంద్రం

- దేశ విభజనపై కూడా...
- ఢిల్లీ యూనివర్సిటీ ఆమోదం



న్యూఢిల్లీ : హిందూత్వపై అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఢిల్లీ విశ్వవిద్యాలయం అనుమతి ఇచ్చింది. దేశ విభజనపై కూడా మరో అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ రెండు కేంద్రాల ఏర్పాటుకు యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అంతేకాదు... అండర్ గ్రాడ్యుయేట్ రాజనీతి శాస్త్రం కోర్సులో కరడుకట్టిన హిందూత్వ వాది సావర్కర్‌పై ఒక పేపర్‌ను ప్రవేశపెట్టేందుకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. యూనివర్సిటీ నిర్ణయాలను సీనియర్ విద్యావేత్తలు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ సిద్ధాంతాలకు అనుగుణంగా యూనివర్సిటీ కాషాయ రంగు పులుముకుంటోందని వారు మండిపడ్డారు. బీజేపీ విచ్ఛిన్నకర అజెండాను మరింత ముందుకు తీసికెళ్లేందుకు ఈ నూతన అధ్యయన కేంద్రాలు దోహదపడతాయని వారు విమర్శించారు. గతంలో మహాత్మాగాంధీ జీవితం, ఆలోచనలపై విద్యార్థులకు పాఠ్యాంశం ఉండేది. యూనివర్సిటీ తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యార్థులు మహాత్మాగాంధీకి బదులు సావర్కర్‌ను గురించి తెలుసుకొని బీఏ డిగ్రీ కోర్సు పూర్తి చేస్తారు.

ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు ప్రధాని మోడీ శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ సినిమాల్లో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు పాత్రలను పోషించి, కోట్లాది మంది మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. మోడీ ప్రతి నెలా నిర్వహించే రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆదివారం మాట్లాడారు.ప్రధాని మోడీ ఆదివారం 'మన్ కీ బాత్' 101వ ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఎన్టీఆర్ సేవలను ప్రస్తావించారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. గొప్ప నటనా కౌశలంతో ఎన్నో చరిత్రాత్మక పాత్రలకు ఆయన జీవం పోశారని తెలిపారు. రాజకీయాలతోపాటు సినీ రంగంలో గొప్ప ప్రతిభ చూపారన్నారు. బహుముఖ ప్రతిభతో ఆయన సినీ రంగంలో పేరు, ప్రతిష్ఠలు సంపాదించారని తెలిపారు. 300కుపైగా చిత్రాల్లో నటించి అలరించారని తెలిపారు. 'యువ సంగమ్'లో పాల్గొన్న ఇద్దరు యువకులతో మోడీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడారు. మొదటి విడత యువ సంగమ్‌లో సుమారు 1,200 మంది యువత 22 రాష్ట్రాల్లో పర్యటించారని మోడీ చెప్పారు. వీరంతా తమ జీవితాంతం చిరస్థాయిగా నిలిచిపోయే మధుర జ్ఞాపకాలను సొంతం చేసుకుంటున్నారని తెలిపారు.

పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ ఎంపీల నివాళి

పార్లమెంట్‌లో నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ ఎంపీలు నివాళులర్పించారు. టీడీపీ ఎంపీలు కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్ పూల మాలలేసి నివాళులర్పించారు.

తెలంగాణలో బీజేపీ దుకాణం బంద్

(మొదటిపేజి తరువాయి)

పథకాలు అమలు చేయాలని అక్కడ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కేసీఆర్ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారని అన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున నష్టపరిహారం త్వరలో ఇస్తామని చెప్పారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు త్వరలోనే ప్రారంభిస్తామని, డబుల్ కోటా పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తారని, వరాలజల్లు కురిపిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీకి నూకలు చెల్లాయని బీజేపీ నాయకులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని అన్నారు.

భారత నిబద్ధతకు సజీవ ఉదాహరణ : రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

భవన ప్రారంభ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్‌పర్సన్ చదివి వినిపించారు. ప్రధానమంత్రి కార్యాలయం సభలోని 'విశ్వాసానికి' ప్రాతినిధ్యం వహిస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. అయితే, ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రపతి హాజరుకాకపోవడంతో ప్రతిపక్షాలు ఈ వేడుకను బహిష్కరించటం గమనార్హం.

EVEREST ORGANICS LIMITED
(L24230TG1993PLC015426)
Regd. Office: Aroor Village, Sadasivpet Mandal, Sanga Reddy (Medak) District, Telangana - 502 291.
Email Id:eolcs0405@gmail.com, Website:www.everestorganicsltd.com,
Phone No.040-40040783, Fax No. 040-23115954

AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH, 2023 AMOUNT IN LAKHS.

S. No.	Particulars	QUARTER ENDED			YEAR ENDED	
		31st Mar,2023	31st Dec,2022	31st Mar,2022	31st March,2023	31st March,2022
		Audited	Un-Audited	Audited	Audited	Audited
1	Total Income from Operations (Net)	5,075.38	4,329.42	5,509.86	18,304.84	20,004.66
2	Net Profit before Tax	75.87	124.69	41.18	8.99	173.92
3	Net Profit / (Loss) from ordinary activities after tax	11.33	152.01	28.98	(18.22)	114.36
4	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	11.33	152.01	28.98	(18.22)	114.36
5	Total Comprehensive Income for the period attributable to owners of the Company [Comprising Profit for the priod (after tax) and other Comprehensive Income (after tax)]	11.33	152.01	28.98	(18.22)	114.36
6	Equity Share Capital	800.00	800.00	800.00	800.00	800.00
7	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	3,821.49	3,810.14	3,879.70	3,821.49	3,879.70
8	Earnings per share (before extraordinary items) Basic and diluted					
	a) Basic	0.14	1.90	0.36	(0.23)	1.43
	b) Diluted	0.14	1.90	0.36	(0.23)	1.43

Note: 1. The above audited financial results for the quarter and year ended 31st Mar,2023 have been subject to a audited Report by the Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 27-05-2023.
2. The above is an extract of the detailed financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI. (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the audited financial results for the quarter and year ended 31-03-2023 together with audited Report are available on the websites of the Stock Exchange (s) and the listed entity.

for EVERST ORGANICS LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Dr.S.K.SIRISHA
Managing Director
DIN: 06921012

Place: Hyderabad
Date: 27-05-2023

నిటిఅయోగ్ సమావేశంతో నేర్చుకునేదేమి లేదు : గొంగిడి సునీత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిటిఅయోగ్ సమావేశంతో కొత్తగా నేర్చుకునేది ఏమి లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత విమర్శించారు. ఆదివారం హైదరా బాద్ బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆ సమావేశానికి 10 మంది ముఖ్యమంత్రులు రాలేదన్న విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. ఆయన లాంటి నేతలతో రాష్ట్రానికి ఒరిగేదేమి లేదని విమర్శిం చారు. బీజేపీ పాలనలో ధరలు, మతోన్మాదం బాగా పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డికి కేసీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ సచివాలయం ప్రారంభోత్సవంపై విమర్శలు చేసిన వారు పార్లమెంటు ప్రారంభోత్సవానికి ఎన్ని పార్టీలు? ఎంత మంది ఎంపీలు వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. తాము ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉంటే, బీజేపీ నాయకులు సోషల్ మీడియా నిర్వహణలో ఉన్నారని ఎద్దేవా చేశారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ కోడ్, 2016లోని సెక్షన్ 102 సబ్ సెక్షన్(1) ప్రకారం)

శ్రీ శ్రీనివాస్ మోటుపల్లి యొక్క క్రెడిటార్ల శ్రద్ధ వహించడం కోసం

	సంబంధిత వివరాలు	
1	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ శ్రీనివాస్ మోటుపల్లి
2	తండ్రి పేరు	శ్రీ వెంకట రత్నం మోటుపల్లి
3	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	265 ఎన్, రోడ్డు నెం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033.
4	ఐబిసిలోని సెక్షన్ 95 ప్రకారం ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ అప్లికేషన్ పెట్టుకున్న తేది	16/09/2022
5	వ్యక్తిగత హామీదారుకు ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రారంభానికి సంబంధించిన వివరాలు	సిపి(ఐబి) నెం.182/2022, తేది:24-05-2023 (ఆర్డర్ కాపీ అందుబాటులోకి వచ్చిన తేది: 25-05-2023)
6	రిజల్యూషన్ ప్రొఫెషనల్ రూపంలో యాక్టింగ్ చేస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబర్	శ్రీమతి టికె శారద IBBI/IPA-003/N-00380/2021-2022/13931
7	బోర్డు ద్వారా రిజిస్టర్ అయిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు ఇ-మెయిల్	5/ఎ, సిరి ప్రియా రెసిడెన్సీ, ఎస్-2, రెండో అంతస్తు, పిఎస్ నగర్, విజయనగర్ కాలనీ, సెయింట్ ఆన్స్ గర్ల్స్ హై స్కూల్ వెనుక భాగం, హైదరాబాద్-500057. tksyer1960@gmail.com
8	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులు జరిపేందుకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	పైన పేర్కొన్న విధంగా tksyer1960@gmail.com
9	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	19/06/2023
10	ఎ) సంబంధిత ఫామ్స్ అందుబాటులో ఉండే లింక్ బి) అధీకృత ప్రతినిధి యొక్క వివరాలు దిగువ అందుబాటులో ఉంటాయి.	ఎ) వెబ్ లింక్ https://www.ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి), హైదరాబాద్ బెంచ్-2 వారి ఆదేశాల మేరకు శ్రీ శ్రీనివాస్ మోటుపల్లి యొక్క ఇండివిడ్యువల్ రిజల్యూషన్ ప్రక్రియ 24-05-2023 నుంచి ప్రారంభమైంది.

శ్రీ శ్రీనివాస్ మోటుపల్లి యొక్క క్రెడిటార్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వారంతా వారి యొక్క క్లెయిమ్‌లను రుజువులతో పాటుగా 19-06-2023 లోపు రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు పైన పేర్కొన్న ఎంట్రీ నెం.8 వద్ద పేర్కొన్న చిరునామాలో సమర్పించాల్సి ఉంటుంది. క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్‌లను స్వయంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సమర్పించవచ్చును.

సం/- శ్రీమతి టికె శారద
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-003/N-00380/2021-2022/13931

తేది:29-05-2023
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ చలంచర్ల ప్రకాశ రావు తండ్రి చలం-చర్ల నీలాంబరం డైరెక్టర్ ఆఫ్ V5 ITES ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ ఆఫ్ ది ఫ్లాట్ నెం 5సి, 5వ అంతస్తు, టోయెన్ హాబిటాట్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ సూచనల మేరకు, నేను ఈ క్రింది పబ్లిక్ నోటీసును జారీ చేస్తూ క్లయింట్ కంపెనీ షాబాద్ విలేజ్, రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద కంపెనీ పేరుతో ఆస్తులను కలిగి ఉంది మరియు దిగువ పేర్కొన్న ఒరిజినల్ లింక్ టైటిల్ డీడ్‌లు నా క్లయింట్ ఆఫీసులో తప్పిపోయినవి/పోయినవి మరియు క్షుణ్ణంగా శోధించిన కూడాను ఈ క్రింది ఒరిజినల్ లింక్ టైటిల్ డీడ్‌లు కనుగొనబడలేదు.

క్ర.సం.	పత్రాల వివరణ
1	లింక్ టైటిల్ డీడ్స్ ఆఫ్ లింగాల జంగయ్య, లింగాల శాంతమ్మ, లకుదారం లక్ష్మయ్య, పూడూరు లచ్చయ్య 464345 & పట్టా నెం.4605, 360316 & పట్టా నెం 1501, 208642 & 495876 పట్టా నెం 4683.
2	లింక్ టైటిల్ డీడ్ & పట్టా నెం.లు బేగరి వెంకటమ్మ, బేగరి చిన్న నరసింహులు, బేగరి పెంటయ్య, బేగరి వెంకటమ్మ, బేగరి పెద్ద నరసింహులు 358410 & పట్టా సంఖ్య 2631, 358409 & పట్టా సంఖ్య 2632, 358408, పట్టా నెం.2633, 417201 & పట్టా నెం.3890 & 358411 & పట్టా నెం.2630.
3	ఈగ చంద్రకళ, ఈగ ఇందిరమ్మ, ఈగ ప్రదీప్ రెడ్డి, ఈగ అరుణ, ఈగ సువర్ణమ్మ మరియు ఇతరుల లింక్ టైటిల్ డీడ్‌లు, 495853 పట్టా నం 4661, 495852 పట్టా నం 4660, 495851, పట్టా నెం 4663, 495445, పట్టా నెం.4662, 4695446, పట్టా నెం.4659
4	ఈగ రామ కృష్ణ రెడ్డి యొక్క లింక్ టైటిల్ డీడ్స్ 208996, పట్టా నం 1313
5	ఈగ సుధాకర్ రెడ్డి యొక్క లింక్ టైటిల్ డీడ్‌లు 401422, పట్టా నం 3794
6	పిచ్చకుంట్ల నరసింహులు మరియు చాకలి పాదూరు సత్తయ్య, బెట్ట రాజు, బెట్ట శ్రీనివాస్ యొక్క లింక్ టైటిల్ డీడ్స్ 498654, పట్టా నెం 4720, 498664, పట్టా నెం 4724, 422252 పట్టా నెం 3996, 422259, పట్టా నెం.3997
7	లింక్ టైటిల్ డీడ్ నెం. & పట్టా నెంబర్లు కొండటి పద్మ అలియాస్ పద్మమ్మ లింక్ టైటిల్ డీడ్ నం 495879 & పట్టా నం 4686
8	తల్లారి ఇస్తారయ్య, తల్లారి చెన్నయ్య యొక్క లింక్ టైటిల్ డీడ్స్ 393376 పట్టా నెం.4051, 419299 పట్టా నెం 1132/1
9	ఎ. రామచంద్రయ్య టైటిల్ డీడ్ నెం 415415 & పట్టా నం 185
10	డాక్యుమెంట్ నంబర్ 1797/1999, తేదీ 08.04.1999 ఆధారంగా దండు సుగుణ భర్త విశ్వనాథం వారిపేరున కండే మనోహర్ తండ్రి శంకరయ్య ద్వారా నిర్వహించిన లింక్ సేల్ డీడ్, లింక్ టైటిల్ డీడ్ నంబర్ 364344.
11	లింక్ టైటిల్ డీడ్ ఆఫ్ తలారి కిష్టయ్య, తలారి వెంకటమ్మ, తలారి దినేష్‌చంద్ర, తలారి సుగుణమ్మ, తలారి లక్ష్మయ్య, చిట్యాల బాలమ్మ & చిట్యాల రాములు టైటిల్ డీడ్ నెం. 401509, పట్టా నం 2578, పాస్‌బుక్ నెం. 421432 & పట్టా నెం.1353/1, 419298, పట్టా నెం 1350/1, 419297, పట్టా నెం 1015/1, పాస్‌బుక్ నెం. 421427, పట్టా నెం 1297/1, 460677, పట్టా నెం.4422, 460678, పట్టా నెం.4421.

అందువల్ల ఎవరైనా ఒరిజినల్ లింక్ టైటిల్ డీడ్‌లను కనుగొంటే, వాటిని దుర్వినియోగం చేయవద్దని మరియు దిగువ సంతకందారుని సంప్రదించి మరియు దిగువ సంతకందారుని వాటిని అందజేయవచ్చు మరియు వాటిని అందజేసిన వారికి తగిన రివార్డ్‌తో సత్కరించబడుతుందని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయబడుతున్నది.

బి.రమణ కుమారి, న్యాయవాది
ఇ.నెం.2-1-485, ఫ్లాట్ నం. 302, 3వ అంతస్తు, ఎఎస్ఎంఆర్ రెసిడెన్సీ, నల్లకుంట, హైదరాబాద్-500044, మొబైల్ నెం. 9490746558, ఇమెయిల్:ramabikkina@yahoo.com

ఆంధ్రప్రదేశ్ ట్యానరీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217, CIN: L19110AP1974PLC001711, Tel No: 022-24934923, Fax No: 022-24934924, Email: csaptl12@gmail.com Website: www.aptl.net.in

సవరణ 31-03-2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్) యొక్క వివరాలు మరియు 31-03-2023తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు (స్టాండ్అలోన్) లిమిటెడ్ రివ్యూ ద్వారా ఆంధ్రప్రదేశ్ ట్యానరీస్ లిమిటెడ్, ఈ యొక్క పత్రికలో 26,మే,2023 తేదీన ప్రచురితమైనది.

31-03-2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరం యొక్క "ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్) యొక్క వివరాలు మరియు 31-03-2023తో ("ఫలితాలు") ముగిసిన త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు (స్టాండ్అలోన్) లిమిటెడ్ రివ్యూ ద్వారా ఆంధ్రప్రదేశ్ ట్యానరీస్ లిమిటెడ్ ("ద కంపెనీ") ఈ యొక్క పత్రికలో 26,మే,2023 తేదీన ప్రచురితమైనది. దీనికి సంబంధించి పాఠకులకు తెలియజేయునది ఏమనగా ప్రచురణ క్రమంలో తప్పిదం జరిగింది, ఫలితాల వద్ద డైరెక్టర్ పేరు "శ్రీ నరసింహ రెడ్డి అక్కినేని"కి బదులుగా "Ms. సుగంధ షెలక్తర్"గా ప్రచురితమైనది. దీనికి అనుగుణంగా ఫలితాల్లో డైరెక్టర్ పేరును -Ms. సుగంధ షెలక్తర్"కు బదులుగా "శ్రీ నరసింహ రెడ్డి అక్కినేని" అని చదువుకోవాల్సిందిగా కోరడమైనది. Ms.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్
సిపి(సిఎఎ) నెం.22/230/హెచ్‌డిబి/2023
దీనితోపాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ)నెం.8/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
కంపెనీ చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 విషయంలో
మరియు
సంబంధిత యాక్ట్‌లోని అన్ని వర్తింపదగిన నిబంధనల ప్రకారం
మరియు
స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
ఇరువురి మధ్య
బిఇ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ)
మరియు
బయోలాజికల్ ఇ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

బిఇ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("బిఇపిపిఎల్" లేదా "డీమెర్జ్‌డ్ కంపెనీ", వర్తింపదగిన విధంగా) కంపెనీల చట్టం,1956 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు24100టిజి2011పిటిసి148362 మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 18/1&3, అజామాబాద్, హైదరాబాద్-500020, ఇండియా.

.... పిటిషనర్/ డీమెర్జ్‌డ్ కంపెనీ

బయోలాజికల్ ఇ లిమిటెడ్ ("బయో ఇ" లేదా "రిజల్టింగ్ కంపెనీ" , వర్తింపదగిన విధంగా) కంపెనీల చట్టం,1913 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు01120టిజి1953పిఎల్‌సి001095, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 18/1&3, అజామాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ, ఇండియా.

.... పిటిషనర్/ రిజల్టింగ్ కంపెనీ

కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016 లోని రూల్ 16 ప్రకారం పిటిషన్ విచారణకు సంబంధించిన నోటీసు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం మరియు కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం బిఇ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ) మరియు బయోలాజికల్ ఇ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ) వారు 08, మే,2023 తేదీన గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ ఎదుట జాయింట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లో స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు సంబంధించి ప్రతిపాదించి పిటిషనర్ కంపెనీ ద్వారా రిప్రెజెంట్ చేయబడిన స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం బిఇ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ) మరియు బయోలాజికల్ ఇ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు వారి యొక్క క్రెడిటార్లంతా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ ఎదుట పిటిషన్ దాఖలు చేయగా 25,మే, 2023 తేదీన గౌరవ ట్రిబ్యునల్ అడ్మిట్ అయింది. సదరు పిటిషన్‌పై గౌరవ ట్రిబ్యునల్ వారు 25,మే,2023 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం సదరు పిటిషన్‌పై గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ తుది విచారణ 28,జూన్,2023 తేదీన విచారణ చేపట్టనుంది. పైన పేర్కొన్న పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్లయితే/ వ్యతిరేకిస్తున్నట్లయితే వారంతా పిటిషనర్ తరఫు న్యాయవాదికి, వారి యొక్క ఆసక్తిని వ్యక్తపరుస్తూ, అతడు/ఆమె/ వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా (అనగా 25,జూన్,2023 తేదీన లేదా అంతకంటే ముందుగా) దిగువ పేర్కొన్న పిటిషనర్ తరఫు న్యాయవాదికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతడు/ఆమె వ్యతిరేకిస్తున్నట్లయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటు జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారు కార్యాలయంలో నిర్దిష్ట రుసుమును చెల్లించి పొందవచ్చును.

సం/-
వై. సూర్యనారాయణ
పిటిషనర్ కంపెనీల తరఫు న్యాయవాది
చిరునామా: నిర్మల్ టవర్స్ 200, ఫ్లాట్ నెం.106, సాయిబాబా మందిరం దగ్గర, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500 082.

తేది: 27-05-2023
ప్రదేశం : హైదరాబాద్

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad - 500038, Telangana, India
Tel: +91 040 23736370 Fax: +91 40 23747340 Email: info@aurobindo.com

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్/ కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేషన్		
		ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	35,474.4	1,27,922.8	28,871.7	64,729.6	2,48,553.8	58,093.7
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	8,160.3	16,143.5	8,142.1	7,300.6	26,125.0	7,563.9
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	8,160.3	16,143.5	7,395.0	7,300.6	26,125.0	5,936.3
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	6,448.0	12,304.1	8,021.6	5,059.1	19,276.5	5,761.4
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	6,456.4	12,362.8	8,062.6	5,189.9	26,632.3	7,867.7
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	585.9	585.9	585.9	585.9	585.9	585.9
7	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)		1,78,555.8			2,67,812.6	
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)	March 31, 2022 నాటికి 170,587.5			March 31, 2022 నాటికి 245,173.9		
9	వాటా ఒక్కింటికి రాబడి రూ. 1/-చొప్పున	వార్షికం కానిది	వార్షికం	వార్షికం కానిది	వార్షికం కానిది	వార్షికం	వార్షికం కానిది
	(ఎ) బేసిక్: (రూ.లో)	11.00	21.00	13.69	8.64	32.90	9.84
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	11.00	21.00	13.69	8.64	32.90	9.84

గమనిక:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.aurobindo.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
Aurobindo Pharma Limited
సం/-
కె.నిత్యానంద రెడ్డి
వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27 మే, 2023

www.aurobindo.com

Tyche Industries Limited

CIN:L72200TG1998PLC029809
H.No.C-21/A,Road No.9,Film Nagar,Jubilee Hills,Hyderabad, Telangana 500096

31 మార్చ్, 2023తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు 12 నెలల కొరకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్ - ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2528.79	2003.58	1626.54	7538.52	6226.75
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	562.31	622.06	309.29	1920.37	1332.53
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	562.31	610.11	309.29	1908.42	1263.21
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	410.39	456.78	229.05	1417.15	932.82
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	400.54	456.78	235.93	1407.3	939.70
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1,024.53	1,024.53	1,024.53	1024.53	1024.53
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు					
(ఎ) బేసిక్:	3.91	4.46	2.30	13.74	9.17
(బి) డైల్యూటెడ్:	3.91	4.46	2.30	13.74	9.17

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.com పై లభించును.
2) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 27 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
3) 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల ఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
4) అవసరమైనచోట గత కాలవ్యవధుల కొరకు అంకెలు రీగ్రూప్ చేయబడినవి/ రీఅరెంజ్ చేయబడినవి.

For and on behalf of Board of Directors of Tyche Industries Limited
సం/-
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27-05-2023

BHAGYANAGAR INDIA LIMITED

SURANA GROUP
(CIN: L27201TG1985PLC012449)
Regd. Office: Plot No.P-9/13/1 & P-9/14, IDA, Nacharam, Hyderabad-500076.
Tel: 040-27175861, 27151278, Website: www.bhagyanagarindia.com

31 మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ - ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ - ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	55,330.73	29,393.98	37,780.00	138,701.06	109,072.57	66,317.07	43,024.86	52,195.98	184,659.07	157,363.46
2.	కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	384.27	279.59	183.69	806.87	670.31	829.46	399.32	308.56	1,447.94	1,341.52
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	384.27	279.59	183.69	806.87	670.31	829.46	399.32	308.56	1,447.94	1,341.52
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	323.24	193.17	164.16	609.96	436.99	579.81	292.92	212.46	1,013.04	1,108.19
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	323.24	193.17	164.16	609.96	436.99	579.81	292.92	212.46	1,013.04	1,108.19
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- చొప్పున)	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	12,835.91	12,225.96	-	-	-	14,124.41	13,111.37
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)										
	బేసిక్:	1.01	0.60	0.51	1.91	1.37	1.81	0.92	0.66	3.17	3.46
	డైల్యూటెడ్:	1.01	0.60	0.51	1.91	1.37	1.81	0.92	0.66	3.17	3.46

గమనికలు:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో కంపెనీచే దాఖలుచేయబడిన ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆడిటర్ రిపోర్టుతోసహా పై పేర్కొన్న ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhagyanagarindia.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 27 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డువారి ఆదేశానుసారం
For BHAGYANAGAR INDIA LIMITED
సం/-
నరేందర్ సురానా
ఛైర్మన్

తేది: 27-05-2023
ప్రదేశం: సికింద్రాబాద్

SURANA SOLAR LIMITED

SURANA GROUP
(CIN: L45200TG2006PLC051566)
Regd Office: Plot No. 212/3 & 4, Phase II, IDA, Cherlapally, Hyderabad-500 051,
Ph:+9140 27845119, e-mail: surana@surana.com, Website: www.suranasolar.com

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2022 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	780.27	1,390.02	869.00	4,218.33	2,483.14
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	27.61	19.32	14.39	331.35	121.88
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	27.61	19.32	14.39	331.35	121.88
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	25.22	2.76	30.56	228.49	84.58
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	25.22	2.76	30.56	228.49	84.58
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.5/- చొప్పున)	2460.33	2460.33	2460.33	2460.33	2460.33
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	3282.32	3053.83
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.5/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)					
	బేసిక్:	0.05	0.01	0.06	0.46	0.17
	డైల్యూటెడ్:	0.05	0.01	0.06	0.46	0.17

గమనికలు:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలకు కంపెనీచే దాఖలుచేయబడిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆడిటర్ల రిపోర్టుతోసహా పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suranasolar.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 27 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For SURANA SOLAR LIMITED
సం/-
నరేందర్ సురానా
ఛైర్మన్

తేది: 27-05-2023
ప్రదేశం: సికింద్రాబాద్

PALRED TECHNOLOGIES LIMITED

palred — pTron
Regd. Office: Plot No. 2, 8-2-703/2/B, Road Number 12, Banjara Hills, Hyderabad, Telangana – 500034. Tel: 91-40-67138810,
CIN: L72200TG1999PLC03313, E-mail: company@palred.com , Website: www.palred.com, www.latestone.com

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, ఈక్విటీ షేర్ డాటా మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్ - ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ - ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం (నికర)	37.50	37.50	37.50	150.00	150.00	3173.74	3085.92	2386.46	14802.61	12758.77
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	66.11	57.58	10.77	173.02	8.32	(145.96)	(85.45)	(119.75)	(44.84)	(166.37)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	66.11	57.58	451.9	275.53	400.83	(145.96)	(85.45)	(119.75)	(44.84)	(166.37)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	66.11	57.58	451.9	275.53	400.83	(145.96)	(85.45)	(119.75)	(44.84)	(166.37)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	65.99	57.67	452.1	275.68	401.19	(151.58)	(62.61)	(112.21)	(36.58)	(157.08)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1223.26	1223.26	973.26	1223.26	973.26	1223.26	1223.26	973.26	1223.26	973.26
7	ఇతర ఈక్విటీ				5244.76	2819.08				4753.22	2608.47
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) (రూ.10/- చొప్పున) బేసిక్	0.54	0.47	4.64	2.51	4.12	(0.82)	(0.53)	(1.01)	(0.03)	(1.76)
9	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) (రూ.10/- చొప్పున) డైల్యూటెడ్	0.54	0.47	4.64	2.51	4.10	(0.82)	(0.53)	(1.01)	(0.03)	(1.76)

గమనికలు:

1. 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 27 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 అనుసరించి 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి పాల్‌రెడ్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్ష రిపోర్టును చట్టబద్ధమైన ఆడిటర్లు జారీచేశారు.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన 31 మార్చ్, 2023తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.nseindia.com & www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.palred.com పై అందుబాటులో ఉంటాయి.

For Palred Technologies Limited
సం/-
పి.సుప్రియారెడ్డి
ఛైర్‌పర్సన్ & ఎండి
DIN:00055870

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27-05-2023

శ్రమశక్తితో దోబూచులాట

దేశ సంపదకు వెలుగులిచ్చే
శ్రమశక్తి ఊపిరికి
ఉరితాళ్ళు లేబర్ కోడ్‌లు
శ్రమజీవుల జీవితాల చుట్టూ
కమ్ముకునే కాటుక చీకట్లు

ఆధునిక హిట్లరు దగుల్బాజీ
ఆలోచన నుండి పుట్టుకొచ్చిన సంకెళ్ళు
పార్లమెంటు ఊపిరిలేని బొమ్మయింది
చర్చ అసూర్యంపశ్య అయింది
సభ్యులు ప్రాణమున్న బొమ్మలయింద్రు
వాళ్ళ నోళ్ళు మూసుకపోయినయి
కాళ్ళు కదలడం మానేసి కట్టెలయినయి


ప్రతిపక్ష సభ్యుల మాటలకు సీళ్ళు
వాళ్ళ ఆమోదముద్ర లేదు
ఏకపక్షంగా చట్టమై నెత్తినెక్కింది
కార్మిక శక్తిని బానిస శక్తిగా మార్చే
కొత్త శ్రమ హింసా డాక్టరు కుర్చీ
లేబర్ కోడుల చట్టం నూతన వేతన చట్రం
కనీస వేతన చట్టాన్ని శ్మశానానికి చుట్టాన్ని చేసింది

స్వామ్యం
బోనస్ చెల్లింపు చట్టం గుండె మాయమైంది
సామాజిక భద్రతా నియమావళికి
శాశ్వత అజ్ఞాత వాసముద్ర
కార్మిక శక్తి గుండె రగిలి ఏకమై గొంతెత్తితే
కొత్త లేబర్ కోడ్‌లకు ఉద్వాసన

- వల్లభాపురం జనార్ధన, 9440163687

అభ్యుదయ సాహితీ కేతనం

"త్రికాల జ్ఞానంతో కూడిన పుష్కలమైన విషయజ్ఞత, అనితర సాధ్యమైన శిల్పజ్ఞత, సంస్కార సహజమైన ఉద్రేక రహిత భావుకత్వం వున్న గొప్ప కథకుడాయన. కథను ఒక సామాజిక సంస్కార శక్తిగా నిరూపించిన కథకుడాయన" (పుట-115, తెలుగు కథా రచయితలు) అని కొడవటిగంటి కుటుంబరావు గురించి ఓ వ్యాసంలో కేతు విశ్వనాథరెడ్డి చెప్పింది సరిగ్గా వారి గురించి కూడా చెప్పాల్సి వస్తే ఇవే మాటలు సరిపోతాయి. ఇటువంటి వీరు వ్యాసం, కథ, నవల, నాటిక, సాహిత్య విమర్శ, సాహిత్య పరిశోధన, పత్రికా రచన - సంపాదకత్వం, పాఠ్య రచన, అధ్యాపన, అరసంలో వివిధ హోదాల్లో బాధ్యతలతో పాటు, ఇతర సంస్థలతోనూ కలిసి పని చేశారు. ఇలా పలు రంగాల్లో కృషి సలిపి తనదైన ముద్రవేశారు ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి. అయినా విశ్వనాథ రెడ్డికి కథకులుగా మాత్రమే ఎక్కువ కీర్తి వచ్చింది. తెలుగు కథకు మంచి గుర్తింపు తెచ్చారు. రాయలసీమ బతుకు చిత్రాన్ని అక్షరీకరించారు. ఆ మహనీయుడు ఇటీవలె సాహితీ లోకాన్ని కన్నీటి సంద్రంలో విడిచి వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా ఆయన సాహితీ ప్రయాణాన్ని మననం చేసుకుందాం...



1939 జులై 10న కడప జిల్లాలోని ఎర్రగుంట్ల మండలం, కమలాపురం తాలుకా, రంగశాయిపురంలో నాగమ్మ, వెంకటరెడ్డి దంపతులకు జన్మించారు వీరు. కడప జిల్లా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే అంటే 1958లోనే 'అమ్మ' అనే కథ రాశారు. అప్పటికి వారి వయసు 19 ఏండ్లు మాత్రమే. ఆ తర్వాత రాసిన 'అనాదివాళ్ళు' అనే కథను 1963లో రాశారు. ఇదే వీరి తొలి ముద్రిత రచన. అనంతరం వందలాది కథల్ని వెలువరించారు. అవి జప్తు, కేతు విశ్వనాథరెడ్డి కథలు, ఇచ్ఛాగ్ని, కేతు విశ్వనాథరెడ్డి కథలు-2 సంపుటాలుగా ముద్రితమయ్యాయి.

అనేక సార్లు పున:ముద్రణ

'జప్తు' కథా సంపుటి 1974 వెలువడింది. ఇందులో అనాది వాళ్ళు, చీకటి తప్పు, వానకురిస్తే, దాపుడుకోక, జప్తు, సమిధ, శిలువ వేసిన, మనుషులు, చక్రబంధం, వైరుధ్యం ఇత్యాది కథానికలున్నాయి. ఇది కన్నడ భాషలోకి అనువాదమైంది. 'కేతు విశ్వనాథరెడ్డి కథలు' అనే పుస్తకం 1991లో వచ్చింది. ఇది 1994, 1999, 2009లలో పున:ముద్రితమైందంటే వీరి కథలకున్న ఆదరణ ఊహించొచ్చు. ఇందులో 1974-1991 మధ్య రాసిన 30 కథలున్నాయి. ఈ సంపుటిలో మార్పు, సానుభూతి, ఆత్మరక్షణ, వెనుకాముందు, ప్రేమ రూపం, మన ప్రేమ కథలు, పద్ధతి, అనధికారం, పారువేట, విశ్వ రూపం, ఆ రోజులే వస్తే, దప్పిక, చీకటినా డీ-వెలుగు నెత్తురూ, దూరం, మీదే మీదే సమస్త దేవం, పీర్లసావిడి, సందాకబళం, మహిమ, సొతంత్రం, గడ్డి, నమ్ముకున్న నేల, అన్నదాతలు, శ్రుతి, ఎవరు వీరు, కూలిన బురుజు, తలాడించే బొమ్మ, తేడా, రెక్కలు మొదలైనవి ఉన్నాయి.

ఇచ్ఛాగ్ని

1997లో ముద్రితమైన 'ఇచ్ఛాగ్ని' కథానికల సంపుటిలో వానకురిస్తే, దాపుడుకోక, జప్తు, ద్రోహం, తారతమ్యం, యాష్-అగ్గిపుల్లా, బజారు, తాయం, ఒక దృష్యం, మరో చిత్రం, సతి, రుచి, అంతర్ముఖం, నిప్పు - నివురు, సింహాసనం, ఇచ్ఛాగ్ని, నిజం కాని ఒక నిజం కథ, ఇంకా దయ్యాల కథే, ఉయ్యాల ఉసురు, అంత్యాక్షరి, అంతరం, ఒక జీవుడి వేదన మొదలైనవి ఉన్నాయి.

ప్రజల కష్టాలే కథలుగా

ఈ కథల్లో మచ్చుకి 'వాన కురిస్తే' అనే కథను సంక్షిప్తంగా చూద్దాం. నీళ్ళు లేకపోతే జీవికి మనుగడే లేదు, మానవులకు నాగరికతలే లేవు. అటువంటి నీళ్ళు భూమిలో లేవు, వానకోసం ఎదురు చూడాల్సిందే. ఏళ్ళుగా నిరాశకు గురికావడం, సాగునీరు లేకపోవడంతో తిండిలేదు మనిషికి. అంతేగాదు గడ్డి లేకపోవడంతో పశువులకూ తిండి లేదు. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో పౌరులు, రైతులూ ఎంతగా చితికి పోతున్నారో ఈ కథ ద్వారా మనకు తెలుస్తుంది. ఇందులో చక్కటి రాయలసీమ మాండలిక భాష ఉంది. ఈ కథానిక కన్నడ భాషలోకి పి.బి. శివణ్ణ అనువదించారు. ఈ విధంగా విశ్వనాథరెడ్డి కథల్ని గమనిస్తే రాయలసీమ ప్రజల కష్టాల్ని, ప్రజల భాషలోనే చక్కగా రాయ బడినవని అర్థమవుతుంది. వీరి కథలు కొన్ని హిందీ, తమిళంతో పాటు ఆంగ్లం, రష్యన్ వంటి విదేశీ భాషలోకి అనువదించబడినవి.

దళితుల బాధలు చూపిన 'వేర్లు'

విశ్వనాథరెడ్డి వేర్లు (1978), బోధి (1984) అనే రెండు నవలికలను రాశారు. వీటిల్లో మచ్చుకు ఒకటి చూద్దాం. 1978లో రచితమైన 'వేర్లు' నవలికలో బ్రిటిష్ పాలకులు మన దేశంలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల కొన్ని వర్గాలే ఎదగడం, వాళ్ళే అభివృద్ధి ఫలాల్ని పొందడాన్ని వ్యక్తపరిచారు. ఇందులో కథానాయకుడైన దళితుడు వెంకటరాముడు ఆంధ్ర పాలజీలో ఎం.ఏ. చేస్తాడు. కళాశాలలో తన ఆహారపు అలవాట్లను అసహ్యించుకునేవారు. తనకు ఇష్టమైన గొడ్డు మాంసం తినలేక పోయేవాడు. తర్వాత కాలంలో తన చదువుకు తగ్గ ఉద్యోగం దొరక్క, తన తోబుట్టువులు చేస్తున్న వృత్తులు చేయడానికి అయిష్టమేర్పడి బతకడమే కష్టమవుతున్న దశలో దేవదానం అనే వ్యక్తి పరిచయమవుతాడు. ఆయనతో కలిసి కుల నిర్మూలన సంఘంలో పనిచేస్తాడు. తమ ఊర్లలోని రాజకీయ వ్యవస్థ అర్థమవుతుంది. వీటన్నిటి నుంచి తన మూలాల వేర్లు తమ జాతి జనుల మధ్యే ఉన్నట్లుగా కనువిప్పు కలుగుతుంది నాయకుడికి.

కేతు విశ్వనాథరెడ్డి కథలు-2

'కేతు విశ్వనాథరెడ్డి కథలు-2' పేరుతో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు జనవరి 2009లో ప్రచురించారు. 1998-2003 మధ్యలో వచ్చిన కథానికలను పుస్తకంగా వెలువరించారు. ఇందులో ఒక వాల్మీకి, పోలికలు, ముఖదర్శనం, స్వస్తి, మాయపొరలు, కాంక్ష, రెండు ప్రపంచాల మధ్య, అమ్మవారి నవ్వు, దగ్గరైన దూరం, దూరమైన దగ్గర, సంకట విమోచని, పొడి నిజం, విరూపం, పనిమంతురాలు, దాది, మిడిసిపాటు కథానికలతో పాటు అనాది వాళ్ళు, చీకటి తప్పు, వానకురిస్తే వంటి అన్య సంపుటాల్లోని కొన్ని కథలూ గ్రహింపబడి మొత్తం 44 కథానికలూ ముద్రితమైనాయి.





- డా. రాపోలు సుదర్శన్, 9441779688
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అరసం

కడప జిల్లా గ్రామనామాలపై పి.హెచ్‌డీ

ఈయన రాసిన దృష్టి, దీపదారులు, పరిచయం, సంగమం మొదలైన వ్యాస సంకలనాలు వెలువడినై. కడప జిల్లా గ్రామ నామాలపై పరిశోధన జరిపి పి.హెచ్‌డీ పట్టాను అందుకున్నారు. కొడవటిగంటి కుటుంబరావు సాహిత్యాన్ని విశాలాంధ్ర వారు 13 సంపుటాలుగా విశ్వనాథరెడ్డి సంపాదకత్వంలోనే వెలువరించారు. వీటికి ఎంతో విలువైన సంపాదకీయ పీఠికల్ని పొందుపరిచారు. ఇలాగే వీరి వ్యాసాలు, ఉప న్యాసాలు మొదలైన ప్రక్రియల రచనల్ని కూడా ఎంతో బాధ్యతగా రాశారు.

ఉద్యోగ విధులు

లెక్చరర్‌గా, ఆచార్యులుగా, సార్వ త్రిక విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్య క్షులుగా, డైరక్టర్‌గా పని చేశారు. శ్రీ వేంకటేశ్వర, తెలుగు, బెనారస్ మొదలైన విశ్వవిద్యాలయాల పాలక మండలి సభ్యులుగా, యుజీసీ, లాంగ్వేజ్ ప్యానల్ సభ్యులుగా ఉన్నారు. 'మహిత' సంస్థ గౌరవాధ్యక్షులుగా, టాటా ట్రస్ట్ సమన్వయ కర్తగా, గజ్జెల మల్లారెడ్డి ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా, వేమన ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులుగా... ఇలా ఎన్నో సంస్థల్లో కీలక పాత్ర నిర్వహించారు. కార్యకర్తగా గమనిస్తే ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘంకు వివిధ బాధ్యతలో పాటు అధ్యక్షులుగా కూడా పనిచేశారు.

సామాన్యుల కోసమే...

వీరి సాహిత్య కృషికి గుర్తుగా తుమ్మల వెంకట రామయ్య బంగారు పతకం, ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు మొదలైన ప్రతిష్టాత్మకమైన ఎన్నో అవార్డులు, రివార్డులు వరించాయి. ఇలా కేతు విశ్వనాథరెడ్డి జీవితాన్ని సాహిత్యాన్ని గమనిస్తే తను ఏది చేసినా సామాన్యుల కోసమే చేశారు. సామాన్యంగా జీవించారు. మనలో స్ఫూర్తినింపారు.

అర్వింందర్ కౌర్ హైకు

చలిగాలి -
మానుతున్న గాయపుమచ్చ
సన్నటి నొప్పి

ఆమె ఊరగాయ
నిండుకుంది -
నూనె మరకలు

నన్ను ఆశీర్వదించేప్పుడు
అమ్మ చేయి వణుకు -
గాలిలో ఆకు

దారి లేదు -
నేను చేరుకున్నానని
గూగుల్ చెపుతోంది.

ఆమె పాదముద్రలపై
వెన్నెల తాకింది -
ఆమె వెళ్ళిన తర్వాత

అమ్మ అంత్యక్రియలు -
గాలి నా జుట్టును
మెల్లగా లాలిస్తోంది.

ఆ రోజు
నేను ఎవరి కూతురినీ కాదు -
తలుపు గంట మౌనం.

సముద్రంలోకి
చంద్రుడి సద్దులేని సవారీ -
నదీ జలాలు .

సముద్ర తీర అస్తమయం -
అలలు నా పేరుని
తిరిగి కడలిలోకి తీసుకెళ్ళాయి.

స్వర్గపు నది
ఎప్పటికంటే ప్రకాశిస్తోంది -
అమ్మ వెళుతోంది.

బొమ్మ ఒడి -
ఆమె నాటిన చెట్టు నీడ
ఎంత చల్లగా వుంది..

అమ్మ వెడలిపోయింది.
ప్రజ్వలించే నక్షత్రాన్ని చుడుతూ
చేతులు చాచాను

ప్రాంగణంలో పుప్పొడి -
అమ్మ లేకుండానే
వేసవి వస్తూ పోతూ

ఇల్లు అమ్మకం -
చివరిసారిగా వెళ్ళా
అమ్మ వంటగదిలోకి

చిన్నానాటి ఇంటిని
కూల్చేసారు -
రాళ్ళకుప్పలో మిణుగురులు

ఇటుక ఇటుకగా
ఆమె కలలు -
శిథిలాలలో

ఆస్తుల పంపకం -
తిరిగి తెచ్చుకున్నాను
అమ్మ నిమ్మచెట్టుని

తలిదండ్రుల ఇల్లు -
చెత్తకుప్పలో వికసిస్తూ
Forget- me- not పూలు

జీవితం ఎలా
పునరావృతం అవుతుందో..
శిశిరంలో ఆకులు

మంచు బిందువులు -
కొత్త సంవత్సరం రోజున
అమ్మ ఆశీర్వచనాలు

మహోగ్ర సముద్రం ముందు
ఏమిటి మనం ..
ఇసుక రేణువులం.

అనువాదం: పి.శ్రీనివాస్ గౌడ్
9949429449



'మే' నెలలో ఒక రోజు

నీరసంతో నిద్ర లేచిన ఉదయం
బలిసిన సూర్య కిరణాలతో
పళ్ళు తోముకుంటోంది...

వాడిన విప్పపూలు నేలకు రాలి
మట్టితో స్నానిస్తున్నాయి !
దారి తప్పిన కోతి పిల్ల విప్పపూల మత్తులో
తల్లిని కాసేపు మరిచిపోయి
కాలం నీడలో తూగుతోంది !

కిన్నెరసాని ఒడ్డున
తుమ్మెద, ప్రతి పూల పొద మీదకు వాలుతోంది
తెగిన రెక్కల్ని తుంటరి కుర్రాడు కప్పుకుంటూ -
గాలి మాత్రం
రికామీలా, నీటి పైకి జారిన ఎండు పుల్లలతో
సరాగాలాడుతోంది

కొలను అడుగు భాగంలోంచి
ఆత్మలు నిద్ర లేచినట్లు
నీటిని కోస్తూ - చేపలు ఒడ్డు దాటి వెళ్లే ప్రయత్నం..
పాత పుస్తకంలోని పేజీల మీది అక్షరాల్లా
చేపలు, అక్షరాలూ ఆచ్ఛాదన లేని కన్నీళ్లే

చెట్లన్నీ ఎండని తాగుతూ
నీడల్ని వర్షిస్తున్నాయి
అడవి ఆకుపచ్చని దుస్తుల్ని కప్పుకొంది
పాండవుల గుట్టపై బౌద్ధ భిక్షువులు
తమ మలిన వస్త్రాలను విసర్జించి దిగంబరులయ్యారు

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం, గుంటుపల్లి గ్రామం వద్ద అడవుల్లోనున్న ఈ పాండవుల గుట్టపై క్రీ. పూ. 3వ శతాబ్దానికి చెందిన బౌద్ధ ఆరామాలు (కొండ గుహలు) ఉన్నాయి.

- డా. రూప్‌కుమార్ డబ్బీకార్
99088 40186

పాలపిట్ట కథల పోటీ ఫలితాలు

అరిశా సత్యనారాయణ - అరిశా ఆదిలక్ష్మిల జ్ఞాపకాల స్ఫూర్తిని కేంద్రంగా చేసుకొని పాలపిట్ట నిర్వహించిన కథల పోటీ ఫలితాలు వెల్లడించారు. మొదటి, రెండో, మూడో బహుమతులకు శాంతినారాయణ - గీతలు చెడిపి...; టి.వి.ఎల్. గాయత్రి- తోడు; కోటమర్తి రాధా హిమబిందు - ఈతరం కథతో పాటు 5 ప్రత్యేక బహుమతులకు కృపాకర్ పోతుల - సీతపిన్ని, నాదెళ్ల అనురాధ - మౌనం రాగమైన వేళ!, జడా సుబ్బారావు - పగటి చూపు, సాగర్ల సత్తయ్య - తోడేళ్ళు, గన్నవరపు నరసింహమూర్తి - మంచితనం ఎంపికైనట్లు నిర్వాకులు గుడిపాటి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సాహితీ వార్తలు

జూన్ 2న 'గాజుపూలు' ఆవిష్కరణ

మణీందర్ గరికపాటి కవితా సంపుటి 'గాజుపూలు' జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జూన్ 2న ఖమ్మంలోని నాయుడిపేట బిబియం స్కూల్ నందు నిర్వహించనున్నారు. మువ్వా శ్రీనివారావు అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు ఆచార్య పులికొండ సుబ్బాచారి, వంశీకృష్ణ, గోపాల కృష్ణ, షుకూర్, హవీలా, కోంద్రు బ్రహ్మం పాల్గొంటారని నిర్వాహకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

డా. వాసా ప్రభావతి స్మారక కవితల పోటీ ఫలితాలు

దేశభక్తి - పురోగతి - జాతీయత ప్రధానాంశాలుగా పాలపిట్ట- వాసా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన డా. వాసా ప్రభావతి కవితల పోటీ ఫలితాలు వెల్లడించారు. మొదటి, రెండో, మూడో బహుమతులుగా శోకం లేని లోకం - నెల్లుట్ల రమాదేవి, రేపటి సూర్యోదయం కోసం - పల్లా రోహిణీకుమార్, అమృతోత్సవాల ప్రగతి స్ఫూర్తి - రాజా మానాపురం చంద్రశేఖర్ కవితలు ఎంపికయ్యాయి. వీటితో పాటు కరిపె రాజ్‌కుమార్, స్వప్న మేకల, అల్లాడి శ్రీనివాస్, దాసరి మోహన్, వేల్పుల రాజు, బొప్పెన వెంకటేష్, శ్రీకాంత్ బింగి, బి. కళాగోపాల్ కవితలు ప్రత్యేక బహుమతులకు ఎంపికయినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జూన్ 6న హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించే సభలో బహుమతులు అందజేయనున్నారు.

గ్రామీణ నేపథ్యంతో పాటు నిబద్ధత, సృజన శీలత, పరిశీలన కలిగిన కవి కొండి మల్లారెడ్డి. మానవ జీవన సంక్షోభంలోని పలు పార్శ్వాలను, విభిన్న కోణాలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తున్న కవి. మానవీయ విలువల కోసం పరితపిస్తున్న కవి. మల్లారెడ్డి ఉపాధ్యాయుడు, కవి, రచయిత, కథకుడు, అందమైన చేతిరాత నిపుణుడు, అంతకుమించి భావుకుడు. ఆయన ఇటీవల వెలువరించిన కవితా సంపుటి "ఇప్పడొక ఊరు కావాలి". 38 కవితలతో వెలువడిన ఈ కవితా సంపుటి వర్తమాన జీవన విషాదాన్ని విధ్వంసాన్ని, ప్రపంచీకరణ నీలి నీడలో గ్రామీణ జీవితాన్ని అతలాకుతలం చేసిన తీరును రికార్డు చేసింది. మానవ సంబంధాల కోసం ఆర్తితో తపన పడింది. పల్లెలన్నీ పట్టణీకరణ చెందుతున్న ఈ కాలంలో పల్లె జీవితం పికిలిపోయిన బట్టలా నిస్సారంగా యాంత్రికంగా మారిపోయి పల్లె వాసనలు కోల్పోతున్న సందర్భంలో కవి మదన పడుతున్నాడు.

తెలంగాణ జీవన దృశ్యం
"ఇప్పడొక ఊరు కావాలి"

- పప్పుల రాజిరెడ్డి, 6301395519

గ్రామీణ భారతంలో ఊరంటేనే వ్యవసాయం, పొలం, పెట్టుబడి, రాబడి, నష్టం, లాభం, ప్రకృతి వైపరీత్యాలు, కాయకష్టం, శ్రమదోపిడి, గిట్టుబాటు ధర లేకపోవడం. ఫలితంగా నిరసన ఉద్యమాలు రైతాంగ పోరాటాలు పాలకుల ఉదాసీనత రైతు ఆగ్రహం నిర్బంధాలు. ఇందులో మొదటి కవిత "నాగళ్ళకు నమస్కరిస్తూ". ఇందులో వేలాది మంది రైతులు ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో చేసిన ధర్నా నిరసనకు సంబంధించింది. రైతు ఉసురు ఊరకే పోదని హెచ్చరించింది. **గుప్పెడు గింజల్ని దోసిట్లోకి తీసుకొని / గుండె నిండా ఊపిరి పీల్చుకుంటున్నా/ పిడికెడు మట్టిని నోసట రాసుకొని / నా గళ్ళకు నమస్కరిస్తున్నా** అనే ఎత్తుగడతో ప్రారంభమై జల ఫిరంగుల్ని ముళ్ల కంచెల్ని దాటి నవశకానికి నాంది పలికిన రైతన్నల గుండె బలాన్ని అభినందించిన కవిత.

"తలకెత్తుకున్నందుకు" కవితలో జలాశయాలు, ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రాణానికి ప్రాణమైన ఊరు, పంట పొలాలు, ప్రకృతి వనరులు సర్వం కోల్పోతున్న నిర్వాసితుల నిరసన ఆక్రోశం ఆవేదన తాలూకు ప్రతిఘటన "గుడాటిపల్లి"లో ఎదురయింది. **కోల్పోయింది కొండంత/ రాల్చింది ఆవగింజంత/ రేపు కడుపు మసిలిన ఊర్లన్నీ / గుండె చెదరని గుడాటిపల్లి వెనకే** అనేది పాలకులకు హెచ్చరికగా మిగులుతుంది. **మీకు చేతులెట్లొచ్చే/ ఊరేగింపుల్లో ముందుండి తలకెత్తుకుని / మిమ్మల్ని పీఠం దాకా మోసుకుపోయిన వాళ్ళు** అంటాడు.


"డేంజర్ బెల్స్" కవితలో కార్పొరేట్ భూతం వికృత రూపం భయపెట్టిన తీరు సమస్త రంగాలను కబలించిన వైనం, ప్రపంచీకరణ విషపరిణామం పరివ్యాప్తమై చుట్టు ముట్టిన తీరు కనబడుతుంది. బకాసురుని ఆకలితో, పచ్చపురుగు ఆకుల్ని నాకేసిన తీరుతో, వేరు పురుగుతో, మిడతలు వాలిన పొలంలో జరిగిన బీభత్సంతో, పోల్చి ఒక వాతావరణాన్ని కవి మల్లారెడ్డి క్రియేట్ చేస్తాడు. **పండ్ల చెట్లు కూలిపోతాయి /పావురాల రెక్కలు తెగుతాయి/ పక్షులు ఉచ్చుల్లో విలవిల లాడుతాయి/ దూకుతున్న శివంగిలా కాకుండా / పాకుతున్న కొండచిలువలా** అనడంలో చాపకింది నీరు లాంటి కార్పొరేట్ వ్యాప్తిని అది ధ్వంసం చేసే తీరును వివరిస్తాడు.

ఇందులోని మరో అద్భుతమైన కవిత "పాండవులగుట్ట". 30 వేల ఏళ్ల నాటి ఆదిమానవుని ఆదిమ స్థావరం పరిణామ క్రమంలో ప్రకృతి మిగిల్చిన సాక్ష్యం ధ్వంసం అవుతున్న ఊరు ఆవాళ్లను ప్రకృతి పరిసరాలను, చిత్రాలను, శిలాతోరణాన్ని

కొందరి కోసం జరిగే అభివృద్ధి నమూనా అని సమర్థవంతంగా తిప్పి కొట్టిన ఆవేదన స్వరం గాలివాన. ప్రపంచీకరణ, సుడో అభివృద్ధి పర్యావరణ విధ్వంసం సామ్రాజ్యవాద విషపు నీడ గ్రామాల పట్టణీకరణ యాంత్రికత బంధ వియోగం కృతిమత్వం ప్రకృతి వనరుల కాలుష్యం ఇవన్నీ మనిషిని పీడిస్తూ పల్లెల్ని విధ్వంసం చేస్తున్న సమయంలో కవి కొండి మల్లారెడ్డి ఇప్పుడు ఒక ఊరు కావాలి అని కోరుకోవడంలో బలమైన వేదన కనబడుతుంది.

బండసోరికెల్లని ప్రాకృతిక సౌందర్యాన్ని సున్నపురాళ్ల నిక్షేపాలను కొండ చరియలు, వనమూలికలు అక్కడి సంపద "పాండవుల గుట్ట" ఎక్కుతు న్నప్పుడు అమ్మ పుట్టింటికి చేరుకుంటున్నట్టు కవి అనుభూతి చెందుతాడు.

మోకాలి మంటి బురదలో దేహాన్ని జలగలా సాగ దీసుకున్నా / బట్టాపొట్ట తప్ప బావుకున్నది ఏమీ లేకపోయినా/ చిరునామాకు ఒక ఊరు ఉన్నదని ధీమా/ మన్నులో మన్నైన వాళ్లు ఊర్లు ఖాళీ చేయమన్నప్పుడల్లా ఉరుకుతూనే ఉన్నాం/ ఇక తొవ్వలేదని తెలిశాక మిగిలేది ప్రతిఘటనే / వానపాములా మన్నులో మన్నై ఎడారి పొడుగునా బతుకీడ్చే బడుగు జీవుల జీవన దైన్యాన్ని "గాలివాన" కవితలో మల్లారెడ్డి వివరించారు. కొందరి కోసం జరిగే అభివృద్ధి నమూనా అని సమర్థవంతంగా తిప్పి కొట్టిన ఆవేదన స్వరం గాలివాన. ప్రపంచీకరణ, సుడో అభివృద్ధి పర్యావరణ విద్వంసం సామ్రాజ్యవాద విషపు నీడ గ్రామాల పట్టణీకరణ యాంత్రికత బంధ వియోగం కృతిమత్వం ప్రకృతి వనరుల కాలుష్యం ఇవన్నీ మనిషిని పీడిస్తూ పల్లెల్ని విధ్వంసం చేస్తున్న సమయంలో కవి కొండి మల్లారెడ్డి ఇప్పుడు ఒక ఊరు కావాలి అని కోరుకోవడంలో బలమైన వేదన కనబడుతుంది. వీరి కవితల్లో అనేక భావ చిత్రాలు దర్శనమిస్తాయి. మచ్చుకు కొన్ని ఉదాహరణలు... కసిగా కత్తి దూసిన గాలి/ ఖండ ఖండాలుగా నరుకుతుంది వాన చిలుకుల్ని /నింగి ముఖాన్ని కడిగిన మబ్బులు/ గుత్తులు గుత్తులుగా గూనదారలుగా వేలాడుతు న్నాయి /నదిగా అవతారం ఎత్తాక ఉత్తాన పతనాలు ఉంటాయి /ఉన్మత్తప్రవాహాలు ఉంటాయి /జకమొక రాయి మీద ఎగిసిపడుతున్న నిప్పురవ్వలా/ మౌనానికి భాష ఉంటుంది /అన్నం మెతుకులా మీ ఇంటిల్లిపాది పళ్ళెంలోకి నడిచి వచ్చిన వాళ్ళు బావుకత, అభివృద్ధి, శిల్పాల సమన్వయం సంయమనం, వస్తువుకు వొదిగే శిల్పం, కొండి మల్లారెడ్డి కవిత నిర్మాణ రహస్యాలుగా చెప్పవచ్చు.



దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@ gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

ప్రతి రంగంలో అమ్మాయిలు తమ సత్తా చాటుకుంటూనే ఉన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారు. అందుకు మరో నిదర్శనమే ఇటీవలి యూపీఎస్సీ పరీక్షా ఫలితాలు. మొదటి 25 స్థానాల్లో 14 మహిళలే సొంతం చేసుకున్నారు. అందులోనూ మన తెలంగాణ బిడ్డ ఉమాహారతి మూడో స్థానంలో నిలిచారు. చిన్నపాటి చేయూతనిస్తే ఆత్మవిశ్వాసంతో ఎంత ఎత్తుకైనా ఎదుగుతామని మళ్ళీ మళ్ళీ రుజువు చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా మొదటి నాలుగు ర్యాంకులు సాధించిన వారి అనుభవాలను ఈరోజు మానవిలో తెలుసుకుందాం

సివిల్స్‌లో... అమ్మాయిల తడాఖా



ప్రజా సేవకే అంకితం

ఇషితా కిషోర్... సివిల్ సర్వీసెస్ పరీక్షలో మొదటి స్థానం సాధించిన ఢిల్లీ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అయిన ఈమెకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుండి ఎకనామిక్స్ (హానర్స్) గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె, పొలిటికల్ సైన్స్ అండ్ అంతర్జాతీయ సంబంధాలు ఆప్షనల్‌గా తీసుకుని సివిల్స్‌కి అర్హత సాధించారు. 26 ఏండ్ల ఆమెకు ఇది మూడో ప్రయత్నం.

ప్రయాణం చాలా సుదీర్ఘమైనది

సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, చిత్తశుద్ధి ఉండాలి. సివిల్ సర్వీసెస్ అనే పెద్ద నిర్ణయం తీసుకుంటే తెలివితేటలు ఎంత ఉన్నా సరే చదువు కోసం గంటలు కేటాయించాల్సిందే. ఈ ప్రయాణం చాలా సుదీర్ఘమైనది. నేనైతే వారంలో 40-45 గంటలు చదువు కోసం కేటాయించాను. మీ లక్ష్యం చేరడం కోసం కష్టపడి పని చేస్తూ ఉండండి. ఈ పరీక్షకు చాలా స్థిరత్వం, క్రమశిక్షణ అవసరం. సమయాన్ని మాత్రం వృధా చేయవద్దు. ముఖ్యంగా మిమ్మల్ని మీరు ఇతరులతో పోల్చుకోండి. మీ వ్యూహాన్ని నిరంతరం పునఃపరిశీలించుకోండి. అదే మిమ్మల్ని విజయం వైపుకు తీసుకెళుతుంది' అంటారు ఇషితా.

కచ్చితంగా చెప్పలేను

సివిల్స్‌లో అర్హత సాధించడం కోసం ఎన్నో కష్టపడ్డాను. అందులో ఏది పని చేసిందో కచ్చితంగా చెప్పలేను. సీరియస్‌గా ప్రయత్నించి మాత్రం మెయిన్స్ పరీక్షలలో సాధన చేయడం. పాత ప్రశ్నపత్రాలను సేకరించుకోవడం, వార్తాపత్రికల నుండి నోట్స్ తయారు చేసుకోవడం, వాటిని సవరించుకోవడం నిరంతరాయంగా చేశాను. ఇవన్నీ నా విజయానికి సహాయపడ్డాయని నేను భావిస్తున్నాను' అని ఆమె ట్వీట్‌లో పేర్కొన్నారు.

రుణపడి ఉంటాను

తనను నిరంతరం ప్రోత్సహిస్తున్న తన కుటుంబ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. 'నేను రెండుసార్లు ప్రిలిమ్స్ క్లియర్ చేయనప్పటికీ ఇంట్లో నాపై నమ్మకంగా ఉన్నారు. ఎన్నో విధాలుగా సహకరించారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నా అభిరుచి పబ్లిక్ సర్వీస్‌పై ఉందని నేను భావించాను. పాలన, ప్రజా సేవకు నా సమయాన్ని కేటాయించాలనుకుంటున్నాను' అన్నారు.

తండ్రి భావాలను వదలకుండా...

ఇషితా తండ్రి సంజయ్ కిషోర్ ఎయిర్ ఫోర్స్ అధికారి. 2004లో కేవలం ఆరేండ్ల వయసులో ఇషికా తండ్రిని కోల్పోయింది. ఆమె తల్లి జ్యోతి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేసి పిల్లల్ని పెద్ద చేశారు. ఇషికా అన్నయ్య న్యాయవాది. "నేను ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌ను ఎంచుకున్నాను. ఉత్తరప్రదేశ్ కేడర్‌కు నా ప్రాధాన్యం ఇచ్చాను. నేను జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారిణిని. 2012లో సుబ్రోటో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాను" అని ఆమె చెప్పారు. కిషోర్ మహిళా సాధికారత, నిర్లక్ష్యానికి గురైన ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

"చిన్న వయసులోనే నాన్నను కోల్పోయాను. అయితే దేశానికి సేవ చేయాలనే నాన్న భావాలు నన్ను విడిచిపెట్టలేదు" అంటూ ఇషికా పంచుకున్నారు. బీహార్‌లోని పాట్నాకు చెందిన ఇషితా హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె లోధి రోడ్‌లోని ఎయిర్‌ఫోర్స్ బాల్ భారతి స్కూల్ విద్యార్థిని. ఇంటర్‌లో 97.25శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఆ తర్వాత బీఎస్సీ (ఆనర్స్) పూర్తి చేశారు.



పూర్తి మద్దతు ఇవ్వండి

ఉమాహారతి... సివిల్స్‌లో మూడవ ర్యాంక్ సాధించిన ఈమె మన తెలంగాణ బిడ్డ కావడం మనకు గర్వకారణం. నారాయణపేట జిల్లా ఎస్పీగా పని చేస్తున్న తన తండ్రి వెంకటేశ్వర్లు ప్రోత్సాహం, స్నేహితుల సహకారమే తనకు ఈ విజయాన్ని తెచ్చిపెట్టిందంటారు ఈమె. ఉమ తల్లి శ్రీదేవి గృహిణి. తమ్ముడు సాయి వికాస్. అతను 'ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్'కు ఎంపికయ్యాడు. ప్రస్తుతం బాంబేలో జాబ్ చేస్తున్నాడు. హైదరాబాద్ ఐఐటి నుంచి 2017లో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆమె సివిల్స్‌పై దృష్టి పెట్టారు. ఢిల్లీలో కోచింగ్‌కు వెళ్ళాను. కానీ అక్కడి కోచింగ్ తీరు ఆమెకు నచ్చ లేదు. ఏడాది తర్వాత తిరిగి వచ్చి సొంతంగా ప్రిపరేషన్ మొదలు పెట్టారు.

మంచి ఉద్యోగమే వచ్చేది

'గతంలో నాలుగు సార్లు పరీక్షలు రాశాను. కానీ అర్హత సాధించలేకపోయాను. నిజానికి ప్రతిష్ఠాత్మకమైన హైదరాబాద్ ఐఐటిలో చదివిన నాకు మంచి ఉద్యోగమే వచ్చేది. మా స్నేహితులు చాలా మంది విదేశాల్లో స్థిరపడ్డారు. ఆడపిల్ల కదా పెండ్లి చేసేయవచ్చు కదా అంటూ మా బంధువుల నుండి అమ్మానాన్నలకు ఒత్తిడి ఉండేది. ఆ సమయంలో నా కుటుంబ సభ్యులు నాకిచ్చిన సపోర్ట్ ఇంతా అంతా కాదు. నువ్వు సక్సెస్ అవుతావని అమ్మ, నాన్న చివరకు తమ్ముడు కూడా చెప్పేవాడు. నా స్నేహితులు కూడా సపోర్ట్ చేశారు. చివరకు అదే జరిగింది' అంటూ తనలోని భావాలను పంచుకున్నారు ఉమా.

ఉత్సాహంగా ఉండగలిగాను

గతం కంటే ఈసారి ప్రయత్నంలో పద్ధతి మార్చుకున్నానని ఆమె చెప్పారు. రోజూ ఏడెనిమిది గంటలు మాత్రమే చదువుకునేవారు. మిగిలిన సమయంలో బ్యాడ్మింటన్, యోగాతో పాటు తనకు ఇష్టమైన వంటలు చేసేవారు. ఇదే ఆమెను బ్యాలెన్సింగా ఉంచాయి. అదే పరీక్షల్లోనూ చూపగలిగారు. ప్రతి ఎగ్జామ్ రోజున ఒక ఉత్సాహభరిత, ఉద్విగ్నతతో కూడిన ఫీలింగ్ ఆవరించిందని ఆమె పంచుకున్నారు. బ్యాలెన్స్ చేసుకుంటూ అన్ని ప్రశ్నలనూ రాయగలిగానన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

మహిళలు, విద్య ఈ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. వీటిలో కింది స్థాయి నుంచి నాదైన ముద్ర సాధించాలన్నది లక్ష్యం. నాన్న ఉద్యోగ రీత్యా అనేక సార్లు హాస్టల్స్‌లో చదువుకునే పిల్లల్ని కలుసుకుని మాట్లాడేదాన్ని. వాటిని చూసిన తర్వాత అట్టడుగు వర్గాల్లో విద్య, మహిళల పురోభివృద్ధికి సంబంధించి ఏదైనా చేయాలని అనుకుంటున్నాను. తల్లిదండ్రులకు నాదొక మాట... మీ పిల్లల్లో పట్టుదల ఉంది అనుకుంటే నిర్లక్ష్యం చేయవద్దు. విజయం సాధించేవరకు ప్రోత్సహించండి. ఎప్పటికప్పుడు ధైర్యం నూరిపోయండి. ఆర్థికంగా కొంచెం బాగుంటే మరింత సపోర్ట్ ఇవ్వండి. నువ్వు విజయం సాధిస్తావని పదేపదే చెప్పండి. నా విషయంలో అదే జరిగింది' అంటున్నారు ఉమాహారతి.



చాలా సంతోషంగా ఉంది

స్మృతి మిశ్రా... ప్రస్తుతం ఢిల్లీలో లా చదువుతున్న ఆమె ఫలితాలు వచ్చిన వెంటనే తన తండ్రికి ఫోన్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ పరీక్ష అయిన యూపీఎస్సీ(యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పరీక్షలలో తాను నాల్గవ ర్యాంక్ సాధించినట్లు తండ్రికి చెప్పారు. స్మృతికి ఇది రెండవ ప్రయత్నం. ఆమె తండ్రి రాజ్‌కుమార్ మిశ్రా. ప్రయాగ్‌రాజ్‌కు చెందిన ఆయన బరేలీలో డీఎస్పీగా పని చేస్తున్నారు. అతను 1989లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా తన వృత్తిని ప్రారంభించాడు. ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో స్టేషన్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ వంటి వివిధ బాధ్యతలు చూశారు. ఇలా పదోన్నతులు పొందుతూ 2013లో ఇన్‌స్పెక్టర్‌గా, 2021లో డీఎస్పీగా మారారు. స్మృతి అన్నయ్య లోకేశ్ మిశ్రా ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఆమె తల్లి అనిత గృహిణి. IAS (ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) అధికారి కావాలనే స్మృతి ఆశయానికి ఆమె కుటుంబం మొత్తం మద్దతు ఇచ్చింది.

అన్నింటికీ దూరంగా ఉన్నాను

"ఈ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు నేను సోషల్ మీడియాను వదులుకున్నాను. బంధువుల్లో జరిగే ఎన్నో కార్యక్రమాలకు చాలా వరకు దూరంగా ఉన్నాను. చదువుపైనే దృష్టి పెట్టాను. నా మూడో ప్రయత్నంలో నాల్గవ ర్యాంక్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది' అని 25 ఏండ్ల స్మృతి అన్నారు. ఆగ్రాలోని సెయింట్ క్లెయిర్స్ స్కూల్లో 96.6శాతం మార్కులతో ఉన్నత పాఠశాల పూర్తి చేసిన ఆమె తన అన్నయ్యతో కలిసి నోయిడాకు వెళ్లి ఒక ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడే తన చదువు కొనసాగించారు. ఆమె మిరాండా హౌస్, డీయూ నుండి బీఎస్సీ (లైఫ్ సైన్స్)తో పట్టభద్రురాలయ్యారు.



స్వీయ అధ్యయనానికే ప్రాధాన్యం

గరిమా లోహియా... బక్సర్‌లోని వుడ్ స్టాక్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను అభ్యసించారు. ఆమె తండ్రి నారాయణ్ ప్రసాద్ లోహియా నాలుగేండ్ల కిందట మరణించారు. తండ్రి పోయిన తర్వాత తన లక్ష్యం సాధన కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. చివరికి ఈ విజయాన్ని సాధించగలిగింది. బక్సర్‌లోనే గరిమా కోచింగ్ తీసుకుంది. ఇంత మంచి ర్యాంక్ వస్తుందని ఊహించలేదని, కరోనా సమయంలో కోచింగ్‌కు వెళ్లలేకపోయానని, అందుకే ఆన్‌లైన్ కోర్సు శిక్షణ చేశానని ఆమె చెప్పారు.

గరిమా ఢిల్లీ యూనివర్సిటీ నుంచి కామర్స్‌లో పట్టభద్రురాలయ్యారు. ఆ సమయంలోనే ఆమె యుపీఎస్సీ కోసం ప్రిపేర్ మొదలు పెట్టి విజయం సాధించారు. ఆమెకు తల్లి, సోదరుడు, అక్క ఉన్నారు. 'నేను స్వీయ అధ్యయనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాను. జనరల్ నాలెడ్జ్ కోసం సోషల్ సైట్ల సాయం తీసుకున్నాను. ఈ పరీక్షలో ప్రిపరేషన్ చాలా కష్టంగా అనిపించింది. అంటే అర్థం మనం నిరుత్సాహపడాలని కాదు. మీకు సంతోషాన్ని కలిగించే వాటిని చేయండి, కుటుంబ సభ్యులతో ఉండండి, ధైర్యాన్ని పెంచుకోండి. నా విజయం క్రెడిట్‌ను మా అమ్మకే అందించాలనుకుంటున్నాను' అంటూ గరిమా పంచుకున్నారు.

ప్రజాస్వామ్య దేవాలయం

(మొదటిపేజీ తరువాయి)

ఆకాంక్షలను నెరవేర్చే అమృతకాలమని తెలిపారు. 21వ శతాబ్దపు నవ భారతం సమున్నత స్థాయి ఆత్మవిశ్వాసంతో ఉందన్నారు. బానిసత్వపు మనస్తత్వాన్ని విడిచిపెట్టిందన్నారు. ఈ కృషికి సజీవ చిహ్నంగా నూతన పార్లమెంట్ భవనం నిలుస్తోందన్నారు. సావర్కర్ జయంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు.

ప్రతి భారతీయునికి గర్వకారణం

నూతన పార్లమెంట్ భవనానికి వారసత్వ వాస్తు శిల్ప ఘనత ఉన్నాయని చెప్పారు. దీనిలో కళతోపాటు నైపుణ్యం కూడా ఉందని చెప్పారు. దీనిలో సంస్కృతి, సంప్రదాయాలతోపాటు రాజ్యాంగ గళం కూడా మిళితమైందని తెలిపారు. రానున్న 25 ఏండ్లలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. ఈ పాతికేండ్లలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్నారు. విజయం సాధించాలంటే తొలి షరతు విజయవంతమవుతామనే నమ్మకం ఉండటమేనని చెప్పారు. ఈ నూతన పార్లమెంట్ భవనం ఈ నమ్మకాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో ఇది నూతన ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. ప్రతి భారతీయుడి కర్తవ్య భావాన్ని మేలుకొలుపుతుందని తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ ఈ అమృత ఘడియల్లో దేశ ప్రతిష్ట పెరిగిందని, మన బలమైన భవిష్యత్తుకు ప్రజాస్వామ్యమే పునాది అని అన్నారు. అంతర్గత, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం మన పార్లమెంట్‌కు ఉందన్నారు. కొత్త పార్లమెంట్‌లో కొత్త ఆలోచనలు, మంచి సూత్రాలతో ముందుకు వెళ్దామని అన్నారు. మోడీ సారథ్యంలో రెండున్నరేళ్లలో కొత్త పార్లమెంటు నిర్మించడం చాలా సంతోషకరమని, ఇది ఒక మైలురాయి అని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.వీరితో పాటు ఎంపీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంట్ హాలులో సావర్కర్‌కు నివాళులు

కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవం రోజు విడి సావర్కర్ జయంతి సందర్భంగా పాత పార్లమెంట్‌లోని సెంట్రల్ హాలులో సావర్కర్ చిత్రపటానికి ప్రధాని మోడీ పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. మోడీతో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెరపైకి సర్కారు వైఖరి ఏచూరి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చింది అని ఏచూరి అందులో పేర్కొన్నారు. అలాగే, కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవం పైనా ఏచూరి ట్వీట్ చేశారు. 'నవ భారతదేశం' ప్రకటనతో 'పెద్ద ప్రచారం' మధ్య ప్రారంభోత్సవ వేడుక జరిగిందని ఆయన ఆరోపించారు. "ఈ నవ భారత ప్రకటన భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి, ప్రతిపక్ష పార్టీలు లేనప్పుడు వచ్చింది! భారతదేశంక్మ దేశం మరియు పౌరుడు. కొత్త భారతదేశం రాజా మరియు ప్రజా" అని ట్వీట్‌లో ఆయన పేర్కొన్నారు.

ప్రజల గొంతు నొక్కేస్తున్న 'అహంకార రాజు': రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

రాసుకొచ్చారు. అయితే, అంతకముందు పార్లమెంటును మోడీ ప్రారంభించిన వెంటనే రాహుల్ ట్వీట్ చేశారు. "పార్లమెంటు అనేది ప్రజల గొంతు! ప్రధాని పార్లమెంటు హౌస్ ప్రారంభోత్సవాన్ని ఒక పట్టాభిషేకంలా పరిగణిస్తున్నారు" అని అందులో రాసుకొచ్చారు.

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు కొమ్ము శ్రీను, కె.వి.రెడ్డి, నియోజకవర్గ నాయకులు అంగిరేకుల నరసయ్య, రామారావు, తోటకూర రాజు, గంగాధర్, పొన్నెకంటి సంగయ్య కృష్ణ, నాగేశ్వరరావు, పీరన్న సురేష్, కట్టెకోల వెంకన్న, తమ్మినేని వెంకట్రావు, రంజాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దమనకాండ

(మొదటిపేజీ తరువాయి)

సంగీతా పోగట్ సహా పలువురు రెజ్లర్లను పోలీసులు నిర్బంధించారు. ఆ సమయంలో వినేష్ తీవ్రంగా ప్రతిఘటించారు. మరోవైపు ఆమెకు రక్షణగా సంగీత కొద్దిసేపు రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. చివరికి పోలీసులు ఆందోళనకారులను ఈడ్చుకెళ్లి బస్సులలో ఎక్కించారు. పోలీసుల దుశ్చర్యపై రెజ్లర్లు మండిపడ్డారు. పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వినేష్ పోగట్ నిప్పులు చెరిగారు. ఒకవైపు ప్రధాని మోడీ నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తుంటే మరోవైపు తమకు మద్దతుగా వచ్చిన వారిపై పోలీసులు దాష్టీకం చెలాయించారని విమర్శించారు. పార్లమెంటుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఆమెను అడ్డుకొని బస్సులో తరలిస్తుండగా 'కొత్త దేశానికి అభినందనలు' అంటూ నినదించారు. జంతర్‌మంతర్ వద్ద నెల రోజులుగా జరుగుతున్న ఆందోళనను అణగదొక్కేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని సాక్షి మాలిక్ ధ్వజమెత్తారు. భారతీయ క్రీడల చరిత్రలో ఇది విచారకరమైన రోజని ఆమె వ్యాఖ్యానించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన గూండా బ్రిజ్ భూషణ్ పార్లమెంటులో కూర్చుంటే దేశం కోసం పతకాలు సాధించిన తమను రోడ్లపై ఈడ్చుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'మన ఛాంపియన్ల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో చూడండి. మమ్మల్ని ఈ ప్రపంచమంతా చూస్తోంది. దేశానికి పతకాలు తేవడమే నేరమా? అయితే మమ్మల్ని ఉరితీయండి' అని అన్నారు. 'మేము శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తుంటే మహిళలు అని కూడా చూడకుండా ఎలా దౌర్జన్యం చేస్తున్నారో చూడండి. న్యాయం కోసం పోరాడుతుంటే మాకు తీవ్రమైన అన్యాయం చేశారు' అని ఒలింపియన్ బజరంగ్ పునియా విలేకరులతో అన్నారు. రెండు వేల మంది మద్దతుదారులను పోలీసులు నిర్బంధించారని, ఎక్కడ చూసినా నియంతృత్వం కొనసాగుతోందని విమర్శించారు. 'ఏ ప్రభుత్వమైనా దేశ ఛాంపియన్లను ఇలా చూస్తుందా? మేము ఏం నేరం చేశాం?' అని ప్రశ్నించారు. పోలీసులు చెదరగొడుతుండగా సాక్షి మాలిక్ భర్త, రెజ్లర్ సత్యవ్రత్ కడియన్, మరో రెజ్లర్ జితేందర్ కిన్హాలు 'ఇంక్విలాబ్



జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. పోలీసులు రెజ్లర్లను అరెస్ట్ చేసి తొమ్మిది బస్సులలో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. బజరంగ్‌ను మయూర్ విహార్ సమీపంలోనూ, సాక్షిని బురారీలోనూ, వినేష్, సంగీతలను కల్కాజీలోనూ పోలీస్ స్టేషన్లలో ఉంచారు. కొందరు ఆందోళనకారులను తిక్రీ సరిహద్దు వైపుకు తరలించారని తెలిసింది. రెజ్లర్ల శిబిరం వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు, హోర్డింగులు, టార్పాలిన్ పట్టాలు, వెదురు కర్రలు, తాళ్లు, ఇతర సామగ్రిని పోలీసులు తొలగించారు. ఆ ప్రదేశాన్ని మొత్తం ఖాళీ చేయించారు. అంతేకాదు... శిబిరం వద్ద ఉన్న మువ్వన్నెల జెండాను కూడా తీసేశారు. రెజ్లర్లు ఉపయోగించిన మంచాలు, పరుపులను సైతం బయటికి తరలించారు. శాంతిభద్రతలను కాపాడేందుకే రెజ్లర్లను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రెజ్లర్ల ఆందోళన నేపథ్యంలో వేలాది మంది పోలీసులను మోహరించారు. పలు ప్రాంతాలలో బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. సింఘూ, టిక్రీ, ఘాజీపూర్ సహా ఢిల్లీ సరిహద్దులలో భద్రతను కట్టుదిట్టం చేశారు. దేశ రాజధానిలోనూ, సరిహద్దు ప్రాంతాలలోనూ గస్తీని ముమ్మరం చేశారు. రెజ్లర్లకు మద్దతుగా భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నేత రాకేష్ తికాయత్, పలువురు రైతులు ఘజియాబాద్ సరిహద్దు వద్దకు చేరుకున్నారు. అయితే వారిని నగరంలోకి అనుమతించలేదు. తాను జంతర్‌మంతర్ వైపు వెళుతుంటే పోలీసులు అడ్డుకున్నారని, అయినప్పటికీ తమ నిరసన కొనసాగుతుందని తికాయత్ చెప్పారు. ఈ ఉద్యమం విజయవంతమైందని, తమ తదుపరి కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాగా హర్యానా రాష్ట్ర బీకేయూ అధ్యక్షుడు గుర్నామ్ సింగ్ చదూనీ సహా పలువురు రైతు నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం రెజ్లర్లు గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. గత వారం వారు వేలాది మంది మద్దతుదారులతో కలిసి జంతర్‌మంతర్ నుండి ఇండియా గేట్ వరకూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ నెల 19న బంగ్లా సాహెబ్ గురుద్వారా వరకూ భారీ ప్రదర్శన జరిపారు. ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో బ్రిజ్ భూషణ్‌పై గత నెల 28న రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యా తీసుకోలేదు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బ్రిజ్ భూషణ్ హాజరయ్యారు. ఆయన చివరి వరుసలో కూర్చొని ఇతర నేతలను పలకరిస్తూ కన్పించారు. అయితే చాలా మంది ఆయనను తప్పించుకొని తిరిగారు.

పోరాటం కొనసాగుతుంది: రెజ్లర్లు

పోలీసుల చర్యతో సమ్మె ముగియదని, జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహం కొనసాగుతుందని, భారత్ నిరంకుశ దేశం కాదని సాక్షి మాలిక్ పేర్కొన్నారు. రైతు సంఘాలు, ఖాప్ నేతలు త్వరలో సమ్మెను ప్రకటించనున్నారు. రెజ్లర్ భజరంగ్ పునియా మాట్లాడుతూ 'మమ్మల్ని కాల్చండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐద్వా ఖండన

మోడీ ప్రభుత్వం సాగిస్తున్న అణచివేతను ఐద్వా తీవ్రంగా ఖండించింది. మహిళా సమ్మాన్ పంచాయితీకి వెళ్తున్న వారిని కొత్త పార్లమెంట్ భవనం వద్ద నిర్బంధించడం దాని నిరంకుశ ముఖాన్ని వెల్లడిస్తోందని పేర్కొంది. ఉద్యమానికి మద్దతుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న మల్లయోధులు, కార్యకర్తలందరికీ ఐద్వా సంఘీభావంగా నిలుస్తుందని తెలిపింది.

రెజ్లర్లకు 1,150కిపైగా ప్రముఖులు మద్దతు

గత 36 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు దేశంలోని ప్రముఖులు మద్దతు తెలిపారు. ఈ మేరకు 1,150కిపైగా మేధావులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, మాజీ సివిల్ సర్వీస్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు తదితరులు మద్దతు తెలిపారు.

రెజ్లర్లపై కేసులు..: భారత పార్లమెంట్ నూతన భవనం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన రెజ్లర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లర్లు, చట్టవిరుద్ధమైన సమావేశాల నిర్వహణ, ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడం తదితర ఆరోపణలపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

సిగ్గుచేటు : సీపీఐ(ఎం)

మోడీ ప్రభుత్వం చర్య సిగ్గుచేటని సీపీఐ(ఎం) పేర్కొంది. రెజ్లర్లు, ఐద్వా నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారని పేర్కొంది. ప్రజాస్వామ్యం అంటే గొప్ప భవనాలు, ఆడంబర ప్రసంగాలు కాదని, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, స్వేచ్ఛలను గౌరవించడమని సీపీఐ(ఎం) పేర్కొంది. మోడీ ప్రభుత్వం కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించి ఉండవచ్చని, కానీ ఢిల్లీ పోలీసులతో ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుందని తెలిపింది.

బ్లాక్ డే : ఎస్కేఎం

ప్రజాస్వామ్యానికే బ్లాక్ డే అని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పేర్కొంది. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేయడం సిగ్గుచేటని విమర్శించింది. మల్లయోధులు, రైతులు, మహిళలపై నిరంకుశ దాడిని ఎస్కేఎం ఖండించింది. ప్రజాస్వామ్య నిరసనల అణచివేతను ఆపాలని, అరెస్టు చేసిన నిరసనకారులందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఎస్కేఎం మద్దతుతో మహిళా రెజ్లర్లు పిలుపునిచ్చిన ప్రజాస్వామ్య నిరసనను అడ్డుకోవడానికి నరేంద్ర మోడీ నేతృత్వంలోని పిరికి బీజేపీ ప్రభుత్వం సరిహద్దులను మూసివేసిందని విమర్శించారు. చాలా మంది కార్యకర్తలను అరెస్టు చేసింది. అనేక మందిని గృహ నిర్బంధంలో ఉంచింది. రైతులు, మహిళలు ఢిల్లీకి రాకుండా సరిహద్దులు మూసేశారని విమర్శించారు. ఇది బీజేపీ మహిళా వ్యతిరేక, అప్రజాస్వామిక స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని, లైంగిక వేధింపుల ఆరోపణలకు గురైన వ్యక్తులను రక్షించడానికి వారు ఎంత నీచంగా దిగారని విమర్శించింది. ఇది ప్రధాని బేటీ బచావో నినాదాన్ని ఎత్తి చూపుతుందని ధ్వజమెత్తారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి శిక్షించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని, మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎస్కేఎం హెచ్చరించింది.

కాటన్ మిల్లులు కనుమరుగు

(మొదటిపేజీ తరువాయి)

కోల్పోయి రోడ్డున పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. బడా కార్పొరేట్ల కోసం పరితపిస్తున్న ప్రభుత్వాలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమల గురించి పట్టించుకోని దుస్థితి నెలకొంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 50కి పైగా కాటన్ మిల్లులు జిన్నింగ్ మిల్లులు, సుమారు 30 విత్తన కంపెనీలు నడుస్తున్నాయి. ఈ 80 మిల్లులకు గాను ఇప్పటికే సగం మూతబడ్డాయి. నాగర్ కర్నూల్‌లో రెండు, కల్వకుర్తిలో ఐదు, అచ్చంపేటలో ఒక జిన్నింగ్ మిల్లు మూతపడే దశకు వచ్చాయి. ఇప్పటికే 10 జిన్నింగ్ మిల్లులకు పైగా అమ్మకానికి పెట్టేందుకు యాజమాన్యాలు సిద్ధమవుతున్నాయి.


చేనేత జిల్లా అయిన గద్వాల జిల్లాలో జిన్నింగ్ మిల్లులు అత్యధికంగా ఉన్నాయి. వాటి ద్వారా ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి లభిస్తోంది. దాంతో ఇక్కడ వ్యాపారాలు బాగా విస్తరించాయి. విత్తన పత్తితోపాటు దూది పత్తి ఈ ప్రాంతంలో దిగుబడి బాగా వస్తుండటంతో ఇక్కడి కాటన్ పరిశ్రమలు గతంలో లాభాలతో కొనసాగేవి. రోజుకు రెండు షిఫ్టుల్లో కూలీలు పనిచేసేవారు. కానీ నేడు పత్తి దిగుబడి తగ్గడంతో మిల్లులు నడవక కూలీలు వీధిన పడ్డారు. వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 17 జిమ్మింగ్ బిల్లులు ఉన్నాయి. వర్షాలు అనుకూలంగా వచ్చి సరైన దిగబడి వస్తే సెప్టెంబర్ వరకు మిల్లులు నడవాలి. ఈసారి జనవరి నాటికే మిల్లులు ఆగిపోయాయి. ఇంద్రకల్ దగ్గర ఉన్న జగదాంబ కాటన్ మిల్‌లో పత్తి లేక ధాన్యాన్ని నిల్వ చేశారు. 70 వేల బెల్ల దిగుబడి రావాల్సి ఉండగా ఈసారి కేవలం 6000 బేల్లు మాత్రమే వచ్చాయి. పత్తి సాగు పెరిగినా దిగుబడి తగ్గడంతో అటు రైతులు ఇటు కాటన్ మిల్లుల యాజమాన్యాలు నష్టపోతున్నారు.

ఈ మిల్లులో ఏటా 150 మంది కార్మికులు ఉండాల్సి ఉండగా 8 మంది మాత్రమే పని చేస్తున్నారు. మిగతా వారంతా హైదరాబాద్‌లో అడ్డా కూలీలుగా మారారని తెలుస్తోంది. వనపర్తి కాటన్ మిల్లుల పరిస్థితి ఇదే. ప్రభుత్వం ఆదుకోకపోతే పరిశ్రమలన్నీ మూతబడి ఉపాధి లేకుండా పోతుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకనే మూత

కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు మడుగు లొత్తుతున్న ప్రభుత్వాలు చిన్న, మధ్యతరహా పరిశ్రమల గురించి ఏమాత్రం ఆలోచించడం లేదు. కరోనా ప్రభావం చిన్న మధ్యతరహా పరిశ్రమలపై తీవ్రంగా పడటంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిశ్రమలను కాపాడేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. వరుసగా పరిశ్రమలన్నీ మూతపడటంతో జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ సహకరిస్తుందని, స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు అంటూ ఊదరగొట్టడం తప్ప ఆచరణలో మాత్రం పట్టించుకోని పరిస్థితి. దాంతో ఉపాధిపై తీవ్ర ప్రభావం పడింది. ఇప్పటికైనా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు మూతపడిన పరిశ్రమలన్నింటినీ తెరిపించాలని పలువురు కోరారు.

మాకు బతుకు తెరువు లేకుండా పోయింది



మేము పదేండ్లుగా కాటన్ మిల్లులో పనిచేస్తున్నాం. బీహార్ నుంచి వచ్చిన మాకు మిల్లులే ఉపాధి చూపించాయి. ఇప్పుడు కాటన్ మిల్లులో పత్తి లేకపోవడం వల్ల మాకు పని లేకుండా పోయింది.

– లక్ష్మణ్, కాటన్ మిల్లు కూలీ

విద్యార్థుల్లో నైపుణ్యత పెంపునకు క్రీడలు దోహదం



నవతెలంగాణ-వనస్థలిపురం

విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని వనస్థలిపురం డివిజన్ పరిధి హుడా కాలనీ ఫేస్టు అధ్యక్షుడు ఆనంద్ రాజ్ అన్నారు. ఏప్రిల్ 24 నుంచి మే 28 వరకు వనస్థలిపురం క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో18 సమ్మర్ క్యాంపు 2023 నిర్వహించారు. ఈ క్రికెట్ అకాడమీలో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం బహుమతుల ప్రదాన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, పోచమ్మతల్లి దేవాలయం అధ్యక్షులు పాల్గొన్నారు. మూడు టీములుగా విభజించి సమ్మర్ ప్రీమియర్ మ్యాచ్‌లను నిర్వహించి ఈ టోర్న మెంట్‌లో విజేతలకు హుడా కాలనీ అధ్యక్షుడు ఆనంద్‌రాజ్, పోచ మ్మతల్లి దేవాలయం కమిటీ అధ్యక్షుడు కే.రాములు, లచ్చిరెడ్డి, జేఎస్ హాస్పిటల్ నిర్వా హకులు డాక్టర్ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ విజేతలను అభినందించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో కోచ్‌లు సహకారం అందజేసినందుకు వారిని వక్తలు అభినందించారు.

నవతెలంగాణ 6
ఎల్బీనగర్
సోమవారం 29 మే 2023

రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన భరత్ గురూజీ



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యస్.రెడ్డి డివిజన్ చెందిన శ్రీగురు పీఠాధిసులు సత్య డాక్టర్ భరత్ గురూజీ ఆదివారం నల్లగొండ జిల్లాలోని నార్కెట్‌పల్లి దగ్గరలో గల చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యాక్రమానికి ఆలయ ప్రముఖులు, ఆలయ ధర్మ కర్తలు గురూజీని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి అన్నపూర్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విజ యలక్ష్మి, సాయినాథన్ గౌరి, సాయి మానస పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం





- పనామా చౌరస్తాకి ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వనస్థలిపురం

తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారకరామారావు శతజయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం కమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు అనిల్ చౌంరి నేతృత్వంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పనామా చౌరస్తా వద్ద ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ మనవడు చైతన్య కృష్ణ సమక్షంలో ఎమ్మెల్యే పనామా చౌరస్తాను ఎన్.టీ.ఆర్.చౌరస్తాగా మారుస్తూ నామకరణం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న ఎల్.బి.నగర్ నుంచి ఆరు వరసల రోడ్డు మంజూరైనట్లు, రోడ్డు పనుల్లో భాగంగా పనామా దగ్గర ఉన్న ఎన్.టీ.ఆర్.విగ్రహం తొలగించాల్సిన వస్తే గనుక ఎన్ని అవాంతరాలు వచ్చిన దగ్గరుండి పెద్ద విగ్రహం చేయిస్తాను అని హామీ ఇచ్చారు. అలాగే దుర్గ విలాస్ దగ్గర నుంచి డి మార్ట్ వరకు నూతన ఫ్లై ఓవర్ మంజూరైనట్లు, ఫ్లై ఓవర్ కింద అందమైన వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేసి,దాని కింద స్వర్గీయ ఎన్.టీ.ఆర్ విగ్రహం ఏర్పాటు చేయిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్,యలమంచిలి భాను ప్రసాద్,నూతి శ్రీనివాస్ రావు,కర్నాటి కృష్ణా మూర్తి,బాలాజీ నాథ్,దొడ్డ రఘు,యూ.వి.ఎన్.బాబు,గడింపర్తి గోవర్ధన్,బోళ్ల శ్రీకాంత్,ముప్వ సతీష్,వెంపటి నరసింహ రావు,మండవ హితేష్,వేముల పృథ్వి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా వనస్థలిపురం కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తా (పనామాచౌరాస్తా) వద్ద పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామరమణారెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ముద్దగౌనిలక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కమ్మ సేవా సంఘం ప్రతినిధులు దొడ్డా రఘురామ్, బొల్లినేని రాజేష్, ఉప్పలపాటి రాజా, పరుచూరి రాజేంద్ర ప్రసాద్, వలేటి సాంబయ్య చల్ల ప్రసాద్, దుబాయ్ రాజా, పాలడుగు ప్రసాద్, వేణు,పరుచూరి ప్రవీణ్, నూతి శ్రీనివాసరావు, ప్రసాద్, గాడిపర్తి రాధాకృష్ణ, తోకల మాధవరావు, చల్లా వెంకటరత్నం, గోవర్ధన్ చౌదరి, సూరా వెంగళరావు బిఎస్‌రెడ్డి నగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షులు గద్దెవిజయ్ నేత, నాయకులు పంగ శ్యామ్ కుమార్, కత్తుల రాంబాబు, యం యస్ కుమార్, ఉమా శ్రీనివాస్, కాయల నాగరాజు ముదిరాజ్, జువ్వగాని రాజు గౌడ్ , చెన్నగోని మదన్ గౌడ్, యస్ కె మహ్మద్, హరిప్రసాద్, పండాల రాజశేఖర్ గౌడ్, పాశం శ్రీకాంత్, పద్మనాయిా ,పల్లె కృష్ణ గౌడ్ , నీళ్ల అశోక్ గౌడ్ , సూరిబాబు, తిరుమల రెడ్డి , వీరన్న యాదవ్, జాఫర్ భాయ్ ,ఖాజా శ్రీనివాస్ , విశాల్ , రేవతి, స్వప్న, వాణీ, బోదాసు పెంటయ్య, శ్రీనివాస చారి , సల్వా చారి,యాదగిరి, నరసింహా గౌడ్ తదితరులున్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నేతలు నివాళులు

నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఆదివారం పనామా చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బియన్‌రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి లు పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, నాయకులు , శ్రీకాంత్, గోవర్ధన్, రాజు, తిరుపతి రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ- సిటీబ్యూరో :

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారమతీపెట్ గ్రామంలో సుప్రజ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు సుప్రజ హాస్పిటల్ ఎండీ సిగా విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్ర పంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జీవితం బిజీగా ఉండి తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ వహిస్తున్నారన్నారు. జీవితం చాలా విలువైనది ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. సుప్రజ హాస్పిటల్‌లో అనుభవం ఉన్న డాక్టర్లు, అన్ని రకాల వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తారమతి పెట్ గ్రామ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ ఉప సర్పంచ్ గోశిక నరసింహ ఎం.పి.టి.సి చేగురి వెంకటేష్ కార్పొరేట్ జి.ఎంసీగా అజయ్‌కుమార్‌గౌడ్, మేనేజర్ సిగా సరితా జిఎం రాజేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-నాగోల్

ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెండ్లికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులు విరాళంగా అందించి చేయూతనిచ్చారు. మెదక్ జిల్లా, గజ్వేల్ పట్టణ వాసి, నిరుపేద కుటుంబం, లంబాడ కమ్యూనిటీకి చెందిన రమేష్ కూతురు వర్షిణి వివాహం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్తను వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారికి మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందించి ఆదుకున్నారు. ఈ సహాయం అన్ని కులాలకు చెందిన నిరుపేద కుటుంబాల వారికి విరాళంగా సహాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ఆత్మగౌరవ భవనాలు

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అన్ని కులాల, మతాల వారికి ఆత్మగౌరవ(కుల సం ఘ) భవనాలు నిర్మాణాలు చేపట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 31న ఉదయం 10:30 కు ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గోపనపల్లిలో దాదాపు పది ఎకరాలలో రూ.12కోట్లతో నిర్మించిన బ్రాహ్మణ సదనం ప్రారం భించినున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బ్రాహ్మణ పెద్దలు, బ్రాహ్మణ బంధువులందరూ కుటుంబ సమేతంగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో అనురాధ, అన్నపూర్ణ, విజ యలక్ష్మి, శ్యాంసుందర్రావు, నారాయణరావు, లక్ష్మి,ఉష, రూపేష్ కుమార్, జై శ్రీమన్నారాయణ, వంశీ పాల్గొన్నారు.

మృగశిర సందర్భంగా ఫెస్టివల్-2023 చేపల ఆహార మేళా



నవతెలంగాణ-సంతోష్‌నగర్

హైదరాబాద్‌లో మృగశిర కార్తె సందర్భంగా 3రోజుల పాటు (జూన్8,9,10) తేదీల్లో ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్-2023 చేపల ఆహార మేళా నిర్వహిస్తున్నట్టు ఆదివారం హైదరాబాద్ జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. చరిత ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్టీఆర్ గ్రౌండ్‌లలో (కళాభారతి) వేదికగా నిర్వహి స్తున్న ఈ ఫెస్టివల్‌లో వివిధ రకాల చేపలు, రొయ్యలు, పీతలు,ఇతర ఆహార ఉత్పత్తుల వంటకాలు నగర ప్రజలకు అందుబాటులో ఉంటాయని, ఇప్పటికే దాదాపు 50 మంది మహిళలకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం ఆండ్ హెూటల్ మేనేజ్‌మెంట్‌లో చేపట వంటకాల తయారీలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని 30 మంది మహిళల సహకార సంఘంలోని సభ్యులు పలు రకాల వంటకాలు ఫిష్ ఫ్రై, ప్రాన్స్ ఫ్రై, ఫిష్ బిర్యాని, ప్రాన్స్ బిర్యానీ, హెూల్ ఫిష్ ఫ్రై, ఆపోలో ఫిష్, ఫిష్ పకోడీ ఇతర రకాల చేపల వంటకాల విక్రయాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు 40 స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయాలు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఆక్వేరియా నిర్వాహకులు, ప్రైవేటు ఔత్సాహిక వ్యక్తులకు కూడా స్టాల్స్ అవకాశం ఉంటుందని, ఒక స్టాలు విజయ డైరీ ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయాలు ఉంటాయని, స్టాల్స్ బుకింగ్ కోసం హైదరాబాద్ జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

సొంత నిధులతో పార్కును తీర్చిదిద్దుకోవడం అభినందనీయం


- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

ప్రభుత్వ నిధులకు ఎదురు చూడకుండా సొంత నిధులతో శిథిలావస్థలో ఉన్న పార్కును చక్కగా తీర్చిదిద్దుకోవడంతో నాగోలు డివిజన్లోని ఇంద్రప్రస్థ కాలనీ సంక్షేమ సంఘాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభినందించారు. ఆదివారం ఇంద్రప్రస్థకాలనీలో పునః నిర్మాణం చేపట్టిన గాంధీ పార్కు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి కాలనీలో పార్కులు తప్పనిసరి అవసరం ఉందని, స్థలాలు లేకపోవడంతో సాధ్యం కాలేకపోతుందని అన్నారు.నాగోల్ ప్రాంతంలో చక్కటి క్రీడా మైదానం, సీనియర్ సిటిజన్ భవనం, మహిళా భవన నిర్మాణాలు చేపట్టేందుకు శివారులో 4 ఎకరాల స్థలం ఉన్నట్టు తెలిసిందని దాని సాధించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్య క్రమంలో నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురే oదర్ యాదవ్, బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పా టి చిరంజీవి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గాయ త్రి దేవి ,కార్యదర్శి హరిబాబు, మాజీ అధ్యక్షుల అల్లూరి వెంకటేశ్వరరావు ల తోపాటు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే మాతృమూర్తి దశదినకర్మకు హాజరైన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నాగోల్

ఆదివారం రంగారెడ్డి జిల్లా ఎలిమినేడ్ గ్రామంలో జరిగిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మం చిరెడ్డి కిషన్‌రెడ్డి మాతృమూర్తి పద్మ దశదిన కర్మ కార్యాక్రమానికి ముఖ్య మంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ,ఉప్పల్ ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన పద్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

సీపీఐ ప్రజా గర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తుర్కయాంజల్

కొత్తగూడెంలో జూన్ 4న జరుగుతున్న సీపీఐ ప్రజ గర్జన గోడపత్రికను భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)తుర్కయంజాల్ మున్సిపాలిటీ స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. మున్సిపాలిటీ సీపీఐ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై తెలంగాణ వ్యాప్తంగా వందలాది యాత్రలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో" ప్రజాగర్జన" బహిరంగ సభ జరుగుతుందని అన్నారు.ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజతో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకటరెడ్డి, గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్ పల్లపు శివకుమార్,జనార్దన్, డి యాదయ్య, నారాయణ, ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, కోట్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దుదాం



- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ సహకారంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దటానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న 01,14, 20,21,23,28,29,30,32 డివిజన్లలో రూ.4 కోట్ల 22 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి మంత్రి శ్రీకారం చుట్టి శంకుస్థాపన చేశారు.మంత్రి మాట్లాడుతూ అన్ని డివిజన్లలో అభివృద్ధి ధ్యేయంగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ, మంచినీటి పైప్‌లైన్ కమ్యూనిటీ హాల్, వైకుంఠధామాల నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మం జూరు చేసి అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పార్టీలకు అతీ తంగా అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్ర హీం శేఖర్, కార్పొరేటర్లు సూర్లగంటి అర్జున్,పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, బీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కి మమత కృష్ణారెడ్డి, జేనిగ భారతమ్మ, నాదర్ గుల్ సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు అధికారులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నాగోల్

రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఎన్నికలను ఆదివారం నాగోలులోని అరుణోదయ కాలనీలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు పద్మ నాభం, లక్ష్మారెడ్డి, విశ్వాసులు ఎన్నికల అధికారులుగా కొనసాగి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. సంక్షేమ సంఘం లో 438 మంది సభ్యులుగా ఉండగా 168 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు ,సంయుక్త కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగతా వారిని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టీ వెంకటేశ్వర్లు ,సంయుక్త కార్యదర్శిగా డి శ్రీనివాసరావు, కోశాధికారి రవి గోలి , ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కృష్ణయ్యలు, ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పద్మనాభం, లక్ష్మారెడ్డి ,విశ్వాసులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ప్రదీప్ రెడ్డి ,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విభేదాలను ఎన్నికల వరకే పరిమితం చేసి అందరి సమిష్టి కృషితో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అభివృద్ధికి కష్టపడతామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తమ రెండేండ్ల కాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సంఖ్యను మరింత పెంచి సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు నాగిరెడ్డి, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- నెలసరి విషయంలో అమ్మాయిలకు చైతన్యం కల్పించాలి
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్:

మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యక్తిగత పరిశుభ్రతపై బాలికలు మరింత శ్రద్ధ పెట్టాలని, పీరియడ్స్ అనేవి అత్యంత సహజసిద్ధమైన ప్రక్రియ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీ దవాఖాన యందు కౌమార బాలికలలో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, బైటింటి శారదా ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూసరైన అవగాహన లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతలో లోపాలు ఏర్పడతాయని, తద్వారా అనేక ప్రమాదకరమైన వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం మహిళలకు భద్రత అందించడంతో పాటు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,హాస్టల్స్ లో కూడా బాలికల కోసం ఉచితంగా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు తమ జీవిత కాలంలో ఎదుర్కొనే ప్రధాన సమస్య అయిన రుతుస్రావం(పీరియడ్స్)పై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి, మేయర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... మహిళా కార్పొరేటర్ల సూచనల మేరకు నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, పబ్లిక్ టాయిలెట్స్ మొదలైన ప్రదేశాలలో బాలికలు, మహిళలల కోసం శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మెషిన్‌తోపాటు ఇన్సినేటర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పు కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ను పరిశుభ్రమైన నగరంగా నిలపాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అవసరమైతే మహిళల కోసం మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, కార్పొరేటర్లు ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బచ్చ రాజు, నాయకులు ఈశ్వర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ జానకి, డాక్టర్ భార్గవి, సీనియర్ నర్స్ మోనిక, ఆశా వర్కర్స్ విజయలక్ష్మి, జ్యోతి షాహీదా, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం : మర్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆది వారం మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, తన ప్రతిభను వెలికి తీసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. క్రీడలు మానసిక , శారీరక ఉల్లాసం అందించడమే కాకుండా మంచి గుర్తింపు తీసుకువస్తాయన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు ద్వితీయ బహుమతిగా 25 వేల నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో క్రీడాకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి , రాంరెడ్డి ,తిరుమలరెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాజు, టోర్నమెంట్ ఆర్గనైజర్ ఆర్ వంశీ, వినోద్,వై. వంశీ, శ్రీకాంత్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భట్రాజు యువజన విభాగం శ్రేయస్సుకు కృషి

- యువజన విభాగం అధ్యక్షుడు చక్రహరి పురేందర్



నవతెలంగాణ-తుర్కయాంజల్

భట్రాజు రంగారెడ్డిజిల్లా యువజన విభాగం శ్రేయస్సు కోసం కృషి చేస్తానని నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన చక్రహరి పురేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఇంజపూర్‌లోని భట్రాజు సంఘ భవనంలో యువజన, మహిళ విభాగం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం చదువులో ఉత్త మ ప్రతిభ కనబరిచిన 18 ఇంటర్ విద్యార్థులను ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామ న్నారు. సంఘం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

నూతన కార్యవర్గం: తెలంగాణ రాష్ట్ర భట్రాజుసంఘ తూర్పు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా చక్రహరి పురెందర్ భట్, ప్రధాన కార్యదర్శిగా బాహటం వెంకట స్వా మి రాజు, మహిళావిభాగం అధ్యక్షురాలుగా సరస్వతి వెంకట లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా సరికొండ రుద్రాణి లను ఏకగ్రీవం గా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో తూర్పు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోల్లేపల్లి జగన్ మోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ రాజు, గౌరవ అధ్యక్షులు మురళీధర్ రాజు, రాష్ట్ర భట్రాజు సంఘ అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రధానకార్యదర్శి ప్రతుకంతం పూర్ణచందర్ రాజు, తెలంగాణ భట్రాజు సంఘం యువత నర్సింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 7
మల్కాజిగిరి
సోమవారం 29 మే 2023

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. 99 కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా పరీక్షలు నిర్వహించారు. నగరంలో మొత్తం 45,611 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఉదయం 27,458 మంది హాజరయ్యారు. 18,153 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 27,132 మంది హాజరు కాగా 18479 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పరిశీలించారు. అంతకుముందు ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ను ఓపెన్ చేసి రూట్ ఆఫీసర్, లైజన్ అధికారులకు ప్రశ్నాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సూర్యలత, యూపీఎస్సీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మిగడ్డలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి 100 వసంతాల కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి తారక రాముని అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు నీరుకొండ సతీష్ బాబు, బజారు హేమంత్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, పరంధామయ్య, బోళ్ల వెంకటేష్, శ్రీనివాస్, రాంబాబు, కె ఎస్ ఎన్ రావు, మౌలాలి, రమేష్, రవీంద్ర, సారథి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



- శ్రీ గణేష్ చేస్తున్న సామాజిక సేవలు హర్షణీయం : మర్రి రాజశేఖర్ రెడ్డి
- కీడల వల్ల స్నేహభావం : శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ గణేష్ ఆదివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఎస్‌జీఎఫ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువకులను క్రీడాకారులను ఉత్సాహపరి చేందుకు శ్రీ గణేష్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా శ్రీ గణేష్ చేస్తున్న సామాజిక సేవలు హర్షణీయమని కొనియాడారు అంతకుముంద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ గణేష్ మాట్లాడుతూ క్రీడల వల్ల యువతలో స్నేహభావం కలుగుతుందని, అంతేకాకుండా వారిలో ఉన్న నైపుణ్యం వెలికి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా ఉండేందుకుగాను, వారి ధ్యాస క్రీడల వైపు మళ్లించేందుకు తాను ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నానని తెలిపారు. గెలిచినవరు ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని కోరుకోవాలని, ఓడిపోయిన వారు తదుపరి గమ్యస్థానం చేరుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎస్‌జీఎఫ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్‌కు అనుకున్నదానికంటే మంచి స్పందనవచ్చిందని, 32 జట్లు ఈ టోర్నమెంట్ లో పోటీ పడుతున్నాయని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైనత రువాత పాఠశాల స్థాయి క్రీడలను కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్ర మంలో బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ సభ్యుడు అరుణ్ యాదవ్ , బీఆర్ఎస్ నాయకుడు ముప్పిడి మధుకర్ , అమీర్ ఇమ్రాన్ , శరత్ , లిఖేష్ . ప్రతాప్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని క్షేత్రస్థాయి పరిశీలన.. సమగ్ర అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అశోక్ నగర్ కాలనీలో మురుగు సమస్య పరిష్కార దిశగా స్థానికులతో వార్డు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి కాలనీలో పర్యటించి మురుగు సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చేసినట్టు పేర్కొన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి అశోక్ నగర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భూసాని రఘు, పాండే, ఆంజనేయులు, మోహన్, శీలం ప్రవీణ్, ప్రభాకర్, దత్తు ప్రభు, సత్తయ్య ధనరాజ్, దేవేందర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్లో దవాఖాన ఏర్పాటుకు సన్నాహాలు



- గాంధీనగర్‌లో రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీను, మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఐదో వార్డ్ గాంబస్తీ దవఖాన ఏర్పాటు చేసేందుకు వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ మలాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు ఆదివారం 5వ వార్డు గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. స్థానికులకు వైద్య సదుపాయం కల్పించేందుకు త్వరలో ఆ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేస్తున్నట్టు వారు ప్రకటించారు. గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బస్తీ దవఖాన ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ స్థానిక నాయకుడు, ఉద్యమకారుడు పెద్దాల నరసింహులు యాదవ్ విన్నపం మేరకు వారు పరిశీలించి దవఖాన ఏర్పాటు ఖరారు చేశారు. త్వరలో ప్రారంభిస్తారని రాజశేఖర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీను ప్రకటించారు ఈ కార్యక్రమంలో బోర్డ్ మాజీ సభ్యులు పాండు యాదవ్, సీనియర్ నేతలు పెద్దల నర్సింహా, శర్విన్, రాజు సింగ్, ప్రవీణ్ యాదవ్, బంటీ, సజన్ బస్తి వాసులు భూమ య్య, దాసు, నర్సింగ్, కోటేశ్వరరావు, మల్లప్ప, రాజు, యాదగిరి, సత్యానారాయణ , వెంకటప్ప, భీమప్ప , నాగరాజు , యాదగిరి , కృష్ణ , చంద్రయ్య , నర్సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులు ఆట వస్తువులను సద్వినియోగించుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

చిన్నారులు ఆట వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. 7 వ వార్డులోని ఉషోదయ కాలనీ, ఈశ్వరిపురి కాలనీ, మామిండ్ల నారాయణ కాలనీలలో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా రూ. 6 లక్షలతో ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో ఆదివారం చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, స్థానిక కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్‌లు ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ చిన్నారులు ఆటలు ఆడేందుకు ఆట వస్తువులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో కాలనీల వాసులు వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ సుబ్బారెడ్డి, అంజి రాజు, మురళి, మధు, నవీన్, రెడ్డి, పాష ,కాలనీ వాసులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని



- జూనియర్ మోడల్ నేషనల్ ఫైనల్ విజేతగా సహృద

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూనియర్ మోడల్ నేషనల్ ఫైనల్ 2023లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని మెరిసింది. ఏడో తరగతి చదువుతున్న సహృద పీడీవీ విజేతగా నిలిచింది. టీ-హబ్‌లో ఇటీవల నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ రన్‌వే ఇంటర్నేషనల్ సహృద పీడీవీని విజేతగా ప్రకటించింది. దాంతో ఆమె 2023 సెప్టెంబర్‌లో థాయిలాండ్‌లో జరగనున్న జూని యర్ మోడల్ ఇంటర్నేషనల్(జేఎంఐ) వరల్డ్ ఫైనల్ 2023కి భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించడానికి ఎంపికైంది. ఈ కార్యక్రమాన్ని అరుణ్ రత్న నిర్వహించారు. టైటిల్ స్పాన్సర్‌గా 'స్టాంజా', మేకప్ పార్ట్‌నర్ ఆన్ బోర్డ్‌గా 'వీఎల్‌సీసీ' వ్యవహరించాయి. ఈ కార్యక్రమంలో స్పాన్సర్, పార్ట్‌నర్ నిమ్మి ఆన్న మథ్యూ ఈవెంట్ కోఆర్డినేటర్ గ్రేస్ ర్యూత్, కొరియోగ్రాఫర్లు లియోన్ ప్రిన్స్, అమల్ దాస్‌లు భాగమ య్యారు. మోంటీ ఈవెంట్స్ నుంచి మోంటీ, సందీప్‌లు పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీని కౌశిక్, రాకేశ్‌లు నిర్వహించారు. వెన్యూ పార్ట్‌నర్‌గా పూర్ణిమ, భర ణిలు వ్యవహరించారు. అఫీషియల్ జ్యూరీగా రఘు బొడ్డు, రష్మి ఠాకూర్, ఫిల్మ్ డైరెక్టర్ లక్ష్మి సౌజన్యలు ఉన్నారు.

భూమి మంజూరు పత్రాన్ని జైన్ సేవా సంఘానికి అందజేసిన మంత్రి



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఉప్పల్ భగాయత్‌లో జైన్ సేవా సంఘ్‌కు తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల భూమి మంజూరు పత్రాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జైన్ సేవాసమితి ప్రతినిధులకు అందజేశారు. శనివారం రాత్రి ఎస్వీటీ ఆడిటోరియంలో జైన్ సేవా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మంజూరు పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ బిడ్డలే అని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివద్ధి సాధించింది అన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్షాలపై ఈడీ, సీబీఐలతో వేధింపులకు పాల్పడుతుందని విమర్శిం చారు. దేవుడి పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తున్నదన్నారు. కేసీఆర్ కంటే దేశంలో గొప్ప హిందువు ఎవరూ లేరన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇన్‌చార్జి సాయికిరణ్ యాదవ్, జైన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైన్ ప్రతినిధులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఎప్పుడూ సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జైన్ సేవా ప్రతిని ధులు భారీ సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును, ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్, సాయికిరణ్‌లను పొగడ్తలతో ముంచెత్తారు.



యుగపురుషుడు తారక రామారావు

నవతెలంగాణ-నాచారం

యుగపురుషుడు, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక దివంగత మాజీ ముఖ్యమం త్రి నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా నాచారం అంబేద్కర్ వద్ద టీడీపీ రాష్ట్ర నాయకులు కనకమేడల రాంబాబు,గౌడెల్లి సావిత్రి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి హదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాలలో యుగపురుషుడిగా వర్ధిల్లిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన గొప్ప మానవతా వాది అన్నారు. టీడీపీ నాచారం డివిజన్ సీనియర్ నాయకులు కిష్టయ్య గౌడ్, ఏర్పుల నాగరాజు, ఎంబీ చారి, అంజయ్య గౌడ్, దర్శన్ గౌడ్, భాస్కర్ రెడ్డి, వాసు, బ్రహ్మయ్య, రాములు, సురేష్, పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా బుదాని సదానందం

నవతెలంగాణ-నాచారం

బీసీ సంక్షేమ సంఘం ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా బుదాని సదానందంను ఆదివారం నాచారం అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటుచేసిన బీసీ సంఘం అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధాని సదానందం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా రాజకీయ చైతన్యంతో రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను చైతన్య పరుస్తూ రాజ్యాధికార దిశగా బీసీ సమాజాన్ని సమయత్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గాల ఇన్‌చార్జిలను నియమించి రాబోయే కాలంలో డివిజన్‌ల వారిగా కమిటీలు ఏర్పాటు చేసి బీసీలలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల విజయకుమార్, ఉప్పల్ నియోజకవర్గం సెక్రటరీ కరుణాసాగర్, నాయకులు దామోదర్,సతీష్, అర్జునయ్య పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హైదరాబాద్

జనగామ జిల్లాలోని దేవరుప్పలలో జెడ్పీహెచ్‌ఎస్‌లో 1979-80 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దేవరుప్పల స్టేజీ వద్ద ఉన్న అక్షర గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 43 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. గత స్మృతులను నెమరవేసుకుంటూ అనుబంధాలను స్మరించుకున్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు బి. సోమిరెడ్డి, రాంచంద్రయ్య, గోపాల్ రెడ్డి, పూర్వ విద్యార్థులు సత్తయ్య, ఎం. యాదగిరి, సీహెచ్. రామ్మోహన్, పరమేశ్వర్, మహత్మాచారి, మంజుల, హేమలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాల్టీ పరిధిలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కీసర మండల అధ్యక్షుడు సుంకరి వెంకటేష్, టీడీపీ నాగారం మున్సిపల్ అధ్య క్షుడు కొండ జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో క్రిశాంక్ 'బస్తీనిద్ర'



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఎనిమిదో వార్డ్‌లోని ఆదర్శనగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలంగాణ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీరు, మురుగు కాలువలు, పెన్షన్ల సమస్యలను స్థానికులు ఈ సందర్భంగా క్రిశాంక్‌కు వివరించారు. అనంతరం చైర్మెన్ కృష్ణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే బస్తీ నిద్ర కార్యక్రమాలు చేపడుతున్నట్టు వివరించారు. గత పది వారా లుగా ఈ కార్యక్రమం నిర్వహించి అనేక సమస్యలను తెలుసుకున్నామని, పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుపోతున్నామని చెప్పారు. ముఖ్యంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, ఇండ్ల పట్టాలు, భూ బదలాయింపు లాంటి విషయాలను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి కూడా తీసుకుపోయామని ఆయన తెలిపారు. అనంతరం స్థానికులతో కలిసి భోజనం చేశారు. యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను వెలిబుచ్చారు. రాజేష్, వేణు, సతీష్, రాహుల్, రంజిత్, మోని, రఘు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా ఉంటా : బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-నాచారం

తెలంగాణ ఆటో, వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్(టీఏ అండ్ వీడీఏ) రాష్ట్ర కమిటీ సమావేశం మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండా దుర్గామాత ఆలయం వద్ద జరిగింది. ముఖ్యఅతిథిగా బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని తెలంగాణ ఆటో, వ్యాన్ డ్రైవర్లకు అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నట్టు పేర్కొన్నారు. ఆటో కార్మికులకు బతుకు భారమై ఫైనాన్సులు చెల్లించలేని దుస్థితిలో ఉన్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి సంస్థలు వచ్చి రెక్కాడితే డొక్కాడని ఆటో కార్మికులను మరింత కష్టాల్లోకి నెట్టివేసిందని అన్నారు. ప్రయివేటు ఫైనాన్స్ వేధింపులను తగ్గించి ప్రభుత్వం పరంగా ఆటో కార్మికులకు అండగా ఉండేందుకు తన వంతు కషి చేస్తానని అన్నారు. అనంతరం దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ కటార్ల భాస్కర్, టీఏ అండ్ వీడీఏ రాష్ట్ర అధ్యక్షులు నబీ, నాయకులు కల్వల్ అంజి, పీరు నాయక్, మహేష్ నాయక్, పీడీ మూర్తి, మనోహర్ రెడ్డి, బోదాస్ నరేష్, ఆటో కార్మికులు ప్రతాప్ రెడ్డి, సారయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, సతీష్ గౌడ్, రజాక్, రవి, రమేష్ గౌడ్, బాలరాజ్ యాదవ్, జాంగిర్, సతీష్ పాల్గొన్నారు.

చర్లపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రామచందర్ గౌడ్ అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో తెలుగుదేశం జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రామచందర్ గౌడ్ నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర ప్రేమ్ కుమార్ గౌడ్, ఎస్ సత్యం యాదవ్, రాగిరి నాదం గౌడ్,గడ్డం కృష్ణ, కడియాల కుమార్.తైదల బీరప్ప పంది గారి శ్రీనివాస్, ఆటో గిరి,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు బీఎస్పీ మద్దతు ఉంటుంది'



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ ఎర్రకుంట మహనీయుల విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో మాల ధారణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్ హాజరై మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయ సాధన కోసం బహుజనుల రాజ్యాధికార లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ఎర్రకుంటలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటుకు అడ్డుకున్న వారిని జాతి ద్రోహులుగా పరిగణిస్తూ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు బీఎస్పీ పూర్తి మద్దతు ప్రకటించింది. భవిష్యత్తులో ఉప్పల్ నియోజకవర్గంలో బీఎస్పీ ఎమ్మెల్యే గా గెలిస్తే ఎర్రకుంటలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మహనీయుల విగ్రహాల కమిటీ వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఆదివారం మాల ధారణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల విగ్రహాల కమిటీ నిర్వాహకులు గద్ద క్రాంతి కిషోర్, బిక్షపతి, సిద్ది మల్లేష్, నటరాజ్, సూరి, రాము, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం'



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలు ఎంతో కృషి చేయాలని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం అమీర్‌పేట్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజర య్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డి నాగేందర్ రాజ్ మాట్లాడుతూ డివిజన్లో కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని అప్పుడే పార్టీ అధికారంలోకి రావడం, సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని రాంపల్లిలో వినాయక పాలీ క్లీనిక్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో జరిగిన మెగా హెల్త్ క్యాంప్‌నకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

ఇకపై నిరంతరంగా సీఎం కప్

- అంతం కాదిది ఆరంభం
- త్వరలో నూతన క్రీడా విధానం
- క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్
- 6 స్టేడియాల్లో పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కప్‌ను ఇకపై నిరంతరంగా ప్రతియేటా నిర్వహించి, గ్రామీణ క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎం కప్-2023 పోటీలను ఆదివారం ఎల్బీ స్టేడియంలో క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పదేండ్ల నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో 0.5 రిజర్వేషన్ అమలు, భారీగా నగదు ప్రోత్సాహకాల పెంపు, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సహకాలతో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు వంటి నిర్ణయాలతో దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు.సీఎం కప్ నిర్వహణ అంతం కాదిది ఆరంభమని ఇకపై నిరంతరం కొనసాగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

18 క్రీడాంశాల్లో పోటీలు ప్రారంభం

సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ఉత్సాహానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా యువ క్రీడా చైతన్యాన్ని వెల్లివిరిసే దిశగా సీఎం కప్-2023 పోటీల నిర్వహణ జరుగుతోందన్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం అబ్బురపరిచే విజయాలతో దూసుకెళ్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగమూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందన్నారు.

6 స్టేడియాల్లో ఆరంభమైన పోటీలు

సీఎం కప్-2023 రాష్ట్ర స్థాయి పోటీలు 6 స్టేడియాల్లో ఆదివారం ఆరంభమయ్యాయి. ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం కప్-2023 పోటీలకు క్రీడా మంత్రి శ్రీనివాస్ గౌడ్, సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ హాజరై హ్యాండ్‌బాల్ పోటీలను ప్రారంభిం చారు. వివిధ జిల్లాలోని రాష్ట్ర స్థాయికి విచ్చేసిన క్రీడకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సాట్స్ ఓఎస్డీ డాక్టర్ కె. లక్ష్మీ, డిప్యూటీ డైరెక్టర్లు వి. సుజాత, ధనలక్ష్మి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు జగన్ మోహన్‌రావ్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

జింఖానా గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం సీఎం కప్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను ఉద్దేశించి సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రసంగించారు. గచ్చిబౌలిలో జీఎంసి బాలయోగి స్టేడియంలో జరిగిన పోటీలను క్రీడలు, యువజనాభివృద్ధి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ప్రారంభించారు.కార్యక్రమం రంగారెడ్డి డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, సిద్ధిపేట డీవైఎస్‌వో నాగేందర్, వివిధ క్రీడా సంఘాలు, ప్రతినిధులు పాల్గొన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీలను రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నాగేష్, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్ యాదవ్ ప్రారంభించారు. డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. యూసఫ్‌గూడా స్టేడియంలో జరిగిన బాస్కెట్‌బాల్, రెజ్లింగ్ పోటీలను సాట్స్ ఓఎస్డీ డాక్టర్ కె.లక్ష్మీ ప్రారంభించారు. క్రీడాకారులకు సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఒలంపిక్ అసోసియేషన్ చైర్మెన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలచారి, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి పైపులైను పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి డివిజన్‌లోని రవీంద్ర నగర్ కాలనీలో సుమారు రూ.10లక్షలతో చేపట్టిన మంచినీటి పైపులైను పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్, ఏఈ అసిప్ ఆలీ, బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

'హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్'



నవతెలంగాణ-అంబర్‌పేట

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించుకుని హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను నిలబెట్టుకుంటామని ఆ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్‌లోని అహ్మద్ నగర్ స్థానిక మైనార్టీలు దిల్ సే మూలాకత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజైన ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, నగేష్ గౌడ్, మైల జనార్దన్, జెడి.రాహుల్, దిలీప్ కుమార్, ఎండి.బాబా గౌస్ పాషా, ఎండి.ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళిక తేజోమూర్తి సురవరం ప్రతాపరెడ్డి

- రాష్ట్ర మంత్రులు డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సురవరం విగ్రహం వద్ద నివాళి



నవతెలంగాణ-అడిక్‌మెట్

తెలుగు భాషకు, తెలంగాణ సమాజానికి ఎంతో సేవ చేసిన త్యాగధనులు, తెలంగాణలో భాషా, సాంస్కృతిక, సామాజిక రాజకీయ చైతన్యాన్ని రగిలించడంలో ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ వైతాళిక తేజోమూర్తి సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక చరిత్ర కారుడు, రచయిత, కవి, పండితుడు, సంపాదకులు సురవరం ప్రతాప రెడ్డి 127వ జయంతి సందర్భంగా మంత్రులు ట్యాంక్ బండ్‌పై ఉన్న సురవరం ప్రతాప రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రాంతానికి చెందిన వైతాళికులు, కవులు, సాహితివేత్తలు, కళాకారులు, సామాజిక వేత్తలను గుర్తించి వారి జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. వారు అందించిన సేవలను భవిష్యత్తు తరాలకు తెలియచెప్పేలా అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని మంత్రులు వెల్లడించారు. తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషి చేసిన సురవరం రచనలను భవిషత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు పునరంకితం కావడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి సాహితి వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు డా.ఎల్లూరి శివ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, కార్యదర్శి సురవరం పుష్పలత రెడ్డి, కోశాధికారి డా.సురవరం కృష్ణ వర్ధన్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సురవరం విష్ణువర్ధన్ రెడ్డి, సురవరం అనిల్ కుమార్ రెడ్డి, సురవరం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



- అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మోడీ ప్రధాని
- తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం
- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేయకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం అన్నారు. పార్లమెంట్ భవనాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో ప్రారంభోత్సవం చేయించకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట జేఏసీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. తొలుత తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అనేక మంది నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా గజ్జల కాంతం మాట్లాడుతూ నరేంద్ర మోడీ తొమ్మిదేండ్ల క్రితం ప్రధాన మంత్రి కాగానే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తాను ప్రధాన మంత్రిగా అయ్యానని గొప్పలు చెప్పిన మోడీ నేడు మరిచిపోయారన్నారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని దేశంలోని కోట్లాది మంది ప్రజలు ముక్తకంఠంతో కోరుతుంటే ఆవేమి మోడీ లెక్క చేయకుండా మొండిగా నియంతగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారన్నారు. ఆదివాసీ గిరిజన బిడ్డ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సిన ఉండగా మోడీ ఇవేమీ పట్టించుకోకుండా బ్రిటీష్ పాలకుల తొత్తు అయిన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి సందర్భంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగాన్ని నరేంద్రమోడీ అమలు చేయకుండా అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారన్నారు. బీజేపీ విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారనీ, రానున్న రోజుల్లో బీజేపీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. ఆదివాసీలకు గౌరవం ఇవ్వకుండా రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ఈ విధంగా అవమానించడం అంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు గంధం రాములు, మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల వాణి, తెలంగాణ వడ్డెర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులు దేరంగుల రామకృష్ణ, జేఏసీ నాయకులు మోహన్ నాయక్, ఓదేలు, పృథ్వీ కుమార్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయతను పంచుకునేవి ఆత్మీయ సమ్మేళనాలు



- మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆత్మీయతను పంచుకునేందుకు అందరి సమస్యలను తెలుసుకునేందుకు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసినట్టు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన బంజారాహిల్స్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారు ప్రభుత్వ పథకాలను అనుభవిస్తూ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సుస్థిరంగా సంక్షేమంగా ఉందని కొనియడారు. అయినా కొందరు చిన్న చిన్న సమస్యలకు భూతద్దంలో చూస్తూ సొంత పార్టీలో అంతర్గత విభేదాలను సృష్టిస్తున్నారనీ, అలాంటి వారికి పార్టీలో స్థానం లేదన్నారు. రాత్రికి రాత్రే ఈ పదవులు ఈ హెూదా తమకు రాలేదనీ, సాధారణ కార్యకర్త జీవితాన్ని అనుభవించామనీ, ప్రస్తుతం ఇంత ప్రశాంతమైన వాతావరణంలో మీటింగ్లో ఏర్పాటు చేసుకుంటున్నాం అనీ, మనం తాము కార్యకర్తగా ఉన్నప్పుడు చేతి కర్చీవును కూర్చోవడానికి వేసుకుని ఆయిల్ నీళ్లతో కాలయాపన చేశామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని ప్రభుత్వ కార్యాలయాలు నియోజకవర్గంలోనే ఉన్నాయన్నారు. దేశంలో మొట్టమొదటిసారి 2 వేల పడకల హాస్పిటల్‌ను మన నియోజకవర్గం, మన రాష్ట్రంలో వచ్చే నెల 14వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరూ తీసుకుని ఓటు వేరే పార్టీకి వేశారనీ, అలాంటి వారికి రెండో ప్రతిపాదనలో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. 58,59 సాంకేతిక సమస్యలునున్నాయనీ, అయినా దాన్ని తన దృష్టికి తీసుకువస్తే వెను వెంటనే పరిష్కరిస్తామనీ, ఈ విషయమై తాను ప్రభుత్వ అధికారులకు కలిసి ఇక్కడ నిరుపేదలు నివసించే బస్తీలు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఆ విషయాన్ని తీసుకువెళ్లాలనీ, మన నియోజకవర్గంలో 5 వేల రెండు పడకల గదులు పంపిణీ చేస్తామని తెలిపారు. హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం బహుమతి ఇవ్వాలని కార్యకర్తలకు కోరారు. 500, 100 చొప్పున కుట్టు మిషన్ పంపిణీ చేస్తానని ఎమ్మెల్యే దానం చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ విప్లవ కుమార్, బంజారాహిల్స్ డివిజన్ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీనియార్టీ ప్రకారం డీఎంహెచ్ఓ పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కలిసి రాష్ట్రంలో అన్ని జిల్లాల కోసం 38 డీఎంహెచ్ఓ పోస్టుల ఏర్పాటు, 40 నూతన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఏర్పాటు, యూపీహెచ్‌సీలలో పోస్టులను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య తెలంగాణను నిర్మించడంలో కృషి చేస్తూ మన రాష్ట్రాన్ని ఆరోగ్య పథంలో ముందుకు నడిపిస్తున్న మంత్రి హరీష్ రావు విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ కత్తి జనార్ధన్ మాట్లాడుతూ వైద్యుల, వైద్య సిబ్బంది సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సివిల్ సర్జన్ ప్రమోషన్స్ ఇస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన డీఎంహెచ్ ఓపోస్టులను సీనియార్టీ ఆధారంగా కేటాయించాలని కోరారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ కెరియర్ అడ్వాన్స్మెంట్ కోసం టైమ్ అండ్ ప్రమోషన్లను కల్పించాలి కోరారు. పబ్లిక్ హెల్త్ మేనేజ్మెంట్ క్యాడర్ అమలు చేయాలన్నారు. అధికారిక మీటింగులలో డాక్టర్లకు ప్రోటోకాల్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సునంద, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించండి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ముదిరాజ్‌లకు న్యాయం చేయాలనీ, ప్రభుత్వ సహకారంగా రూ.10 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు న్యాయం జరగాలని ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం ముదిరాజ్ చైతన్య వేదిక సంస్థ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముదిరాజ్‌లకు న్యాయం చేయడానికి అందరూ కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో కుల సమస్యలపై పోరాటం చేయడం మన హక్కు అనీ, ఆ సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం మన కర్తవ్యమన్నారు. ఆ బాధ్యతతో ఇక్కడికి వచ్చి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలనీ కోరుతూ ఇప్పటికీ ముదిరాజులలో ఎంతో మంది పేదరికంలో మగ్గుతున్నారన్నారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ఎక్కువ సంఖ్యలో ఉన్న ముదిరాజులు జీవనోపాధి కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ రాత్రనక, పగలనకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ బతుకు బండిని లాగిస్తూనరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో పండ్లు, కూరగాయలు అమ్ముకుంటున్నరని చెప్పారు. తక్షణ అభివృద్ధి కోసం రూ.2వేల కోట్లు విడుదల చేసి మహిళలకు ఉచిత వడ్డీ రుణాలు, నిరుద్యోగులైన ముదిరాజులకు ఉపాధి అవకాశం కోసం రూ.5లక్షలు కేటాయించాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు. 45 నియోజకవర్గాల్లో తమ ఓటు ద్వారా శాసనసభ్యులను ఎన్నుకునే సత్తా తమ కులానికి ఉందనీ, తమకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇప్పించేందుకు కనీసం 15 సీట్లు కేటాయించాలని కోరారు. ఇటీవల తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వడం హర్షనీయమని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ అఖిలపక్ష సమావేశంలో శివ ముదిరాజ్, పిట్లా నగేష్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్, రమేష్ రాజు, కోట్ల పుష్పలత, కురుమూర్తి రాకేష్, బండ కృష్ణ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు నిర్వహిస్తాం



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ దూద్ బౌలి పైనీరు ముత్యాలమ్మ ఆలయం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు నిర్వహిస్తామని నూతన చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్తా అన్నారు. పాతబస్తీ బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఉమ్మడి ఆలయ ఊరేగింపు కమిటీలో సభ్యత్వం గల శ్రీ దూద్ బౌలి పైనీరు ముత్యాలమ్మ ఆలయం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దూద్ బోలి ఆర్యవైశ్య సంఘంలో జరిగిన సమావేశంలో కమిటీ చైర్మన్‌గా దోరేటి ఆనంద్ గుప్తా, అధ్యక్షులుగా వెంకటాచలం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కట్టా నరసింహారావు ముదిరాజ్, కోశాధికారిగా సంతోష్ గుప్తా. ముఖ్య సలహాదారులుగా వరకాల యాదగిరి, కట్టా బాలకిషన్ ముదిరాజ్, కల్పగురి శ్రవణ్ కుమార్‌తోపాటు ఉపాధ్యక్షులుగా శ్రీనివాసచారి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రమోద్ కుమార్ ముదిరాజ్, కార్యదర్శిగా నిరంజన్ కుమార్, మనీష్ గౌడ్, అధితుల కోఆర్డినేటర్‌గా అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా నవతన్ కుమార్, రాఘవేందర్ ముదిరాజ్, ఎస్.శ్రవణ్ కుమార్, సి.సతీష్, వంశీకృష్ణ, దయాకర్, కిరణ్ చారి, రాకేష్ యాదవ్, విట్టల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొత్త జాతి గబ్బిలాన్ని కనుగొన్న శాస్త్రవేత్త



నవతెలంగాణ-ఓయూ

కర్నాటక కొడగు జిల్లా మకుటాలో ఒక భూగర్భ గుహ నుంచి మినియోపెట్రస్ శ్రీని, శ్రీనిస్ బెంట్-వింగ్డ్ బ్యాట్ అనే కొత్త జాతి గబ్బిలంను ఇటీవలే కనుగొన్నారు. ఓయూ శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి శ్రీనివాసులు, యూనివర్సిటీ అఫ్ రీడింగ్, యునైటెడ్ కింగ్డమ్‌కి చెందిన పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్ ఆదిత్య శ్రీనివాసులు ఈ గబ్బిలాన్ని అనేక ఆధారాలను వివరించారు. "వేం మకుటాలోని పశ్చిమ కనుమల్లోని దట్టమైన అరణ్యాల్లోని పెద్ద భూగర్భ గుహ నుంచి గబ్బిలాల నమూనాలను సేకరించాం. ఇది చిన్న బెంట్-వింగ్డ్ బ్యాట్ అని మేం తాత్కాలికంగా గుర్తించాం. ఈ గబ్బిలం నికోబార్ దీవులు, దక్షిణ భారతదేశం, నేపాల్, ఈశాన్య భారతదేశంలో కనిపిస్తుంది. అండమాన్ గబ్బిలాలపై మా పరిశోధనలో దీవుల్లోని జంతుజాలం భారతదేశంలోని ప్రధాన భూభాగంలో ఉన్న వాటి కంటే జన్యుపరంగా భిన్నంగా ఉందని వెల్లడించింది. పశ్చిమ కనుమల్లోని ఇతర ప్రాంతాల నుంచి నివేదించబడిన మకుట నమూనాలు, ఇతరాలు రహస్య జాతులు కావచ్చని మేం అనుమానించాం. మకుట నమూనాలు, ఇతరుల మధ్య సంబంధాన్ని గుర్తించడానికి మేం వర్గీకరణ అధ్యయనాలు, ఎకోలొకేషన్, జన్యు అధ్యయనాలను నిర్వహించాం" అని ఓయూలోని జువాలజీ విభాగంలో యూజీసీ - పోస్ట్ డాక్టోరల్ ఫెలో డాక్టర్ భార్గవి శ్రీనివాసులు వెల్లడించారు. బెంట్-వింగ్డ్ గబ్బిలాలు చిన్న గబ్బిలాలు, ఇవి గుహల్లో కొన్ని వందల సంఖ్యలో పెద్ద కాలనీల్లో నివసిస్తాయి. అవి వాటి శరీరం కంటే 2.5 రెట్లు పొడవుగా ఉండే పొడవైన రెక్కలను కలిగి ఉంటాయి. వాటి రెక్కలు శరీరంపై ముడుచుకుంటాయి, అందుకే వాటిని బెంట్-వింగ్డ్ బ్యాట్ అంటారు. ఇవి దక్షిణ ఐరోపా, ఆఫ్రికా, మడగాస్కర్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూ కాలెడోనియా వనాటుల్లో కనిపిస్తాయి. భారతదేశంలో ఈ గబ్బిలాల్లో నాలుగు జాతులు ఉన్నాయి. కొత్త జాతిని కనుగొనడంతో వాటి సంఖ్య ఐదుకు పెరిగిందన్నారు. 'పశ్చిమ కనుముల్లో రెండు రకాల బెంట్-విన్డ్ గబ్బిలాలు దొరుకుతాయి. మా పరిశోధన ద్వారా మేం ఈ రెండింటిలో ఒకటి కొత్త రకమైన జాతి అని కనుగున్నాం. ఈ జాతి శరీర రచనలో ఇంతక ముందు తెలిసిఉన్న జాతులతో ఒకే మాదిరిగా ఉన్నప్పటికీ ఇవి జన్యుపరంగా భిన్నంగా ఉన్నాయి. పశ్చిమ కనుమల్లోని ఇతర ప్రాంతాల నుంచి చిన్న బెంట్-వింగ్డ్ గబ్బిలాలుగా నివేదించబడిన నమూనాలు ఇప్పుడు శ్రీనిస్ బెంట్-వింగ్డ్ గబ్బిలాలకు కేటాయించబడ్డాయి. నేపాల్, ఈశాన్య భారతదేశాల బెంట్-వింగ్డ్ గబ్బిలాల వర్గీకరణ స్థితిని నిర్ధారించాల్సిన అవసరం ఉంది" అని యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో పీహెచ్‌డీ పరిశోధకుడు ఆదిత్య శ్రీనివాసులు పేర్కొన్నారు. వ్యవసాయం, అటవీ, పట్టణ పర్యావరణ వ్యవస్థల్లో కీటకాల జనాభాను నియంత్రిస్తుంది కాబట్టి కీటకాలు తినే గబ్బిలాలు పర్యావరణపరంగా ముఖ్యమైనవి. ఆర్థిక వ్యవస్థకు వాటి సహకారం ఎంతో ఉంది. అవి పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఓయూలో పని చేస్తున్న ప్రఖ్యాత గబ్బిలాల శాస్త్రవేత్త ప్రొ.సి.శ్రీనివాసులు గౌరవార్థం ఈ కొత్త జాతికి పేరు పెట్టారు. ఈ కొత్త జాతి వివరణ జూటాక్సా జంతు వర్గీకరణ శాస్త్రవేత్తల కోసం పీర్-రివ్యూడ్ సైంటిఫిక్ మెగా జర్నల్ తాజా సంచికలో ప్రచురించడిన విషయం తెల్సిందే.

రెండో రోజుకు టీటీడీ వార్షిక బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హిమాయత్‌నగర్‌లోని టీటీడీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి అన్ని రకాలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్టు లోకల్ అడ్వైజరీ కమిటీ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి.భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు కొమిర వెంకట్ రెడ్డి, వై.రవి ప్రసాద్ పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు పుర వీధుల్లో భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు స్నవన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు పుర వీధుల్లో కొనసాగింది. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, ఆలయంలో శ్రీవారిని దర్శిం చుకున్నారు. వేలాది మంది భక్తుల గోవింద నామాలతో ఆలయం, ఊరేగిం పు మారుమోగింది. ఉదయం అల్పా హారం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న ప్రసాద వితరణ జరిగింది. బ్రహ్మో త్సవాల్లో భాగంగా 29వ తేదీ సోమ వారం మూడో రోజు ఉదయం గజ వాహనంపై సాయంత్రం గరుడ వాహ నంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పుర వీధుల్లో కొనసాగు తుందని, ఉదయం 10 గంటలకు ఆలయంలో శాంతి కల్యాణం కొనసాగు తుందనీ, ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పేద పిల్లల చదువుకు ఎమ్మెల్యే అండ



నవతెలంగాణ-అంబర్ పేట

అంబర్‌పేట్ నియోజకవర్గానికి చెందిన పేద పిల్లల చదువుకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అండగా నిలిచారు. అంబర్ పేట పటేల్ నగర్ కు చెందిన లకోటియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రూప పదో తరగతిలో 9.5 జీపిఏ, అనూష 9.0 జీపిఏ, గోల్నాక ముంతాజ్ హైస్కూల్‌కు చెందిన చరణ్ మంచి మార్కులతో పాసైన విద్యార్థులను స్థానిక డీడీ కాలనీలోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపీసీ, ఐఐటీతో సీట్లను ఉచితంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఇప్పించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే ఆ విద్యార్థులను సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య నుంచి కళాశాల, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే పేదింటి పిల్లలకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. పేద విద్యార్థుల చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు సీట్లు ఇప్పించడం నుంచి వారి ఫీజుల విషయంలో ఆయన తోడ్పాటు అందిస్తున్నారు. కొంత మంది నిరుపేదల పిల్లలకు తానే స్వయంగా ఫీజులు చెల్లిస్తున్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు చాలా మంది 9 పైన జీపీఏతో ఉత్తీర్ణులయ్యారు. వారిలో కొందరు ఉన్నత చదువులు చదవాలనే ఆశ ఉందనీ, కార్పొరేట్ కళాశాలలో చదవాలనే ఆలోచనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన వెంటనే స్పందించి వారికి ఉచితంగా స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో సీట్లు ఇప్పించారు.

బసవతారకం హాస్పిటల్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఆదివారం బంజారాహిల్స్‌లోని బసవ తారకం హాస్పిటల్ ఆవరణలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాలు, చిత్రపటాలకు హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది పూల మాలలు పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంఎస్ డా.ఫణి కోటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందంచడమే ఎన్టీఆర్ లక్ష్యమన్నారు. ఆయన అందించిన ఈ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని తెలియజేస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయడానికి వైద్యులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. అసోసియేట్ డైరెక్టర్, యాడ్ లైఫ్ ఆకడమిక్స్ డా.కల్పనా రఘునాథ్ మాట్లాడుతూ సినిమాల్లోనే కాకుండా రాజకీయాలు, సామాజిక కార్యక్రమాల్లోనూ ఎన్టీఆర్ ఎంతగానో రాణించారని గుర్తు చేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. వారు నిర్దేశించిన బాటలో పయనిస్తూ ప్రజలకు నిరంతరం సేవలు అందేలా చూడటమే హాస్పిటల్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.సి.కె.నాయుడు, డా.పట్నాయక్, డా.సుశీల, సోషల్ వర్కర్స్ హెడ్ హరిత, హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులు, ఆరోగ్యశ్రీ వార్డులో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

రాష్ట్రంలో మారని ప్రజల బతుకులు



నవతెలంగాణ-ఓయూ

బంగారు తెలంగాణలో ప్రజల బతుకులు మారలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్తీ పోరు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను సంతోష్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 10 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారనీ, ఇప్పటి వరకు 500 కూడా నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. మాటల గారడితో నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్‌ను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేశారు అని ప్రశ్నించారు. అడ్డగుట్ట ఏర్పడి 40 ఏండ్లు గడిచినా డ్రయినేజీ వ్యవస్థలో మార్పు రాలేదన్నారు. నాళాల ఆధునీకరణ జరగలేదనీ, నియోజకవర్గంలో ఇంటర్, డిగ్రీ కాలేజ్ ఏర్పాటైనా సొంత భవనాలు, కనీస వసతుల్లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రోడ్ల విస్తరణ జరిగలేదనీ, మెట్టుగూడ స్మశాన వాటికలో ఆక్రమణలను తొలిగించలేదనీ, కనీసం మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సజన్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా సమస్యల సాధనకు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎనిమిదేండ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేం లేదన్నారు. ప్రజల కన్నీళ్లు తుడిచే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, జయరాజ్, చక్రధర్, హరి, బాబ్యా, అబ్బుబై, మహేష్, మహేందర్, కిరణ్, బాబు, చలం, నర్సింగ్, శబానా బేగం, గులాం, మగ్దూమ్, తదితరులు పాల్గొన్నారు.



స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 229 వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు దీపిక, కుషికొమల్, మనీష, అఖిల్, సాయితేజ, సాయిరాం, పూర్ణానందం పాల్గొన్నారు. నవతెలంగాణ-అడిక్‌మెట్

తోట చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జూబ్లీ హిల్స్‌లోని బీఆర్ఎస్ ఏపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు తరలి వచ్చాయి. తొలుత చంద్ర శేఖర్ 150 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ తెలుగు ప్రజలు సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల అసమర్ధ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దాసోజు శ్రావణ్, ప్రముఖ సినీ రచయిత చిన్ని కృష్ణ పాల్గొన్నారు.



డాక్టర్ దీన దయాల్ ఈఎన్టీకేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ అత్వెలి అర్చన సందీప్ గౌడ్ సహకారంతో డాక్టర్ దీన దయాల్ ఈఎన్టీకేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలకు చెవ్వు,ముక్కు,గొంతుకు సంబందించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం కౌన్సిలర్ అర్చన సందీప్ గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు సేవలందించిన డాక్టర్ దీన దయాల్ హాస్పిటల్ వాటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చెర్మన్ చీర్ల రమేష్,కౌన్సిలర్ బత్తుల శివ కుమార్ యాదవ్,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,నాయకులు రవీందర్ రెడ్డి,సాటే నరేందర్,రాఘవేందర్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ యాదవ్,బాబు గౌడ్,సాయి కమల్,డాక్టర్ దిన దయాల్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ప్రగతి నగర్ లో వీర్ భగత్ సేవక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీ బాల్ టౌర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ చల్లా ఇంద్రజిత్ రెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, చల్లా సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయాల్లో నూతన విప్లవానికి నాంది పలికిన మహానాయకుడు ఎన్టీఆర్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి



కీ.శే. నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా, ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో, ఎంపీ నామా నాగేశ్వరరావు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందనగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్‌తో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ ఆవనికపై ఆవిష్కరించిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని. ఆయన లాంటి యుగపురుషుడు మళ్లీ పుట్టబోరని.నేడు తెలుగు భాష ప్రపంచ వ్యాప్తంగా ఇంత గుర్తింపు సాధించింది అంటే ఆయన చేసిన కృషి ఫలితమేనని ఆయన కృషి మరువలేనిదని అలాగే రాజకీయాల్లో నూతన విప్లవానికి నాంది పలికిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఆడపిల్లకి ఆస్తిలో సగం హక్కు ఉండాలన్న నీనాదం .సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి ఎన్నో విప్లవాత్మక మార్పులను రాజకీయాల్లో తీసుకొచ్చిన దర్శనికుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,అభిమానులు కార్యకర్తలు తదితరులు తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మూసాపేట్ డివిజన్‌లో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు యుగపురుషుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే నందమూరి తారక రామరావు శత జయంతి వేడుకలు మూసాపేట్ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, గుడ్ షెడ్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మల్కాజిగిరి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉప్పు రామ కృష్ణ పాల్గొని ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు జాతినీ దశ దిశలా వ్యాపింప జేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.అలాగే హెచ్ పి రోడ్డు లొ తూము సాగర్ పటేల్ ఆధ్వర్యంలో, భరత్ నగర్ కాలనీ లొ చందు యాదవ్ ఆధ్వర్యంలో, బాలాజీ నగర్ డివిజన్ వసుంధర ఆసుపత్రి దగ్గర కడెంపల్లి కృష్ణయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు తూము సాగర్, కడెంపల్లి కృష్ణయ్య గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి రాముగౌడ్,



భరత్, చందుయాదవ్, బిక్షపతి యాదవ్ , గణపతి శ్రీనివాస్ గౌడ్, మల్లేశగుప్తా, అనిల్ , భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ పూర్ణ, భాస్కర్ , మరియు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్
కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్



తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ అన్నారు.ఆదివారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని డివిజన్ పరిధి ఆదర్శనగర్ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు బొడ్డు వెంకటేశ్వరరావు, కేఎం గౌరీష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కే. జయరాం తోపాటు టిడిపి, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజకీయ రంగంలో, సినీ రంగంలో మకుటం లేని మహారాజుల వెలిగిన ధ్రువతార ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు అడుగుజాడల్లో నడిచినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్దా లక్ష్మీనాథ్, బాలు నేత సత్తిరెడ్డి, యాదవ రెడ్డి, నాంచారమ్మ, తో పాటు టిడిపి ,బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పాలకులు పట్టించుకోరు.. అధికారులు స్పందించరు..

- రామంతపూర్‌లో నిరుపయోగంగా మారిన ఓపెన్ జిమ్ములు
- ఎవరి స్వలాభం కోసం అధికారులు స్పందిస్తలేరు?

నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లోని చిన్న చెరువులో ఓపెన్ జిమ్ మరమతులను వెంటనే చేపట్టి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎర్రం శ్రీనివాస్ కాలనీవాసులు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఓపెన్ జిమ్‌లో పనిముట్లు పాడై ఓపెన్ జిమ్ నిరుపయోగంగా మారిన, స్థానిక పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, ప్రజా సమస్యలను పరిష్క రించలేని పాలకులు ఎందుకు అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు పట్టించుకోరు అధికా రులు స్పందించకుంటే తమ సమస్యలు ఎవరికి విన్నవిం చుకోవాలని కాలనీవాసులు వాపోతున్నారు.



ఎవరి స్వలాభం కోసం అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదు?

రామంతపూర్ చిన్నచెరువులో లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు అవి నిరుపయోగంగా ఉన్నా వాటి నిర్వహణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవ డం పై అను మానాలకు తావనిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. పాలకుల, ప్రజా ప్రతినిధుల అధికారులపై ఒత్తిడితోనే ఓపెన్ జిమ్ లను మరమ్మతులు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఓపెన్ జిమ్‌లు మరమ్మతుల విషయంలో స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి



- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామం రోడ్డు బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన దావత్ గ్రాండ్ రెస్టారెంట్ బంక్వెట్స్ బాన్వెనిఫిట్ హాల్‌ను పలువురు నేతలు హాజరై ప్రారంభించారు. డైరెక్టర్ ముఖ్య అతిథిగా మంత్రి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ అందెల శ్రీరాములు, రమేష్ గౌడ్, వినేష్ గౌడ్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల వంటకాలను ప్రత్యేకతతో తయారు చేసి విక్రయించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగు ణంగా నూతన కొత్త వంటకాలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటిం చాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారులు మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు, పాల్గొన్నారు.



అభివృద్ధిలో దూసుకెళ్తున్న చిల్కానగర్ డివిజన్



- ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో నిరంతరం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. ఆదివారం డివిజన్‌లోని-సీతారామ కాలనీ కళ్యాణ్ పూరికి ఓఆర్ఆర్ ఫేస్-2 ద్వారా మంచినీటి పైప్‌లైన్ మంజూరు చేశారు. అలాగే రూ.12 లక్షల వ్యయంతో నూతన శివరేజ్ పైప్‌లైన్ కోసం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ మా ట్లాడుతూ డివిజన్‌లోని వాటర్ పొల్యూషన్ ఉన్నటువంటి ప్రధానమైన హాట్ స్పాట్ లు గుర్తించి వాటన్నిటినీ నూతన పైపులైన్ ద్వారా మంచినీటి సరఫరా చేస్తామని అన్నారు. కాలుష్యాన్ని నివారిస్తున్నామని, మంచినీటిలో డ్రైనేజీ ఉన్న ప్రాంతాలన్నిటిని నూతన పైపులైన్ వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ , బజార్ జగన్, బరంపేట్ రమేష్, ఏదుల్ల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, పండ్ల కిషన్ గౌడ్, మహమూద్ ,బాణాలు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ- దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతినగర్ కమాన్ వద్ద విశ్వ విఖ్యాత నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటుడిగా, పరిపాలనాదక్షుడిగా ఎన్‌టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైటీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ సమ్మర్ ఎడిషన్ ఛాంపియన్స్ ట్రోఫీ



నవతెలంగాణ-నాగోల్

మైటీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ సమ్మర్ ఎడిషన్ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైటీ స్పోర్ట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నంద పాండే నిఖిల్ సంపత్, నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ సమ్మర్ ఎడిషన్ మ్యాచ్ టీమ్ సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

సూరారం డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పర్యటన



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

"కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా "కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే , బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సూరారం 129 డివిజన్లోని మార్కండేయ నగర్ , నెహ్రూ నగర్లలో పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ బస్తీలలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వెంట నడిచారు. మార్కండేయ నగర్, నెహ్రూ నగర్లలో డ్రైనేజ్, సీసీ రోడ్లు, తాగునీరు, డబుల్ బెడ్ రూమ్, పింఛన్లు తదితర సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కండేయ నగర్ , నెహ్రూ నగర్లలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ముచ్చటగా మూడోసారి ప్రజలను మోసం చేయడానికి ఎమ్మెల్యే ప్రగతి యాత్ర చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే ఏదేవా చేశారు. ఈ కార్యకమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ , బీజేపీ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్ , బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు దుర్యోధన్ రావు, డివిజన్ ఇంచార్జ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు చండి శ్రీనివాస్, బావిగడ్డ రవి, పత్తి రఘుపతి, కూన రఘు గౌడ్, సురేష్ గౌడ్ ,రాజేష్ మిశ్రా, ప్రశాంత్ గౌడ్ , వారాల మహేష్ , కేశవ్ యాదవ్ , చిలుక, నాగరాజు, పాల్గొన్నారు.

చిత్తరమ్మ దేవికి బంగారు హారం కానుక అందజేత

నవతెలంగాణ- జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాజుల రామారం గ్రామంలో గల శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం లో ప్రముఖ సంఘ సేవకులు పుప్పాల నర్సింగ్ రావు కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారు హారన్ని కానుకగా ఆలయ ఛైర్మెన్ కున అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజ్ లకు ఆదివారం ఆలయంలో కుటుంబ సభ్యులు అందచేసారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , నాగరాజ్ ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాతృమూర్తి పద్మమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి సీఎం శ్రీ కేసీఆర్‌తో కలిసి హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండగల్



ఆస్పత్రిలో చేరిన కార్యకర్త తల్లిని పరామర్శించిన వడ్డేపల్లి..

నవతెలంగాణ - కూకట్‌పల్లి



అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్త విశాల్ అమ్మ సరస్వతమ్మ ని రామ్ దేవ్ ఆసుపత్రిలో పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి రామాలయం వద్ద నివాసం ఉంటున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్త విశాల్ అమ్మ శనివారం ఫిట్స్ రావడంతో, రామ్ దేవ్ ఆసుపత్రిలో చేర్పించడంతో, విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రాందేవ్ ఆసుపత్రికి చేరుకొని విశాల్ తల్లి సరస్వతమ్మ ని పరామర్శించి అక్కడి వైద్య సిబ్బందితో మాట్లాడి తనకి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను ఇవ్వడం జరిగింది.

జేఎన్‌జేహెచ్‌ఎస్ మహిళా సభ్యుల ఆత్మీయ సమావేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

జవహర్‌నగర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ మహిళా సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. తమకు న్యాయం చేయాలనీ, ఇండ్ల స్థలాలు కేటాయించాలి అనీ, అవే మా భవిష్యత్తుకు పునాదులు అని ముందుగా ఫ్లకారులను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన మహిళా సభ్యులు, చనిపోయిన సభ్యుల కుటుంబ సభ్యులు జవహర్ లాల్ నెహ్రూ సొసైటీ సభ్యుల ఇండ్ల స్థలాల పంపిణీపై సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సొసైటీలో సభ్యులుగా ఉన్న తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులు తమ కష్టాలను విన్నవిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. చనిపోయిన సభ్యుల అంత్య క్రియలకు కుడా డబ్బు లేని దుర్భర స్థితిని ఎదుర్కొన్నామని దివంగత జర్నలిస్ట్ శ్రీనివాస్ భార్య ఆవేదన వెలిబుచ్చారు. తన కార్టూన్లతో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా. ఆయన మరణానంతరం తమ కుటుంబం అనేక ఇబ్బందుల్లో పడిందని కార్టూనిస్ట్ శేఖర్ భార్య అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమ బాధను అర్థం చేసుకుని తమకు భూమిని అప్పగించాలని కోరారు. మీటింగ్‌కు హాజరైన మహిళా సభ్యులంతా తమ భూ సమస్యను పరిష్కరించాలని ముక్త కంఠంతో కోరారు. సొసైటీ సెక్రెటరీ వంశీ శ్రీనివాస్ సభ్యుల సందేహాలకు సమాధానాలిచ్చారు. ఈ సమావేశానికి సుమారు 50 మంది మహిళా జర్నలిస్టులు వచ్చారు. ప్రముఖ దిన పత్రిక అంజుమ్, విజయ మేరీ, విజయ శ్రీ, పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ప్రగతినగర్‌లో "ప్రగతి యాత్ర"లో భాగంగా 70వ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా రూ.3.73 కోట్లతో చేపట్టిన వివిధ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మొదటగా రూ.40 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్లు, రూ.37 లక్షలతో పార్క్ అభివృద్ధి, రూ.27 లక్షలతో మజీద్ పార్క్ అభివృద్ధి, రూ.65 లక్షలతో బతుకమ్మ ఘాట్ వద్ద జంక్షన్ వెడల్పు అభివృద్ధి, ఆర్సీసీ పైప్ బాక్స్ డ్రెన్ పనులకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ , కమిషనర్ రామకృష్ణ రావు , స్థానిక కార్పొరేటర్ చల్లా ఇంద్రజిత్ రెడ్డి తో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం రూ.1.28 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, రూ.65 లక్షలతో భూగర్భ డ్రైనేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ , కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఉప్పల్



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఆదివారం చిలుకానగర్ చౌరస్తాలో పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వ ర్యం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఎగురవేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి డాక్టర్ అశోక్ సీనియర్ నాయకులు ఇమామ్, కాసిమ్, దండుగుల స్వామి, నీరుకొండ సతీష్ బాబు, పుణ్యకోటి శాస్త్రి, క్రిష్ణ రెడ్డి, బంక రమేష్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, ఉపాధ్యక్షులు మౌలాలి, మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్ష విరాళంగా అందజేసిన మన్నె రాజు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం చౌరస్తాలోని సాయిబాబా దేవాలయానికి అభివృది నిమిత్తం సుమారు లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె రాజు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to notify that the land existing in Plot No. 72, admeasuring 251 square yards (209.83 square meters), is located in Sy. No. 74/4, East Marredpally, Secundrabad Cantonment, is currently a subject of a legal dispule pending before the City Civil Court, Secunderabad. Any individual or entity considering the dealing this land in any manner whatsoever, does so at their own risk and peril, as it is currently embroiled in a legal dispute.

Anudeep, Advocate,
Flat 101, TVB Enclave, Street No.10,
Himayatnagar, Hyderabad, 500029

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE
AT : HAYATH NAGAR
OS.NO. 275 OF 2023

BETWEEN :-
Apparasu Rama Laxmi @ Pochampally Rama Laxmi, W/o.Krishna Mohan Rao, D/o.Late.Venkata Krishna Rao, Aged about 45 years, Occ:Household.
R/o.H.No.316, DS Max Senorita, Muudinapalya, Near Govt.School, Viswaneedham Post, Gidadakonenahalli, Bengaluru, Karnataka-560091.
......Plaintiffs
AND
1. The Mandal Revenue Officer, RTC Supervisors Colony, Hayath Nagar, Ranga Reddy District.
2. All Concerned
....Defendants

Sir/Madam
Please take notice that the above plaintiff filed the above suit for declaration of LEGAL HEIR of Late Pochampally Sumithra and Late. Pocampally Seshu Mohan Rao against the defendants and the same stand posted to 16-06-2023 (Friday) for appearance, of any one have any kind of objections or claims against the petitioners kindly make it convenient to be present before the Hon'ble Court at 10.30 a.m. personally or through advocate, if you fail to appear the matter will be decided Ex-Parte.

// By the Order of the Hon'ble Court//
K.VIJAYA LAKSHMI, Advocate,
H.No.7-144/14/A, Laxmi Nagar, Nagaram, Keesara(M), Malkajgiri-Medchal(D)-83. Contact no.9640968719.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-cum-XI METROPOLITANMAGISTRATE, RANGA REDDY DISTRICT,
AT: RAJENDRANAGAR
O.S.NO.104 OF 2023

BETWEEN:
DEVARASETTY RAMA MADHAVI
And others
..... PLAINTIFFS
A N D
THE THASILDAR, Rajendranagar Mandal
And others
..... DEFENDANTS

To
ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit seeking to declare them are only surviving legal heirs and successor of deceased Late Devarasetty Sree Rama Murthy who died on 06.03.2019 and also declare as the successor in respect of half share over the land admeasuring Ac.2.14 Gtsout of Ac.3.10 Gts forming part of Sy.Nos.425, 426/A, 426/AA and 427, situated at Radha Krishna Nagar, Attapur Village, under GHMC Rajendernagar Circle, Ranga Reddy District and bounded on North: Land of Resu Indrasena Reddy & Others, South: Land of Resu Indrasena Reddy & others and Neighbours Property in Sy.No.425, East: Land in Sy.No.411 and Neighbours PropertyandWest: HUDA Approved layout in Sy.Nos.420, 422, 423, 431, 425/P and 427/P and all that the Residential Flat No.202 (Municipal Door No.3-4-103/B/202) (PTIN No. 1060337593) in Second Floor, Swathi in Medha Rejoice, having built up area 1546 sq.ft (including common areas like staircase, corridors and car parking etc.,) together with undivided share of land admeasuring 69.57 sq.yds or 58.16 sq.mts out of Ac.2.14 Gts forming part of Sy.Nos.425, 426/A, 426/AAand427, situated at Radha Krishna Nagar, Attapur Village, under GHMC Rajendernagar Circle, Ranga Reddy District and bounded on North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky and West: 7 Feet wide Corridor. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 05.06.2023 at 10.30a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.SATHYANARAYANA
MARRI PRATHAP REDDY
Advocates
H.No.1-3-33, Bhudevl Village, Rajendra nagar Mandal, Ranga Reddy District



కేరళ కుర్రాడు హెచ్.ఎస్ ప్రణయ్ అదరగొట్టాడు. మలేషియా మాస్టర్స్‌లో మాస్టర్ క్లాస్ చూపించాడు. చైనా షట్లర్ వెంగ్ హాంగ్ యాంగ్‌పై మారథాన్ ఫైనల్లో ఘన విజయం సాధించాడు. మలేషియా మాస్టర్స్ పురుషుల సింగిల్స్ చాంపియన్‌గా నిలిచిన హెచ్.ఎస్ ప్రణయ్.. కెరీర్‌లో తొలి డబ్ల్యూబిఎఫ్ సూపర్ 500 టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. వరుస టోర్నీల్లో వరుస పరాజయాలు చవిచూస్తున్న భారత బ్యాడ్మింటన్‌కు.. మలేషియా మాస్టర్స్ విజయంతో ప్రణయ్ సరికొత్త ఉత్సాహం తీసుకొచ్చాడు.

చాంపియన్ ప్రణయ్

- కెరీర్ తొలి సూపర్ 500 టైటిల్ సొంతం
- ఫైనల్లో చైనా షట్లర్‌పై ఘన విజయం
- మలేషియా మాస్టర్స్ టోర్నీ


కౌలాలంపూర్ (మలేషియా)

భారత బ్యాడ్మింటన్ సీనియర్ షట్లర్. అంతర్జాతీయ సర్క్యూట్‌లో పదేండ్లకుగా పైగా అనుభవం. కెరీర్‌లో లెక్కకుమించి గాయాలు, తీవ్ర అనారోగ్య సమస్య, ఎన్నో సెమీఫైనల్, ఫైనల్ మ్యాచుల్లో తలపడిన విశేష ఘనత. అయినా, హెచ్.ఎస్ ప్రణయ్ భారత బ్యాడ్మింటన్‌లో అగ్రశ్రేణి షట్లర్‌గా ఎన్నడూ గుర్తింపు దక్కించుకోలేదు. సుదీర్ఘ ప్రస్థానంలో అలుపెరుగని పోరాటం చేసిన హెచ్.ఎస్ ప్రణయ్ ఎట్టకేలకు కెరీర్ తొలి సూపర్ 500 టైటిల్‌ను ముద్దాడాడు. కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో చైనా షట్లర్ వెంగ్ హాంగ్ యాంగ్‌పై 21-19, 13-21, 21-18తో ఘన విజయం సాధించిన ప్రణయ్.. మలేషియా మాస్టర్స్ చాంపియన్‌గా అవతరించాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ దిగ్గజాలు లిన్ డాన్, లీ చోంగ్ వీలపై సైతం విజయాలు నమోదు చేసిన హెచ్.ఎస్ ప్రణయ్ ఇప్పటి వరకు సూపర్ 500 టైటిల్ సైతం అందుకోకపోవటం గమనార్హం.

సూపర్ ప్రణయ్

పురుషుల సింగిల్స్ ఫైనల్లో హెచ్.ఎస్ ప్రణయ్ మూడు గేముల పోరులో గెలుపొందాడు. చైనా షట్లర్ వెంగ్ హాంగ్ యాంగ్‌తో ప్రణయ్ పోటీపడటం ఇదే మొదటిసారి. 94 నిమిషాల పాటు సాగిన మారథాన్ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు అదరగొట్టాడు. తొలి గేమ్‌ను ప్రణయ్ సొంతం చేసుకోగా.. రెండో గేమ్‌ను వెంగ్ హాంగ్ గెల్చుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మనోడు మెరిశాడు. కెరీర్ తొలి సూపర్ 500 టైటిల్ ప్రణయ్‌కి అంత సులువుగా దక్కలేదు. చైనా షట్లర్‌తో సుమారు 100 నిమిషాల పాటు కఠోరంగా పోరాడాడు. తొలి గేమ్‌లో ఎవరూ స్పష్టమైన ఆధిక్యం సాధించలేదు. ఒకరిపై ఒకరు పైచేయి సాధిస్తూ ముందుకు సాగారు. 11-9తో విరామ సమయానికి ప్రణయ్ ముందంజ వేసినా.. ద్వితీయార్థంలో వెంగ్ హాంగ్ యాంగ్ దూసుకొచ్చాడు. 15-12తో మళ్లీ ప్రణమ్ మెరిసినా.. చైనా షట్లర్ స్కోరు సమం చేశాడు. 18-16తో రెండు పాయింట్ల ఆధిక్యత సాధించిన ప్రణయ్.. అదే జోరులో తొలి గేమ్ కైవసం చేసుకున్నాడు. ఆఖరు వరకు పోరాడిన చైనా షట్లర్‌కు నిరాశ తప్పలేదు. ఇక రెండో గేమ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. వెంగ్ హాంగ్ యాంగ్ రెచ్చిపోయాడు. 9-11తో వెనుకంజలో నిలిచిన ప్రణయ్.. విరామ సమయం అనంతరం ఆశించిన మేరకు రాణించలేదు. వరుసగా ఆరు పాయింట్లు సాధించిన వెంగ్ హాంగ్ యాంగ్ 17-10తో తిరుగులేని ఆధిక్యం దక్కించుకున్నాడు. ఆరంభంలో వరుసగా ఐదు పాయింట్లు సాధించి పుంజుకున్న ప్రణయ్.. ఆ పని ద్వితీయార్థంలో చేయలేకపోయాడు. తొలి రెండు గేములు ప్రణయ్, వెంగ్ పంచుకోగా.. చాంపియన్‌ను తేల్చేందుకు మూడో గేమ్ అనివార్యమైంది. నిర్ణయాత్మక మూడో గేమ్ సైతం తొలి గేమ్ తరహాలోనే ఉత్కంఠగా సాగినా.. ప్రణయ్ మ్యాచ్ అసాంతం ఆధిక్యంలో కొనసాగాడు. 11-10తో విరామ సమయానికి ముందంజ వేసిన ప్రణయ్.. ఇక ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ప్రణయ్‌ని వెంగ్ హాంగ్ యాంగ్ వెంటాడినా ఏ దశలోనూ ఆధిక్యంలోకి వెళ్లలేకపోయాడు. 13-10, 14-11, 16-13, 18-16తో దూసుకెళ్లాడు. చివర్లో 18-18 వద్ద స్కోరు సమం చేసిన వెంగ్ హాంగ్ యాంగ్ ఉత్కంఠకు తెరతీశాడు. కానీ వరుసగా మూడు పాయింట్లు కొల్లగొట్టిన ప్రణయ్.. మూడో గేమ్‌తో పాటు కెరీర్‌లో చారిత్రక సూపర్ 500 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

మహిళల సింగిల్స్‌లో అకానె యమగూచి (జపాన్) 21-17, 21-7తో గ్రెగోరియ టన్‌జంగ్ (ఇండోనేషియా)పై, మెన్స్ డబుల్స్‌లో కొరియా జోడీ 21-15, 22-24, 21-19తో మలేషియా జంటపై, మహిళల డబుల్స్‌లో కొరియా జోడీ 22-20, 8-21, 21-17తో మలేషియా జోడీపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో చైనా జంట 21-16, 13-21, 18-21తో థాయ్‌లాండ్ జోడీపై విజయాలు సాధించి టైటిళ్లు సొంతం చేసుకున్నారు.



ఐపీఎల్ తుది పోరు మెరుపులు చూసేందుకు వరుణుడు వచ్చాడు!. గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రికార్డు టైటిల్‌పై కన్నేసి మొతెరా స్టేడియానికి రాగా.. మ్యాచ్ ఆరంభానికి కొన్ని గంటల ముందే వరుణుడు మైదానంలోకి అడుగుపెట్టాడు. ఎడతెరిపి లేని వర్షంతో ఐపీఎల్ 16 టైటిల్ పోరు సాధ్యపడలేదు. టైటిల్ పోరు నేడు రిజర్వ్ డే (సోమవారం) జరుగనుంది.

వరుణుడి ఆట!

- అహ్మదాబాద్‌లో భారీ వర్షం
- నేడు ఐపీఎల్ 16 ఫైనల్
- వర్షంతో పడని టాస్

నవతెలంగాణ-అహ్మదాబాద్

ఆదివారం, ఐపీఎల్ మెగా సమరం. చెన్నై సూపర్ కింగ్స్ రికార్డు ఐదో టైటిల్ వేట. గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండో ట్రోఫీ ఆరాటం. అభిమాన ఎం.ఎస్ ధోని మాయజాలం చూసేందుకు అటు అహ్మదాబాద్‌లోని మొతెరా మైదానంలో అభిమానులు, ఇటు టెలివిజన్ ముందు క్రికెట్ ప్రియులు, మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ వీక్షకులు సిద్ధంగా ఉండగా.. వరుణుడు రంగ ప్రవేశం చేశాడు. అందరి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎడతెరిపి లేని వర్షంతో ఆదివారం ఐపీఎల్ ఫైనల్ ఆరంభం కాలేదు. అంపైర్లు మ్యాచ్‌ను ఆదివారం రద్దు చేశారు. దీంతో రిజర్వ్ డే రోజున నేడు ఐపీఎల్ తుది పోరు జరుగనుంది.

చెరువులా మొతెరా : సాయంత్రం ఆరు గంటల సమయంలో మొదలైన వర్షం.. గంటల పాటు కురుస్తూనే ఉంది. మధ్యలో కొంతసేపు విరామం ఇచ్చినా.. మళ్లీ పుంజుకునేందుకే అన్నట్టు అనిపించింది. వర్షం విరామం ఇచ్చిన ప్రతిసారి మరింత భారీగా కురిసింది. పిచ్‌ను పూర్తిగా కవర్లలో కప్పి ఉంచినా.. మొతెరా అవుట్‌ఫీల్డ్ చెరువును తలపించింది. రాత్రి 11 గంటల తర్వాత సైతం వర్షం కురుస్తూనే ఉండటంతో.. మ్యాచ్ మొదలయ్యే అవకాశాలు లేవని అంపైర్లు ఆటను వాయిదా చేశారు.

మెగా పోరు నేడు : ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల ప్రకారం ఫైనల్ పోరుకు రిజర్వ్ డే కేటాయించారు. అర్థరాత్రి 12.06 గంటలకు సైతం ఐదు ఓవర్లతో మ్యాచ్‌ను మొదలుపెట్టే అవకాశం ఉంది. అయితే, అందుకు వరుణుడు సహకరించాలి. 11 గంటలు దాటినా వర్షం తీవ్రత తగ్గకపోవటం, కుదించిన ఓవర్ల మ్యాచ్ నిర్వహణకు అవుట్ ఫీల్డ్ పూర్తిగా తడిసిపోవటంతో అంపైర్లు ఆదివారం ఆటను వాయిదా వేశారు. సోమవారం (రిజర్వ్ డే) ఐపీఎల్ ఫైనల్ పూర్తి స్థాయిలో జరుగనుంది. టాస్ పడకపోవటంతో నేడు 20 ఓవర్ల మ్యాచ్ ఉండనుంది. 7 గంటలకు టాస్, 7.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది.

ఇంగ్లాండ్‌కు యశస్వి జైస్వాల్

ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్



ముంబయి : యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు జాతీయ సెలక్టర్ల నుంచి పిలుపు అందింది. దేశవాళీ సర్క్యూట్‌లో రెడ్‌బాల్, వైట్ బాల్ ఫార్మాట్లలో ద్వి శతకాలతో దుమ్మురేపిన జైస్వాల్.. తాజాగా ఐపీఎల్‌లోనూ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో కదం తొక్కాడు. భీకర ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్‌ను ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ జట్టుకు స్టాండ్ బై ఆటగాడిగా ఎంపిక చేశారు. రుతురాజ్ గైక్వాడ్ వివాహం నేపథ్యంలో ఇంగ్లాండ్‌కు వెళ్లటం లేదు. దీంతో రుతురాజ్ స్థానంలో జైస్వాల్‌ను ఎంచుకున్నారు. రెండో విడతగా లండన్‌కు వెళ్లనున్న క్రికెటర్ల బృందంతో పాటు జైస్వాల్ ఇంగ్లాండ్‌కు బయల్దేరనున్నాడు. ఐపీఎల్16లో యశస్వి జైస్వాల్ 48.08 సగటుతో 625 పరుగులు చేశాడు. అందులో ముంబయిపై 62 బంతుల్లో 124 పరుగుల శతకం సైతం ఉంది.

స్పోర్ట్స్ ఫెస్టివల్ షురూ!

- మొదలైన సిఎం కప్ పోటీలు
- 18 క్రీడాంశాల్లో 33 జిల్లాల ఢీ

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ క్రీడా జాతర మొదలైంది. సిఎం కప్ 2023 అంతిమ ఘట్టం, మూడో అంచె పోటీలు ఆదివారం లాంఛనంగా ఆరంభమయ్యాయి. 7500 మంది క్రీడాకారులు.. 18 క్రీడాంశాల్లో 33 జిల్లాలు రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడుతున్నాయి. ఎల్బీ స్టేడియం, జీఎంసి బాలయోగి స్టేడియం, హెచ్‌సియూ షూటింగ్ రేంజ్, జింఖాన గ్రౌండ్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, యూసుఫ్‌గూడ్ ఇండోర్ స్టేడియంలో సోమవారం పోటీలు మొదలయ్యాయి. ఎల్బీ స్టేడియంలో క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ హ్యాండ్‌బాల్ పోటీలను ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియంలో క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ హాకీ పోటీలను ప్రారంభించారు. సోమవారం ఉదయం సెషన్లో 18 క్రీడాంశాల్లో డ్రా, ప్రిలిమినరి రౌండ్ పోటీలు నిర్వహించారు. సాయంత్రం సెషన్లో నాకౌట్ పోటీలు జరిగాయి.



సిఎం కప్ పోటీలను ప్రారంభిస్తూ వాలీబాల్ క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్

శాట్స్ చైర్మెన్ పర్యవేక్షణ : తొలి రోజు పోటీలను శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ పర్యవేక్షించారు. ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్, జింఖాన గ్రౌండ్స్, యూసుఫ్‌గౌడ మైదానాలను సందర్శించి మ్యాచులను తిలకించారు. సరూర్ నగర్‌లో క్రీడాకారులకు భోజనం వడ్డించి.. మహిళా అథ్లెట్లతో కలిసి భోజనం చేశారు. వసతి, భోజనం, రవాణా, త్రాగునీరు, భద్రత ఏర్పాట్లపై క్రీడాకారులను అడిగి తెలుసుకున్నారు.

నేడు ఆరంభ వేడుకలు : సిఎం కప్ 2023 రాష్ట్ర స్థాయి పోటీల ఆరంభ వేడుకలు నేడు జరుగనున్నాయి. ఆరంభోత్సవానికి ఎల్బీ స్టేడియం ఇప్పటికే ముస్తాబైంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఆస్కార్ వేదికపై మెరిసిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆరంభ వేడుకల్లో నాటు నాటు ఆలపించనుండగా.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

ఉత్సాహంగా పోటీలు : తొలి రోజు పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటారు. వాలీబాల్‌లో వనపర్తిపై రంగారెడ్డి 25-11, 25-20తో, భూపాలపల్లిపై మహబూబ్‌నగర్ 25-19, 25-17తో, నాగర్‌కర్నూల్‌పై హైదరాబాద్ 25-11, 25-17తో విజయాలు సాధించాయి. కబడ్డీలో జగిత్యాలపై నల్గొండ 50-40తో, గద్వాల్‌పై రంగారెడ్డి 47-13, మెదక్‌పై ఖమ్మం 41-05తో గెలుపొందాయి. మెన్స్ హాకీలో వనపర్తి, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్, ఆదిలాబాద్, భద్రాది కొత్తగూడెం, సంగారెడ్డి, కరీంనగర్ విజయాలు సాధించాయి. ఫుట్‌బాల్‌లో వనపర్తి, గద్వాల్, వికారాబాద్, మహబూబ్‌నగర్, కొమురం భీం ఆసిఫాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు సత్తా చాటాయి.

నవచిత్రం

తాతయ్య కల నెరవేరింది

డైరెక్టర్ తేజ దర్శకత్వంలో అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్ ఫుల్‌లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ కథానాయిక. జూన్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని చీరాలలో గ్రాండ్‌గా నిర్వహించారు. హీరో రానా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, 'చీరాలకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ రోజు మేం ఏం చేసినా, ఎంత దూరం వెళ్ళినా అది మా తాత(రామానాయుడు)గారు వేసిన ప్లాట్ ఫాం. తేజ ఆయనకి నచ్చిన వ్యక్తులతోనే సినిమా చేస్తారు.




అభిరామ్, రానా

అలాంటి దర్శకుడి చేతిలో మా తమ్ముడు లాంచ్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. బాబాయ్ విక్టరీ వెంకటేష్‌ని, నన్ను ఆదరించినట్లే అభిని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని తెలిపారు. 'నన్ను హీరోగా చూడాలనేది తాత గారి కోరిక. తేజ ఈ సినిమాతో నన్ను లాంచ్ చేశారు. ఎంతోమంది హీరోలకు ఆయన లైఫ్ ఇచ్చారు. నాకు కూడా ఒక లైఫ్ ఇచ్చారు. దాన్ని ఫుల్ ఫిల్ చేసుకుంటానని చెబుతున్నాను. నిర్మాత కిరణ్ ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఆర్పీ పట్నాయక్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. తేజ, ఆర్పీ గారి కాంబో మళ్ళీ రిపీట్ అవుతుంది. జూన్ 6 తాతగారి బర్త్ డే. జూన్ 2న 'అహింస'తో మళ్ళీ నేను పుడుతున్నాను' అని హీరో అభిరామ్ అన్నారు. దర్శకుడు తేజ మాట్లాడుతూ, 'రామానాయుడు గారు ఉన్నప్పుడు మా మనవడితో సినిమా చేయాలని అడిగారు. చేస్తానని చెప్పాను. అప్పుడు అభిరాం కోసం కథ రెడీ చేశాను. ఈ సినిమా రామానాయుడుగారి కోసం చేశాను. అలాగే మళ్ళీ రానాతో 'రాక్షస రాజు' అనే సినిమా తీయబోతున్నా' అని చెప్పారు.



ఒక శతాబ్దపు అద్భుతం ఎన్టీఆర్



విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు శతజయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీర్‌తోపాటు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పించారు.
అలాగే ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పిస్తూ పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు.

నూటికో కోటికో ఒక్కరు. వందేళ్ళు కాదు.. చిరకాలం, కలకాలం మన మనసులో మిగిలిపోతారు. చరిత్ర వారి గురించి భావి తరాలకు గర్వంగా చెబుతుంది. అలాంటి కారణ జన్ములు ఎన్టీఆర్. తెలుగు జాతి ఘనకీర్తికి వన్నె తెచ్చిన ఆయనతో నా అనుబంధం ఎప్పటికీ చిరస్మరణీయం.
- చిరంజీవి

మీ పాదం మోపక తెలుగు ధరిత్రి చిన్నబోతోంది. మీ రూపు కానక తెలుగు గుండె తల్లడిల్లిపోతోంది. పెద్ద మనసుతో ఈ ధరిత్రిని, ఈ గుండెను మరొక్కసారి తాకిపో తాతా..
- ఎన్టీఆర్

తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, శక పురుషుడు. తెలుగువారి గుండె చప్పుడు అన్న నందమూరి తారక రామారావు.
- గోపీచంద్ మలినేని

తెలుగు జాతి.. తెలుగు సినిమా... మీకు ఎప్పుడూ రుణ పడి ఉంటుంది. ఆత్మ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపిన ఎన్టీఆర్‌కి జోహార్..
- హరీష్ శంకర్

ఒక శతాబ్దపు అద్భుతం నందమూరి తారకరామారావు. గొప్ప నటుడు, గొప్ప నాయకుడు, గొప్ప మనసు ఉన్న మనిషి. శతజయంతి సందర్భంగా ఆయనికివే నా ఘన నివాళి.
- అనిల్ రావిపూడి

నైతికత లేని సమాజంలో ఓ గ్రే మ్యాన్ ప్రయాణం


హీరో విశ్వక్ సేన్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇది నైతికత లేని సమాజంలో ఓ గ్రే మ్యాన్ ప్రయాణాన్ని వర్ణించే చిత్రమిది. అలాగే ఈ చిత్రం చీకటి, క్రూరమైన ప్రపంచంలో అట్టడుగు నుంచి ధనవంతుడిగా ఎదిగిన వ్యక్తి కథను వివరిస్తుంది. ఈ ప్రపంచానికి నైతికత లేదు, దేనినీ పట్టించుకోదు. అలాంటి ప్రపంచంలో మనిషి మనుగడ సాగించాలంటే.. తన మార్గాన్ని నిర్ణయించుకోవడానికి అతనికి ప్రేరణ, స్ఫూర్తి అవసరం. 'తెలుగు వారి ఆత్మగౌరవం', 'లెజెండ్ ఆఫ్ లెజెండ్స్'గా పేరొందిన స్వర్గీయ నందమూరి తారకరామారావు 100వ జయంతి సందర్భంగా ఈ చిత్రం నుంచి ది రాగ్స్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి, ఆ మహనీయుడిపై తమకున్న ప్రేమను చాటుకుంది చిత్ర బృందం. యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.



విశ్వక్‌సేన్

ఇప్పటికే విడుదలైన గంగానమ్మ జాతర పోస్టర్ సినిమాపై ఆసక్తిని, అంచనాలను పెంచింది. ఇక ఇప్పుడు నివాళిగా విడుదల చేసిన పోస్టర్ తెలుగువారి హృదయాలను హత్తుకునేలా ఉంది. విశ్వక్‌సేన్‌ని సరికొత్తగా ఈ సినిమాలో చూడబోతున్నారని చెప్పడానికి ఈ పోస్టరే ప్రత్యక్ష ఉదాహరణ. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: గాంధీ నడికుడికర్, సినిమాటోగ్రాఫర్: అనిత్ మధాది, ఎడిటర్: నవీన్ నూలి, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

సరికొత్త సత్యదేవ్‌ని చూస్తారు



సత్య దేవ్

సత్యదేవ్ హీరోగా రామాంజనేయులు జవ్వాజి, ఎస్.డి. కంపెనీ చినబాబు నిర్మాణంలో రూపొందుతున్న ఫన్ రైడర్ 'ఫుల్ బాటిల్'. శరణ్ కొప్పిశెట్టి దర్శకుడు. శనివారం ఈ చిత్ర టీజర్‌ను విజయ్ దేవరకొండ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిర్మాత రామాంజనేయులు జవ్వాజి మాట్లాడుతూ,'సత్యదేవ్, దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి కాంబినేషన్‌లో ఇప్పటికే 'తిమ్మరుసు' వంటి హిట్ మూవీ వచ్చింది. ఇప్పుడు మరోసారి 'ఫుల్ బాటిల్' సినిమాతో అలరించబోతున్నారు. ఈ టీజర్‌ను చూస్తుంటే ఎంత కిక్‌తో ఉందో అర్థం చేసుకోవచ్చు. సత్యదేవ్‌తో ఇదే బ్యానర్‌లో మరో సినిమా చేస్తాను' అని తెలిపారు.

"తిమ్మరుసు' సినిమాకు ముందు సత్యదేవ్ సీరియస్‌గా కనిపించారు. అయితే ఆ సినిమాను డైరెక్ట్ చేసే సమయంలో తనలోని మంకీ బయటకు వచ్చింది. దీన్ని మనం ఎందుకు బయటకు తీసుకు రాకూడదని అనిపించేంది. అలాగే డార్క్ కామెడీ నా స్ట్రెంగ్త్ అని అనిపించేంది. దీని ఫలితమే ఈ సినిమా' అని దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, 'టీజర్‌కి మంచి రెస్పాన్స్ రావటం చాలా సంతోషంగా ఉంది. నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. నాలోని ఆ కోణాన్ని ఈ సినిమాలో చక్కగా దర్శకుడు వాడుకున్నాడు. ఈ సినిమాలో నన్ను మెర్క్యురీ సూరి అనే పాత్రలో శరణ్ చూపించాడు. నన్ను సరికొత్త సత్యదేవ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు' అని తెలిపారు.

వండర్‌ఫుల్ విజువల్ ట్రీట్

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రం 'హను-మాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా ఈ చిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్ టైన్‌మెంట్ పై కె నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ మీడియాతో మాట్లాడుతూ, 'క్వాలిటీ పరంగా రెడీ అనుకున్నప్పుడు జూలై ఫస్ట్ వీక్‌లో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం. టీజర్ విడుదల చేసిన తర్వాత అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలని అందుకోవడానికి ఇంకొంత యాడ్ చేశాం. అలాగే ఒక క్యారెక్టర్‌ని కూడా యాడ్ చేశాం. ఆ పాత్ర చాలా బాగా వచ్చింది. మొదట తెలుగులో అనుకున్నాం. టైటిల్ అనౌన్స్ చేసిన తర్వాత హిందీ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తేజ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన తర్వాత తమిళ్, కన్నడ, మలయాళం నుంచి రెస్పాన్స్ వచ్చింది. హనుమంతుడు కథలో జరిగిన ఒక కీలక సంఘటనతో ఈ సినిమా చేశాం. ఈ సినిమా విషయంలో రాజమౌళి ఇచ్చిన సూచనలు మాకెంతో ఉపయోగపడ్డాయి. ఇదొక విజువల్ వండర్. ఈ సినిమా తర్వాత బాలకృష్ణతో సినిమా ఉండొచ్చు. 'అధీర' కూడా సూపర్ హీరో ఫిల్మ్' అని అన్నారు.



ప్రశాంత్ వర్మ

బిచ్చగాడు 3 చేయబోతున్నా..


విజయ్ ఆంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'బిచ్చగాడు2'. రీసెంట్‌గా రిలీజ్ అయిన ఈ చిత్రం భారీ ఓపెనింగ్స్‌తో బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ నగరాల్లోని 'బిచ్చగాడు2' థియేటర్స్‌కు వెళ్లి చిత్ర బృందం సందడి చేసింది. అలాగే రాజమండ్రిలో నిజమైన బిచ్చగాళ్లకు ఓ స్టార్ హోటల్‌లో విందు ఏర్పాటు చేయటం విశేషం. ఈ సినిమా పెద్ద విజయం సాధించిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో నిర్మాత ఫాతిమా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ,' 'దేవుడితో పాటు మీ అందరికీ థ్యాంక్యూ. మీరు లేకపోతే విజయ్ ఆంటోనీ, ఫాతిమా ఎవరూ లేరు. ప్రేక్షకులతో పాటు ఈ జర్నీలో మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని చెప్పారు.
'మీ అందరికీ 'బిచ్చగాడు' నచ్చింది. సపోర్ట్ చేశారు. ఇప్పుడు 'బిచ్చగాడు2' నచ్చింది.. మంచి విజయం ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ సంతోషకరమైన వార్త షేర్ చేసుకుంటున్నాను. త్వరలోనే 'బిచ్చగాడు3' చేయబోతున్నాను. ఈ మూవీ 2025 లేదా 2026 బిగినింగ్‌లో విడుదలవుతుంది. ఈ విజయం నా ఒక్కడిది కాదు. నా టీమ్ మొత్తం సపోర్ట్ చేసింది. నా భార్య ఫాతిమా సపోర్ట్ మరవలేను. నా అసిస్టెంట్ డైరెక్టర్స్, టెక్నికల్ టీమ్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నాను. ఏ విజయాన్ని మనం ఒక్కరమే ఓన్ చేసుకోలేం. ప్రతి విజయంలో భాగస్వాములు ఉంటారు. ఉషాపిక్చర్స్ వీరి నాయుడు ప్రతి సందర్భంలో సపోర్ట్‌గా ఉన్నారు. వారితో పాటు సురేష్, విజయ్ బాబు అండగా నిలిచారు. ఈ సక్సెస్ మీట్ విజయవంతం కావడానికి తోడ్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వ కృతజ్ఞతలు' అని హీరో విజయ్ ఆంటోనీ చెప్పారు.



విజయ్ ఆంటోని

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మోడీ తర్వాత ఎవరు ?



బీజేపీని వేధిస్తున్న ప్రశ్న

- ఇప్పటికే మసకబారుతున్న చరిష్మా

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా మసకబారుతోందా ? కర్నాటక ఎన్నికల ఫలితాలు వెలువడి చాలా రోజులు గడచినప్పటికీ ఈ ప్రశ్న ఇంకా అనేక మందిని వేధిస్తూనే ఉంది. ఎందుకంటే ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోడీ కర్త, కర్మ, క్రియ...అన్నీ తానై వ్యవహరించారు. తాను లేని బీజేపీని ఊహించడమే కష్టమనే అభిప్రాయం కలిగించారు. బహిరంగసభలు, రోడ్‌షోలు, ప్రముఖులతో ముఖాముఖి కార్యక్రమాలు, హోర్డింగులు, కరపత్రాలు, పత్రికలు-టీవీలలో ప్రకటనలు, ఫేస్‌బుక్, వాట్సప్, ట్వీట్లు... ఎక్కడ చూసినా మోడీ...మోడీ...మోడీ. ఆయన తన సర్వశక్తులూ ఒడ్డినా బీజేపీ కేవలం 66 స్థానాలకే పరిమితమైంది. పైగా అది ఇంతకుముందు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రమే.

ఎన్నికలకు ముందు కర్నాటకలో మోడీ జరిపిన పర్యటనలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. ఫిబ్రవరిలో శివమొగ్గలో విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రూ. 21 కోట్లు ఖర్చయింది. అదే రోజు బెలగవిలో పర్యటించినందుకు రూ. 15 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ వివరాలు రాష్ట్ర గెజిట్‌లోనివే. అలాగే మార్చిలో ధార్వాడ్‌లో ఐఐటీ ప్రారంభోత్సవానికి రూ. 9.5 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచార హక్కు చట్టం ద్వారా తెలిసింది. 2020, 2021 సంవత్సరాలలో కర్నాటకలో కోవిడ్ మహమ్మారి విశ్వరూపం ప్రదర్శించింది. అప్పుడే వరదలు వచ్చి పడ్డాయి. అయినప్పటికీ ఆ రెండేండ్ల కాలంలో మోడీ కర్నాటకలో పర్యటించింది కేవలం ఒకే ఒక్కసారి. కానీ ఈ సంవత్సరంలో నాలుగు నెలల వ్యవధిలోనే 11 సార్లు రాష్ట్రానికి వచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 29-మే 7 మధ్య 16 బహిరంగసభలలో ప్రసంగించారు. అయితే ఆయన పర్యటించిన ప్రాంతాల్లో కూడా కేవలం రెండు చోట్లనే ప్రాంతాలలోనే బీజేపీ విజయం సాధించగలిగింది. ఈ నేపథ్యంలో మోడీ తర్వాత బీజేపీ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. ఎంతో ప్రజాదరణ కలిగిన వాడిగా చెప్పుకుంటున్న మోడీ తన శక్తియుక్తులన్నీ వినియోగించినా పార్టీ గెలుపు గుర్రం ఎక్కలేకపోయిందని, ఇక ఆయన తర్వాత పార్టీని విజయ తీరాలకు చేర్చే నాయకుడెవరని బీజేపీ వర్గాలు మథనపడుతున్నాయి.



మోడీతో పాటు అమిత్ షా కూడా కర్నాటకలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ద్వయం 218 నియోజకవర్గాలను చుట్టివచ్చింది. కానీ పార్టీ గెలిచింది 66 సీట్లే. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పది నియోజకవర్గాలలో ప్రచారం చేశారు. అయితే ఆయన వల్ల కూడా పార్టీకి ఒరిగిందేమీ లేదు. పైగా కోస్తా కర్నాటకలో బీజేపీ మూడు సిటింగ్ స్థానాలు కోల్పోయింది. యోగి ప్రచారం చేసిన ఈ మూడు చోట్లా కాంగ్రెస్ గెలిచింది. గాలి జనార్ధనరెడ్డి గెలుపును కూడా యోగి అడ్డుకోలేకపోయారు. వీరందరితో పాటు శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మ, దేవేంద్ర ఫడ్నవీస్ కూడా పార్టీకి ఓట్లు సంపాదించలేకపోయారు.

ఈ సంవత్సరం నవంబర్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలోనూ, రాబోయే లోక్‌సభ ఎన్నికలలోనూ మోడీ చరిష్మా పని చేస్తుందా లేదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అయితే ఈ ఎన్నికలలో గెలిచినా, ఓడినా మోడీ తర్వాత బీజేపీకి ఎవరు అనే ప్రశ్న మాత్రం అలాగే సమాధానం కోసం వేచి చూస్తూనే ఉంటుంది. మోడీ వయసు ప్రస్తుతం 73 సంవత్సరాలు. ఆయన ఇంకెంత కాలం పార్టీ తరపున విస్తృతంగా ప్రచారం చేయగలరు? ఎన్ని రాష్ట్రాలలో తిరగగలరు? ఎంతమంది అభ్యర్థులను గెలిపించగలరు?.

సురవరం స్ఫూర్తిని కొనసాగిస్తాం : సీఎం కేసీఆర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన సేవలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్మరించుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ వైతాళికుడు సురవరం అని సీఎం కేసీఆర్ ఒక ప్రకటనలో కొనియాడారు. సురవరం జయంతి ఉత్సవాలను ప్రతిఏటా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. సురవరం' స్ఫూర్తిని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

సామాజిక చైతన్యానికి నిలువెత్తు స్ఫూర్తి సురవరం : మంత్రి నిరంజన్‌రెడ్డి

భాష, సాహిత్యం, సాంస్కృతిక పునరుజ్జీవనం, ప్రాంత అభివృద్ధి కోసం సురవరం ప్రతాపరెడ్డి ఎనలేని కృషి చేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సురవరం జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఉన్న విగ్రహానికి మంత్రి ఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూగర్భం నుంచి అంతరిక్షం వరకు సాహిత్యం నుంచి సైన్స్ వరకు సురవరం స్పృశించని అంశం లేదని పేర్కొన్నారు. తొలిసారి వనపర్తి శాసన సభ్యులుగా ఎన్నికై కేవలం 12,13 మాసాలలోనే ఆయన మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏం ఎండలు రా బాబోయ్

- నిడమనూరులో 46.1 డిగ్రీల టెంపరేచర్
- చాలా జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రెడ్ అలర్ట్ జాబితాలో పలు జిల్లాలు
- వచ్చే వారం పాటు ఇదే పరిస్థితి!

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భానుడు తన విశ్వరూపం చూపిస్తుండటంతో 'ఒకటే ఎండ..ఒకటే ఉక్కపోత..అడుగు తీసి అడుగు బయట పెట్టాలంటే వణుకే.. బయటకెళ్లొద్దు..ప్రాణం మీదకు తెచ్చుకోవద్దు' అన్నట్టుగా పరిస్థితి ఉంది. చిన్నపనిమీద బయటికెళ్లి ఇంటికొచ్చేసరికి ప్రాణం కిందమీదవుతూ..ఏం ఎండలు రా బాబోయ్ అని అనలేకుండా ఉండలేని స్థితి వచ్చింది. ఈ వారంలో ఎండలు మరింత పెరిగే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బీఅలర్ట్‌గా ఉండాల్సిందే. వరుసగా రెండోరోజూ నల్లగొండ జిల్లాలో ఉష్ణోగ్రత 46 డిగ్రీలకుపైగా నమోదైంది. ఆదివారం నాడు నల్లగొండ జిల్లా నిడమనూరులో అత్యధికంగా 46.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. చాలా ప్రాంతాల్లో ఆదివారం 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, తీవ్ర ఎండ, ఉక్కపోతతో చూపెడుతున్న దాని కంటే ఉష్ణోగ్రతలు ఒకటెండ్రు డిగ్రీలు అధికంగానే నమోదవుతున్నాయనే భావన కలుగుతున్నది.

రెడ్ అలర్ట్ జోన్‌లో నల్లగొండ, మహబూబాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం జిల్లాలున్నాయి. అయితే, ఆదివారం రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో అక్కడక్కడా వర్షం పడింది. ఆదివారం రాత్రి 10 గంటల వరకు 39 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైనట్టు టీఎస్‌డీపీఎస్ తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో, కొమ్రంభీమ్ అసిఫాబాద్ జిల్లా వాంకిడిలో అత్యధికంగా 2.5 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వాన పడింది.

గిరిజనులకు కేంద్రం 10శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రానికి గిరిజనులపై ప్రేమ ఉంటే తెలంగాణ మాదిరిగా దేశంలో 10శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. ఎస్టీలు మాట్లాడే గోర్ మాటి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన జాతీయ బంజారా మీట్ 2023 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు స్వర్ణయుగం వచ్చిందని చెప్పారు. వారిపై కేంద్రం చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. ఢిల్లీలో కూడా సేవాలాల్ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా జరిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో పోడు భూములకు పట్టాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 3,144 తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు, రూ.2వేల కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు వేయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ల అమలుతో విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. వీటితో పాటు మెడికల్, ఇంజినీరింగ్ సీట్లు అదనంగా వచ్చాయన్నారు. బీజేపీ గిరిజనుల కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో 15 రాష్ట్రాల ప్రతినిధులు , ట్రైకార్ చైర్మెన్ రామచంద్రునాయక్, జీసీసీ చైర్మెన్ వాల్యానాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, అఖిలభారత బంజారా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ సింపల్ బాయ్ రాథోడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ చైర్మెన్ ప్రొఫెసర్ బి. రమణ నాయక్ , కో-చైర్మెన్ రాంబాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారాల అభివద్ధికి 14 తీర్మానాలకు ఆమోదం తెలిపారు.

ఢిల్లీ హక్కుల కోసం కేసీఆర్ ఉద్యమమా? : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ హక్కుల కోసం కేంద్రం మెడలు వంచుతానంటూ సీఎం కేసీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాలకోసం పోరాడే కేసీఆర్ స్వరాష్ట్ర ప్రయోజనాలకోసం ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ కోసం పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు మాట్లాడకుండా ఉంటున్నారని విమర్శించారు. బీజేపీ ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.ప్రాజెక్టులకు జాతీయ హోదా తీసుకురావటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.మైనారిటీ,గిరిజన రిజర్వేషన్లను పెండింగ్‌లో ఎందుకు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు.

తమ్ముడిని హత్య చేసిన అన్న

- ఆస్తి తగాదాలే కారణం?
- కార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యే హనుమంతు షిండే

నవతెలంగాణ-మద్నూర్

తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటన కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సోనాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. మద్నూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోనాల గ్రామానికి చెందిన టాక్లే విజయ్(32)ను ఆస్తి తగాదాల కారణంతో అతని అన్న తాకలే రాజు కత్తితో పొడిచి కిరాతంగా హత్య చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణారెడ్డి, బిచ్కుంద సీఐ కృష్ణ, బాన్సువాడ డీఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా హత్యకు గురైన టాక్లే విజయ్ సోనాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు. ఆయన హత్య విషయాన్ని తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే హుటాహుటినా సోనాల గ్రామాన్ని సందర్శించారు. నాయకుని హత్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని విజయ్ పాడేను మోశారు.

వడదెబ్బకు గురై వన సేవకుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

వడదెబ్బకు గురై వన సేవకుడు మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్‌లో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమ్మికల్‌కు చెందిన ఉపాధి హామీ వనసేవక్ గంపల దేవదాసు (58) రెండేండ్లుగా గ్రామంలోని హరిత హారం, పల్లె ప్రకృతివనం మొక్కలకు సేవకునిగా పని చేస్తున్నాడు. కొద్దిరోజు లుగా ఎండలో సైతం మొక్కలకు నీళ్ల పోస్తూ.. తరచుగా పనులు చేస్తున్నాడు. దాంతో వడదెబ్బకు గురై రెండు రోజులుగా అస్వస్థతకు గురయ్యాడు. స్థానికంగా చికిత్స తీసుకున్న అతను.. పరిస్థితి విషమించి మృతి చెందాడు. దేవదాసు మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ గంపల దావీదు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ రాము సందర్శించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో శివరాంపల్లి వద్ద ఓ మహిళ (52)రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఆమెను ఢీకొట్టింది. మహిళ తలపై నుంచి వాహనం వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. స్థానికులు ఎవరూ ఆ మహిళను గుర్తించకపోవడంతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సమీపంలోని సీసీ కెమెరాలు ఆధారంగా మహిళను ఢీకొట్టిన వాహన సమాచారాన్ని పోలీసులు సేకరిస్తున్నారు.

నైపుణ్యం, జిజ్ఞాస మేరకు కోర్సు ఎంచుకోవాలి

- ఆలోచనా శైలి, పోటీ సామర్థ్యం ముఖ్యమే...
- కాలేజీ ఎంపికలో తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలి
- కెరీర్ కౌన్సెలర్, సైకాలజిస్ట్ మహీపతి శ్రీనివాసరావు
- నవతెలంగాణ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ సదస్సు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులు తమ'కున్న నైపుణ్యం, జిజ్ఞాస, ఆలోచనా శైలి, పోటీ సామర్థ్యం మేరకు కోర్సును ఎంపిక చేసుకుంటే దాన్ని ప్రేమి స్తారనీ, ఇష్టంగా పూర్తి చేస్తారని ప్రముఖ కెరీర్ కౌన్సెలర్, సైకాలజిస్ట్ మహీపతి శ్రీనివాస రావు తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో ఎంసెట్-2023 విద్యార్థుల కోసం ఉత్తమ బ్రాంచ్‌ను, ఉత్తమ కాలేజీని ఎంపిక చేసుకోవడమెలా? అనే అంశంపై ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు ప్రశ్నలను వేసి వారి నుంచి సమాధానాలు చెప్పించి కెరీర్ ఎంపికలో ఏ విధంగా ఆలోచించాలనేది తెలిపారు. ఎక్కువ మంది ట్రెండింగ్, డిమాండ్, తమకు సరిపడే కోర్సు అంటూ ఎంపికకు వెళ్తున్నారని చెప్పారు. కోర్సులు తీసుకున్న వారిలో చాలా మంది, తల్లిదండ్రులు చెప్పారనీ, స్నేహితులు తీసుకున్నారని అనే కారణంతో ఆయా కోర్సుల్లో చేరుతున్నట్టు తనతో చెప్పారని అను భవాలను వివరించారు.

ప్రస్తుత విద్యార్థుల్లో ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్‌ను తీసుకుంటు న్నారనీ, ఇందులో రాణించాలంటే మ్యాథమ్యాటిక్స్ ఫౌండే షన్‌తో పాటు లాజికల్ థింకింగ్ ఉండాలని సూచించారు. కోవిడ్-19 తర్వాత భారీ ప్యాకేజీలతో ఆఫర్లు వచ్చాయనీ, అయితే ప్రస్తుతం లే ఆఫ్‌లు ఇస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అయితే, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు అర్హత పొందుతారనీ, కోర్ ఇంజినీరింగ్ కోర్సులైతే రెండింటిలోనూ అర్హత పొందే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా కాలేజీల్లో చేర్చే ముందు వాటిని సందర్శించడం, చదవాలనుకున్న కోర్సుకు సంబంధించిన ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించడం, ప్లేస్‌మెంట్ శాతం తెలుసుకోవడం, కాలేజీలకిచ్చే ఎన్ఆర్ఎఫ్, కోర్సులకిచ్చే ఎన్‌బీఏ ర్యాంకింగ్‌లను తెలుసుకోవా లన్నారు. ఈ ర్యాంకింగ్ లేనంత మాత్రాన మంచి కాలేజీలు కావు...అనుకోవడానికి వీల్లేదనీ, వీటికి దరఖాస్తు చేసుకునేందుకు ఆయా కాలేజీలు ప్రారంభమై ఆరేండ్లు పూర్తి కావడంతో పాటు దరఖాస్తు చేసుకుని ఉండాలని చెప్పారు. అందువల్ల ర్యాంకింగ్‌ను ఒక అంశంగా మాత్రమే తీసుకోవాలే గానీ, అదే పూర్తి స్థాయి నిర్ణయం తీసుకునేందుకు ప్రాతిపదిక కాదని స్పష్టం చేశారు.

ఆయా కాలేజీల్లో ఫిజికల్ యాక్టివిటీస్, ఆట స్థలం, అందుబాటులో ప్రాథమిక ఆస్పత్రి, రవాణా సౌకర్యం తదితర అంశాలతో పాటు కోర్సు పూర్తయ్యే నరికి ఎంత ఖర్చవుతుందో చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో కన్సల్టెంట్ల ద్వారా కాలేజీలు, కోర్సులను ఎంపిక చేసుకోవద్దని హెచ్చరించారు. వీరిలో అత్యధిక మంది కేవలం విద్యార్థులు, కాలేజీలు ఇచ్చే డబ్బుల ఆధారంగానే మంచి కాలేజీ, మంచి కోర్సు అంటూ చెబుతుంటారని తెలిపారు.

బీ కేటగిరీ సీట్లను ప్రభుత్వమే భర్తీ చేయాలి

ఇంజినీరింగ్‌లో బీ కేటగిరీలో సీట్లను ప్రభుత్వమే భర్తీ చేయాలని శ్రీనివాసరావు కోరారు. లేకపోతే కేవలం ధనవంతుల పిల్లలకే సీట్లు దక్కి... పేద ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నరేందర్ రెడ్డి, నవీన్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రైస్తవులు అన్ని రంగాల్లో రాణించాలి : మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాజంలో క్రైస్తవులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ ఆకాంక్షించారు. సుమారు రూ. 12 కోట్ల ప్రభుత్వ నిధులతో హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్ నగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో చేపట్టిన నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రార్థన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చర్చి నిర్మాణానికి ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. వ్యక్తిగతంగా తన వంతు ఆర్థిక సాయం చేస్తానని పేర్కొన్నారు. క్రైస్తవులు అంటే కేవలం టీచర్లు, నర్సులు, సిస్టర్లకే పరిమితం కాకుండా ఐఏఎస్‌లుగా, ఉన్నతాధికారులుగా, రాజకీయ నాయకులుగా మరింత ఉన్నతులుగా ఎదగాలని కోరారు . దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల మతాలకు అతీతంగా అందరిని ప్రోత్సహిస్తూ వారి అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇజ్రాయిల్ , సీనియర్ పాస్టర్ బోడా సాల్మన్ రాజ్, జూనియర్ పాస్టర్ శాంత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌పై బాలికలకు ఉచిత అవగాహనా తరగతులు

- పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీట్‌పై బాలికలకు ఉచిత అవగాహన తరగతులను నిర్వహించనున్నట్టు మెటామైండ్ అకాడమీ డైరెక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను ఆదివారం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 3, 4, 5 తేదీల్లో మూడు రోజు పాటు హైదరాబాద్ దోమలగూడలోని మెటామైండ్ నీట్ అకాడమీలో తరగతులుంటాయని తెలిపారు. బాలికల కోసం ఉచిత హాస్టల్ వసతితో 120 మందికి నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు, మెటార్‌షిప్, టెస్ట్ సిరీస్, తదితర నూతన ప్రిపరేషన్ విధానం ద్వారా నీట్‌లో విజయం ఎలా సాధించవచ్చో వివరిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 85229 58575లో సంప్రదించాలని సూచించారు.

నర్సింగ్ విద్యలో అబ్బాయిలకు అవకాశం కల్పించాలి : నక్కా సూర్యకుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నర్సింగ్ విద్యనభ్యసించేందుకు అబ్బాయిలకూ అవకాశం కల్పించాలని తెలంగాణ ఫ్లోరెన్స్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్క సూర్య కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ కోర్సులో లేని వివక్షను నర్సింగ్ కోర్సుల్లో చూపిస్తున్నారని విమర్శించారు. హాస్టల్ లేదనే కారణంతో అడ్మిషన్లు నిరాకరిస్తే పేద అబ్బాయిలు ప్రయివేటులో చదవలేక నర్సింగ్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అబ్బాయిలకు ప్రవేశం కల్పించాలని 2005లోనే ఉత్తర్వులిచ్చినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం దారణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వేతనం కోసం వెతలు..

పని భారంతో ఈ-పంచాయతీ ఆపరేటర్లు

- భద్రత లేని ఉద్యోగం.. అరకొర వేతనంతో సతమతం
- ప్రభుత్వ ఖజానా నుంచే చెల్లించాలని డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

పంచాయతీరాజ్ వ్యవస్థ శక్తివంతంగా ఏర్పడటంలో.. ప్రజలకు పారదర్శకంగా జవాబుదారీతనం పెంచడంలో.. సాంకేతిక సమాచార వ్యవస్థతో సత్వర సేవలను ప్రజలకు అందించడంలో ఈ పంచాయత్ ఆపరేటర్ల పాత్ర ముఖ్యమైనది. కానీ వారు ఏండ్ల తరబడి పనిభారంతో సతమతమవుతూ చాలీచాలనీ వేతనాలతో వెతలు పడుతున్నారు. ఆపరేటర్ల ఉద్యోగానికి భద్రత లేకుండా పోయింది.. తొమ్మిదేండ్ల క్రితం కార్వీ అనే ఏజన్సీ ద్వారా రాష్ట్రంలోని 2240 క్లస్టర్ గ్రామ పంచాయతీలకు 1140 మంది ఈ- పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమితులయ్యారు.

ఒప్పందం గడువు ముగిసినా తదుపరి వీరి సేవలు అనివార్యం కాగా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కొనసాగించడానికి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కొక్కరికి 8 నుంచి 10 గ్రామ పంచాయతీలకుపైగా రాష్ట్రంలోని 12,753 గ్రామ పంచాయతీల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు చేయడంలో పనిచేస్తున్నారు. వేతన చెల్లింపుల్లో మాత్రం జిల్లాకో తీరు అమలవుతుంది. కేవలం 11 జిల్లాల్లో మాత్రమే జీవో 60 ప్రకారం రూ.22,750 అమలవుతోంది. మిగతా 20 జిల్లాల్లో జిల్లాకో తీరుగా తక్కువ వేతనం ఇస్తున్నారు. పని భారం విపరీతంగా పెరిగి తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆపరేటర్లు వాపోతున్నారు. జీపీల్లో నిధులు కొరవడ్డాయి.. 15 ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి నిధులు ఎప్పుడు విడుదలవుతాయో తెలియని పరిస్థితి ఉంది. వేతనం కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని.. ఈ తరుణంలో పెరిగిన ధరలతో చాలీచాలనీ వేతనంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానా నుంచే నేరుగా వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

పనిభారం ఇలా. సమయపాలన లేని ఉద్యోగం..

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాలు, 30 రోజుల ప్రణాళిక (1,2), పల్లె ప్రగతి, హరితహారం, జనన-మరణ ధృవీకరణలు, భవన నిర్మాణం - ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, ప్లాన్‌షప్, ఈ గ్రామ్ స్వరాజ్, ఆస్తుల జియో ట్యాగ్, లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ, పంచాయతీ కార్యదర్శుల ప్రతి నెల యాక్టివిటీ, పీఎఫ్ఎంఎస్, జీపీల అభివృద్ధి పనులకు సంబంధించి 11 రకాల అప్లికేషన్లు, ఆదాయవ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటీకరణ చేయాల్సి ఉంటుంది. ఇలా విధులు నిర్వహిస్తూనే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పింఛన్‌ల నమోదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌లు, దీపం పథకం, ఐఐహెచ్‌ఎల్ (స్వచ్ఛ్ భారత్) ఆన్‌లైన్ పనులను తూచా తప్పకుండా ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలి. 2019 సాధారణ ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల విధులు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల విధులు, చేపడుతున్న పనులకు సంబంధించి ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇంతటి పనిభారం తమపై మోపుతూ చాలీచాలనీ వేతనాలను ఇవ్వడం ఎంతవరకు సమంజసమనిఆపరేటర్లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఒకే కేటగిరీలో పనిచేస్తున్న ఆపరేటర్లందరికీ జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం మూడు కనీస వేతనం రూ.22,750 వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించడానికి నేరుగా ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, ప్రసూతి సెలవులు, పీఎఫ్, ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని కోరుతున్నారు.



ప్రతి నెలా వేతనం ఒక్కో జీపీ నుంచి



కేటాయిస్తున్నారు. నిధులు లేక వేతనం సకాలంలో చేతికందడం లేదు. రాష్ట్రం మొత్తంగా ఒకే రకంగా పనిచేస్తున్నాం. వేతన చెల్లింపుల్లో మాత్రం తేడా ఉండటం అన్యాయం. తక్కువ స్థాయి వేతనంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచే నేరు వేతనం చెల్లించాలి.

\- మాలోత్ సందీప్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు

జీవో 60 ప్రకారం కనీసం వేతనం చెల్లించాలి



తొమ్మిదేండ్లగా ఈ-పంచాయతీలో డేటా ఆపరేటర్లుగా పనిచేస్తున్నాం. కనీస వేతనం అందక సతమవు తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం జీవో 60 ద్వారా కనీస వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసింది. పంచాయతీరాజ్ శాఖలో మాత్రం పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు. కేవలం 11 జిల్లాల్లో మాత్రమే అమలు చేస్తున్నారు. మిగతా జిల్లాల్లో తక్కువ వేతనం ఇస్తున్నారు. పూర్తి స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తూ పనిభారంతో సతమతమవుతున్నాం. ఉద్యోగ భద్రత కల్పించాలి. బీమా, పీఎఫ్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలి.

\- గద్దం శేషాద్రి, ఈ-పంచాయతీ ఆపరేటర్ల అధ్యక్షులు